307297



PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA—Regd. No. H/HD 231—Licenced to post without prepayment – హైదరాబాదు – బుధవారం – 29-1-1986 – సంపుటం: 72 – సంచిక: 296 – పుటలు: 8 – వెల: 70 పైసలు – HYDERABAD EDITION

రాంస్వరూప్‌పై ఛార్జిషీటులో వెల్లడి

గూఢచారి ఆతిథ్యం పొందిన కేంద్రమంత్రులు, ఉపేంద్ర

న్యూఢిల్లీ, జనవరి 28

గూఢచారి రామ్‌స్వరూప్‌పై దాఖలు చేసిన చార్జిషీటులో కనీసం ఏడుగురు పార్లమెంటు సభ్యుల పేర్ల ప్రస్తావనం వుంది.

వీరిలో కేంద్ర మంత్రివర్గం నుండి రాజీనామా చేసిన శ్రీయుతులు కె.సి. సింగ్‌ధేవ్, చందూలాల్ చంద్రాకర్, ఎల్‌వై ఖర్సే కమీషను మాజీ చైర్మన్ దా. సంజీవరావులతో సహా తెలుగుదేశం పార్లమెంటరీ పార్టి నాయకుడు శ్రీ ఉపేంద్ర, దా. డి.ఎస్. జాదేజా, శ్రీ కుష్వంతసింగ్ (శ్రీ ఎం.ఎస్. గురుపాదస్వామి, శ్రీ అరవిందర్ పున్నారు.

స్వరూప్‌కు మాజీ ప్రధాని శ్రీ మురార్జీ దేశాయ్ కుమారుడు శ్రీ కాంతిదేశాయ్‌కు స్నేహం వుందని, ఆపరంగా"అత్యున్నత స్థాయి సంఘటన"లను స్వరూప్ సేకరించే పాదని చార్జిషీటులో పేర్కొన్నారు.

అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు శ్రీ భరత్‌భూషన్ వద్ద దాఖలు చేసిన చార్జిషీటులో తనకు సన్నిహితులయిన ఎం, పీల ద్వారా సమాచారాన్ని సేకరించిన స్వరూప్ ఒక అమెరికా దౌత్యవేత్తకు అందించేవాడని తెలిపాడు.

స్వరూప్, అతనిసహచరుడు జావేద్ సిద్దికీలపై అధికార రహస్య చట్టం 3.5.9 సెక్షన్ల క్రింద చార్జిషీటు దాఖలు చేశారు.

వివిధ రాష్ట్రాలలోని రాజకీయ పరిణామాలు, పార్లమెంటు పని తీరు, కేంద్ర రాష్ట్ర సంబంధాల సమాచారాన్నిస్వరూప్ సేకరించేవాడు, శ్రీ కాంతిదేశాయ్ ద్వారా సేకరించిన సమాచారంలో శ్రీ మురార్జీ, శ్రీ బ్రజేశ్వేల సంభాషణల వివరాలు (శ్రీ మురార్జీ రష్యా సందర్శన సమాచారం వుందని. దానిని స్వరూప్ అమెరికా దౌత్యాధికారులకు అందించాడని ఆరోపించారు. ధర్మకర్మ కమీషను విచారిస్తున్న శ్రీమతి ఇందిర హత్యకేసు వివరాలు సేకరించమని స్వరూప్‌ను అమెరికన్ అధికారి కోరినట్లు ఛార్జిషీటులో తెలిపాడు. ఆయన యీ విషయంలో తనకు సన్నిహితుడైన ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాకు చెందిన శ్రీ పి.ఎన్. లక్ష్మన్‌ను సహాయం కోరాడని తెలిపాడు. స్వరూప్‌కూ శ్రీ లక్ష్మన్‌కూ, అతడు మాస్కోనుండి రాగానే పరిచయం కలిగిందని. శ్రీ లక్ష్మన్ సహాయంతో స్వరూప్ ప్రెస్ కాన్ఫిలు ఎదుట పి.టి.ఐ.లో కేసు దాఖలు చేశారని చార్జిషీటులో చెప్పాడు, (శ్రీ లక్ష్మన్ పి.టి.ఐ.కి చెందిన లండాలు ఉద్యోగి శ్రీ డి.వి. దేశాయ్ ద్వారా ఆ సమాచారం సేకరించి స్వరూప్‌కు అందించారని పేర్కొన్నారు.

అమెరికా గూఢచారి అధికారుల డిమాండు మేరకు తాను శ్రీ లక్ష్మన్‌ను కోరినట్లు స్వరూప్ అంగీకరించారని చార్జిషీటులో తెలిపాడు.

శ్రీమతి ఇందిరలో ముఖ్యమంత్రుల సంబంధాలు. పార్టి నుండి తొలగినవారి నుండి వారు ఎదుర్కొంటున్న సమస్యలకు సంబంధించిన వివరాలను స్వరూప్ సేకరించాడు.

ప్రధాని సహాయకులపైగల సమాచారంలో వారికి శ్రీమతి ఇందిరలోగల సాన్నిహిత్యం గురించి పుండని, ఆ ఏర్పాటు పరిశీలిస్తే సహాయకుల విశ్వాసాన్ని సంపాదించే గూఢచారి ప్రయోజనాలు సాధించ బూనినట్లు అవగతంకాగలదని చార్జిషీటులో తెలిపాడు.

ఇక ఎం.పి.లకు సౌకర్యాలు కలిగించటంలో ముందుగా స్వరూప్ జర్మను అధికారులను సంప్రదించేవారని. ప్రయోజనం వుంటే తప్ప సౌకర్యాలు కల్పించే వాడు కాదని పేర్కొన్నాడు. అత్యవసర స్థితి సమయంలో అణగిపున్న స్వరూప్ జనతా పాలనలో ప్రాముఖ్యం పొందాడని వెల్లడించారు.

ఎం.పి.లలో విదేశీ దౌత్యవేత్తలు సంబంధాలు పెట్టుకోవటానికి నీలుగా స్వరూప్ ఇంతో-ఎఫ్.ఆర్.జి. పార్లమెంటరీ దాడి వంటి సంస్థలు నెలకొల్పాడని వెల్లడయ్యింది. ఈ దౌత్యవేత్తలలో శ్రీయుతులు కింగ్, ఫ్లెక్, టాడ్మన్, స్నీడర్, జేమ్స్, డి.మూర్, హంటర్, కాస్పి పున్నారని చార్జిషీటులో తెలిపారు.

అనేక మంది కేంద్ర మంత్రులు, సహాయకులు, సలహాదారుల వివరాలు, వారికి శ్రీమతి ఇందిర, శ్రీ రాజీవ్‌లతో గల సంబంధాల వివరాలు స్వరూప్ పశ్చిమ జర్మనీ రాయబార కార్యాలయ కాన్సుల్‌కుకు అందించాడని తెలిపారు.

జనతా పాలనలో స్వరూప్ దృష్టి శ్రీయుతులు వాజ్‌పాయి, పి. కె. థో, కాంతిదేశాయ్, మధోక్, ఓ. పి, త్యాగీలపై కేంద్రీకరించాడు.

కాంగ్రెసు తిరిగి అధికారంలోకిరాగానే శ్రీయుతులు చంద్రాకర్, కె.పి, సింగ్ వంటివారిపై స్వరూప్ శ్రద్ధ చూపాడని పేర్కొన్నారు. ఇటీవలికాలంలో కె. దే. నాయకుడు శ్రీ పి. ఉపేంద్రలో సహా ముఖ్యులయిన ప్రతిపక్ష నాయకులపై స్వరూప్ సంబంధాలు పెంచుకున్నాడని చార్జి షీటులో తెలిపారు,

స్వరూప్‌కు ఎఫ్. ఆర్. జి. రాయబార కార్యాలయం కావలసిన ఎం.పీలను ఎన్నుకోవటంలో సహాయపడగా, తైవాన్ ప్రభుత్వం ఆ ఎం.పీలకు, పదవీ విరమణ చేసిన సీనియరు సాయుధ దళాధికారులకు ఉచిత పర్యటన సౌకర్యాలు ఏర్పాటు చేసేవాడని వెల్లడించాడు.

ఎం, పి. లలో అతి ముఖ్యులైన వారిని ఇంతో – ఎఫ్, ఆర్. జి. పార్లమెంటరీ దాడి కస్వేవర్లుగా ప పశ్చిమ జర్మనీ అధికారులతో సంప్రదించి నియమించే వాడని చార్జిషీటులో తెలిపాడు.

ధారవీలోని ఇజ్రాయేలు కాన్సుల్‌కు స్వరూప్ సమాచారం అందించేవాడని. ఇజ్రాయేలును సందర్శించవలసిందిగా ఎం. పి. లను ప్రోత్సహించేవాడని దర్యాప్తులో తెలిసింది. ఒకసారి భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 1978లో జనతా పార్లమెంటరీ పార్టికి సమర్పించిన కార్యకలాపాల వివేదిక పూర్తి పాఠాన్ని స్వరూప్ ఇజ్రాయేలు కాన్సులేటుకు అందించాడని చార్జిషీటులో తెలివాడు.

1954లో భారత్ ఇన్సూరెన్సు కంపెనీలో ఏళ్లు ఇన్స్‌పెక్టరు ఉద్యోగానికి రాజీనామా చేసిన రాంస్వరూప్‌కు బొంబాయిలోని ఇజ్రాయేలు కాన్సులేటు ఉద్యోగిలో సాన్నిహిత్యం ఏర్పడింది. వారి తరపున నెలకు 1200 జీతానికి పనిచేస్తే జర్నలిస్టులతో శ్రీ కాన్సికి కనీ పరిచయం కలిగిస్తు, ఢిల్లీలో పనులు చేస్తు స్వరూప్ వ్యవహరించాడు.

స్వరూప్ అమెరికా, పశ్చిమ జర్మనీ, తైవాన్, ఇజ్రాయేల్‌కు భారత రక్షణ, అణుసాంకేతిక విజ్ఞానం, ఆలీనదేశాల విదేశాంగ మంత్రుల సమావేశ వివరాలు. పంజాబు సమస్యపై పార్లమెంటు చర్చలు అందించాడు. 53 సంవత్సరాల స్వరూప్ 1954లో ఇజ్రాయేల్ దౌత్యవేత్తతో సంబంధాలు ఏర్పరచుకుని గూఢచారి కార్యకలాపాలు ప్రారంభించాడు.

★ మతం పుచ్చుకున్నా వివక్షత తప్పలేదు

నెల్లూరు, జనవరి 28

క్రైస్తవమతం పుచ్చుకున్నదాదాపు 400మంది హరిజనులు చర్చిల్లో తమపట్ల చూపుతున్న వివక్షతకు నిరసనగా స్థానిక బిషప్ నివాసంముందు నిరాహార దీక్ష చేశారు.

కేథలిక్ పీఠాధిపతి పోప్ వచ్చే నెలలో భారతదేశం వచ్చినప్పుడు ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకురావడానికి ఒక వినతిపత్రం సమర్పించడానికి కూడా చర్చి నాయకులు తమకు అనుమతి ఇవ్వడంలేదని వారు వాపోయారు.

★ రాజీవ్ గాంధి కలం స్నేహితురాలి సంబరం

న్యూఢిల్లీ, జనవరి 28 :

ప్రధాని శ్రీ రాజీవ్ గాంధీ కలం స్నేహితురాలు 12 ఏండ్ల మానిక్ కూరే శనివారంనాడు ఇక్కడ ఆయనను కలుసుకున్నారు, ఒక గొప్ప దేశం నాయకుడిని కలుసుకోవడం తనకు ఎంతో ఆనందం కలిగించిందని ఇది తన జీవితంలో మరచిపోలేని రోజని ఆమె అన్నది.

మానిక్‌కూరే శ్రీలంకదేశస్థురాలు. శ్రీ రాజీవ్ గాంధి ప్రధాని అయిన తర్వాత ఆయనకో కలం స్నేహం మొదలు పెట్టింది, తన కలం స్నేహితుల్లోకల్లా గొప్పవాడైన శ్రీ రాజీవ్ గాంధీని కలుసుకోవాలనే తన కలం ఫలించినందుకు ఆమె సంతోషానికి పట్టపగ్గాలులేవు. ప్రధాని ఆహ్వానంపై ఆమె మన దేశంలో వారం రోజులు గడపడానికి వచ్చింది.

★ నిద్రఖరీదు లక్షన్నర

పూణె, జనవరి 28

అదమరిచిన నిద్రఖరీదు లక్ష 49 వేల రూపాయలా?

కర్నాటకలోని ఒకసంస్థలోఅకౌంట్స్ గుమాస్తాగా పనిచేసే వీరభద్రప్ప జలిమర్దా అనే వ్యక్తి అకౌంటు ఇంత పెద్దమొత్తం చెల్లించాడంటే అదినమ్మలేని విజం.

కిందటి వారం బొంబాయి చేరుకున్న వీరభద్రప్ప పెట్టే బేడీతో స్వగ్రామం వెళ్ళడానికని హరియార్ బస్సెక్కాడు.

వాళ్ళ వూరు వాళ్ళే పరో ఇద్దరు అతని పక్కనచేరి విచ్చాపాటితో కాంక్షేపం చేస్తూండగాబస్సుముందుకు దూసుకుపోతున్నది.

కిటికీలోంచి చల్లటిగాలి, ఉయ్యాలలాగా వూపుతున్న బస్సు–వీటితో ఆదమరిచి కన్నుమూసిన వీరభద్రప్పకు తెలివొచ్చేసరికి పక్కసీట్లు ఖాళీగా కనిపించాయి.

మత్తువిదిల్చి తేరిపారజూస్తే తన సూట్‌కేసును ఎవరో బ్లేడ్‌పెట్టి కోసినట్లు అగుపించింది. తెరచిచూస్తే అన్నీ ఎక్కడి వక్కడే ఉన్నాయి– 1 లక్ష 49 వేల నగదుతప్ప

పుణెవెళ్ళి పోలీసుల దగ్గర కంప్లయింట్ ఇవ్వాలి అని విలపిస్తున్నాడు వీరభద్రప్ప.

కలైడోస్కోప్

ఇవాళ భోజనం చెయ్యను– అందరి పొగడ్తలతో కడుపు నిండిపోయింది!

మంత్రుల రాజీనామా కారణం

న్యూఢిల్లీ, జనవరి 28 :

కేంద్రమంత్రి వర్గం నుంచి సోమవారంనాడు శ్రీ సింగ్‌దేవ్, శ్రీ చందూలాల్ చంద్రాకర్, ఎల్‌వై ఖర్సే కమీషన్ అధ్యక్షపదవి నుంచి దా॥ యం. ఎస్. సంజీవరావు సోమవారంనాడు హఠాత్తుగా రాజీనామా చేయడంలో వున్న మిస్టరీ విడిపోయింది.

తైవాన్ సందర్శనకు ఒక వ్యక్తి వంపిన ఆహ్వానాన్ని ఆలోచన రహితంగా ఆమోదించడం, తర్వాత ఆ వ్యక్తి గూఢచార కలాపాల్లో పాల్గొంటున్నట్టు వెల్లడి కావడం దృష్ట్యా ప్రజాజీవనంలో అత్యున్నత నైతిక ప్రమాణాలు నిలబెట్టేందుకు వీరు రాజీనామా చేసినట్టు మంగళవారంనాడు ఇక్కడ అధికార వర్గాలు తెలిపాయి.

గ్రామీణాభివృద్ధిశాఖ సహాయ మంత్రి శ్రీ చందూలాల్ చంద్రాకర్ ఒక గౌరవ పాత్రికేయుల బృందంతో పాటు తైవాన్ సందర్శించాడు, శ్రీ చంద్రాకర్ స్వయంగా పాత్రికేయుడు. అప్పట్లో ఆయన పార్లమెంటు సభ్యుడు కూడా కాదు, చాంగ్ కైషేక్ కుమారుడని పట్టాభిషేకం సందర్భంగా ఈ పర్యటన ఏర్పాటైంది.

అరెస్టయిన రాంస్వరూప్ అధికారుల ముందు చేసిన ప్రకటనలో తనపేరు ప్రస్తావించినందున మంత్రి పదవిలో కొనసాగడం మర్యాదకాదని భావించినట్టు శ్రీచంద్రాకర్ విలేఖరులకు చెప్పారు,

ఇందిరాగాంధి హంతకుల రిట్

న్యూఢిల్లీ, జనవరి 28 :

శ్రీమతి ఇందిరా గాంధీ హత్యకేసులో మరణ శిక్ష విధించబడిన కేహర్‌సింగ్, బలబీర్‌సింగ్ హైకోర్టులో రిట్టు దాఖలు చేశారు.

నిందితుల తరపున శ్రీ గ్రోవర్, శ్రీ రాజేష్ హర్నాల్ దాఖలు చేసిన రిట్ పిటిషనులో డి ఫెన్సు న్యాయవాదుల పరోక్షంలో రీట్సు నిచ్చారని వారు పేర్కొన్నారు, అ రీట్సు చట్ట విరుద్ధమని న్యాయమూర్తి సన్నివేశ రీత్రతను దృష్టిలో వుంచుకున్నంతగా చట్టాన్ని పట్టించుకోలేదని వారు అన్నారు, త్వరలో ఢిల్లీ హైకోర్టు దీనిపై విచారణ చేపట్టి యీ రిట్టును పరిష్కరిస్తుంది.

ఉంగుటూరు గేదెకు జాతీయస్థాయి

ఏలూరు, జనవరి 28 :

"ఉంగుటూరు గేదెకు దాదాపు గేదెగా గుర్తించినట్లు పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టరు దా॥ ఆర్యం అభిప్రాయ పడ్డారు.

బి.టి.ఆర్.ఎ. వారు జరిపిన పరిశోధనలో యీ జాతిగేదెను నిర్దుష్టమైన విగా గుర్తించారు. ఏలిని 'గోదావరిగేదె' లని కూడా అంటారు. ప్రతి పశుసంవర్ధక కేంద్రంలోనూ యీకర్షపై వీటి అభివృద్ధికి తగిన చర్యలు తీసుకుంటారని ఆయన విలేఖరులకు తెలిపారు,

పంచన్‌కు కంప్యూటర్

హైదరాబాద్, జనవరి 28 :

పోస్టాఫీసు సేవింగ్స్ బ్యాంకుల్లో కంప్యూటర్ల ద్వారా పెన్షన్లను చెల్లించే పద్ధతిని ఏప్రిల్‌నుండి ప్రవేశ పెడతామని ఆర్థికశాఖ మంత్రి శ్రీవి. మహేంద్రనాథ్ తెలిపారు.

ఏప్రిల్ ఒకటవ తారీఖునుంచి ఈ పద్ధతిని మెదక్ జిల్లానుంచి ప్రారంభిస్తున్నట్లు ఆయన చెప్పారు.

వాతావరణం

హైదరాబాద్, జనవరి 28 :

గరిష్టఉష్ణోగ్రత 21 డిగ్రీలు
కనిష్ట ఉష్ణోగ్రత 15 డిగ్రీలు
గాలిలో తేమ 40 శాతం

పాతబస్తీలో ఎన్నికల రంగం

కత్తులు దూసుకుంటున్న బి. జె. పి. తె. దే. మజ్లిస్‌తో గట్టిపోటీకి కాంగ్రెసు వ్యూహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28 :

మత చాదస్తాలకు పట్టుగొమ్మ అయిన పాతనగరంలో మజ్లిస్ బి, జె, పి, మధ్యనే ప్రధానంగా పోటీ జరిగే సూచనలు కనిపిస్తున్నాయి. మూడు అసెంబ్లీ నియోజకవర్గాలైన చాంద్రాయణ్‌గుట్ట యాకత్‌పూరా, చార్మినార్‌లోని 22 మునిసిపల్ డివిజన్లలో నూటికి నూరుశాతం ఇదే సరళిలో పోటీ జరుగుతుందని చెప్పడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.

ముస్లింల ఓట్లు మొత్తం మజ్లిస్‌పార్టికే వెళతాయని చెప్పడానికి ఎటువంటి సందేహం అక్కరలేదు, అయితే హిందువుల ఓట్లపైనే ఆధారపడిఉన్న బి.జె.పి.ని బలహీనపరిచి ఓట్లను చీల్చుకోవడానికి కాంగ్రెస్ (ఐ), తెలుగుదేశం పార్టీవారు ఎత్తుగడలు వేస్తున్నారు. జనంలో హెచ్చుగా బి.జె.పి.పట్ల అనుకూలత కనిపిస్తున్నప్పటికి కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల ప్రయత్నాలు ఆ పార్టికి కొంత నష్టాన్ని కలిగించవచ్చునని అభిప్రాయపడుతున్నారు.

అయితే బి.జె.పి. వ్యతిరేక ప్రచారం చేయడంలో కాంగ్రెస్ (ఐ) తెలుగుదేశం పార్టీకంటే ముందంజ వేస్తున్నది. నిన్న మొన్నటివరకు కలిసిమెలిసి పనిచేసిన బి.జె.పి. తెలుగుదేశం పార్టీలు యీ ఎన్నికల్లో కత్తులు దూసుకుంటున్న పరిస్థితిని కాంగ్రెస్ తనప్రచారంలో వాడుకుంటున్నది.

బి.జె.పి, తెలుగుదేశంవాడు ఒకరి నొకరు విమర్శించుకుంటున్నప్పటికి జనానికి అంతగా పడుతున్నట్లులేదు. పైగా పాతనగరంలో ఒకటిరెండుచోట్ల తప్పితే తెలుగుదేశానికి కార్యకర్తలలం పెద్దగా లేదని అంటున్నారు. గౌలీపురాలో పోటీచేస్తున్న దేశం అభ్యర్థి శ్రీఇబ్రహీం మాత్రమే పెద్దఎత్తున కార్యకర్తలను సమీకరించారని అంటున్నారు.

కాంగ్రెసు వివయానికొస్తే తెలుగుదేశం పార్టిలోనికి వెళ్ళినవాడు పోగా ఆ పార్టికి స్థానికంగా సంబంధాలు ఉన్న సీనియర్ కార్యకర్తలు ఇంకా ఉన్నారు. తెలుగుదేశం బిజెపి మధ్య ఏర్పడిన అభిప్రాయ భేదాలను వాడుకొని ఓట్లు సంపాదించాలనేది వారికి వ్యూహంగా కనపడుతున్నది. బి.జె.పి. మజ్లిస్ పార్టిల కారణంగా మత కలహాలలో చిక్కుకొనిపోయి నగరంలో శాంతి భద్రతలు కరువైపోయాయని ఆ రెండు పార్టీలను ఓడించి తమపార్టిని గెలిపిస్తే నగరాన్ని అభివృద్ధి చేస్తామని దేశం కార్యకర్తలు ప్రచారం చేస్తున్నారు. బి.జె.పి. వివయానికొస్తే ఆపార్టి మజ్లిస్ పార్టిగెలిస్తే వచ్చే ప్రమాదం గురించే హెచ్చరికూ ప్రచారం చేస్తున్నది.

ఏదేమైనప్పటికి మూడు నియోజక వర్గాలలో ముస్లిం జనాభా హెచ్చుగా ఉన్న దృష్ట్యా మజ్లిస్‌పార్టి అధికత్వ సాధించడానికి అవకాశాలున్నాయి. అందువల్ల హిందువులు, ముస్లింలు ఇంచుమించు సమాన సంఖ్యలో ఉండే చాంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గం మునిసిపల్ డివిజన్లలోనే పోటీ తీవ్రంగా ఉంటుంది. ఇందులో ఉన్న ఎనిమిది మునిసిపల్ డివిజన్లలో మొగల్‌పూరా, సుల్తాన్‌షాహి మైసారం, యాసర్‌నగర్ బాయ్‌లా మజ్లిస్‌కు లభించవచ్చునని అభిప్రాయంగా కాలిబండా, గౌలీపురా, అలియాబాదు, జంగంమెట్ స్థానాలను సంపాదించడానికి బి. జె. పి, కాంగ్రెస్ (ఐ) తెలుగు దేశం పార్టిలు శక్తియుక్తులను కేంద్రీకరిస్తున్నాయి.

ఇకపోతే యాకత్‌పురా, చార్మినార్ అసెంబ్లి నియోజకవర్గాలలో ఒక్కో సీటు దాస్తునరెండు సీట్లను మాత్రమే బి. జె. పి. కాంగ్రెస్. తెలుగుదేశం పార్టిలు గెలుచుకొనే వీలుందని భావిస్తున్నారు. తెలుగుదేశంపార్టీ పాతనగరంలో 1983 అసెంబ్లి ఎన్నికలలో పోటీచేస్తే చాలా తక్కువ ఓట్లు వచ్చాయి. బి. జె. పి.కి ఉన్నఇలం దృష్ట్యా 1984 అసెంబ్లి ఎన్నికలలో మెజారిటి నియోజక వర్గాలను ఆ పార్టి పోటీ చేయడానికి వదిలివేసింది.

నలభై నామినేషన్లు తిరస్కృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28 :

హైదరాబాదు నగర పాలక సంస్థలోని 95 డివిజన్లకు దాఖలైన నామినేషన్లలో 40 నామినేషన్లు పరిశీలనలో తిరస్కరింపబడ్డాయి.

నగరపాలక సంస్థలోని మొత్తం వంద డివిజన్లకు నిన్నటివరకు 1282 నామినేషన్లు దాఖలయ్యాయి. నామినేషన్లు దాఖలు చేసే గడువు సోమవారం ముగిసింది. మంగళవారం పరిశీలన ప్రారంభమైంది.

మరో అయిదు డివిజన్లు–హైదరాబాదు, పంజాగుట్ట, సోమాజీగూడా, అమీర్‌పేట, వనస్థలినగర్‌లలో నామినేషన్ల పరిశీలన వివరాలు ఈ రాత్రి 9 గంటల వరకు నగర పాలక ప్రధాన కార్యాలయానికి అందలేదు.

ఇలా ఉండగా, ఎర్రగడ్డ, బంజారాహిల్స్, యూసఫ్‌గూడా, ఎల్లారెడ్డిగూడా, మెహిదీపట్నం, సీతారాంబాగ్, రహీంపురా జియాగూడ, కార్వాన్, సైదాబాదు, అక్బర్‌బాగ్, చంచల్‌గూడా, అజాంపురా, పాత మలక్‌పేట, ముసారంబాగ్ డివిజన్లలో దాఖలైన నామినేషన్లు అన్నీ సక్రమంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

జవహర్‌నగర్, కవాడిగూడా, దోమల్‌గూడా, బోలక్‌పూర్, ముషీరాబాదు, రాంనగర్ డివిజన్లలో అయిదు. చిక్కడపల్లి, విద్యానగర్, నల్లకుంట, అంబర్‌పేట, తిలక్‌నగర్ డివిజన్లలో రెండు కాచిగూడా, నింబోలి అడ్డ, బర్కత్‌పురా, నారాయణగూడా, హిమాయత్‌నగర్, ఖాందాగ్, నాంపల్లి, గన్‌పౌండ్రి డివిజన్లలో రెండు లంగర్‌హౌస్, గోల్కొండ చింతల్‌బస్తీ, విజయనగర్, అహమ్మద్‌నగర్ డివిజన్లలో రెండు. ఆగాపురా పల్లెపల్లి, రెడ్‌హిల్స్, ఆసిఫ్‌నగర్, మురాద్‌నగర్ డివిజన్లలో ఒక నామినేషన్ తిరస్కరింపబడ్డాయి.

మంగళ్‌హాట్, చుడీబజార్, ధూల్‌పేట బేగంబజార్ డివిజన్లలో రెండు, మాదన్నపేట, భవానీనగర్–ఆలీజేగ్, యాకుత్‌పురా, ఇమ్లిబన్, పురాని హవేలీ డబీర్‌పురా, డివిజన్లలో రెండు, జంగమెట్ అలియాబాద్, గౌలీపురా, రియాసత్‌నగర్, సుల్తాన్‌షాహి, మైసారం డివిజన్లలో తొమ్మిది. దూద్‌బౌలి, తాడ్బన్, జహనుమా, పురానాపూల్, హుస్సేనీఆలం డివిజన్లలో రెండు, చార్మినార్, ఖాజీపురా, గుల్జారుహౌస్, చాదుమహల్ దాదులీషా డివిజన్లలో రెండు, మొగల్‌పురా, షాలిబండ, డివిజన్లలో ఒకటి, కత్రీనీగూడా, ప్రకాశనగరు, జేగంపేట, జనరల్ బజారు, జీరా డివిజన్లలో నాలుగు, పద్మారావునగర్, గాంధీనగర్, హిప్సాంగంజ్, మోండా, గోపాలపురం, నెహ్రూనగర్ డివిజన్లలోఒకటి మారేడ్‌పల్లిసికాలాంగేటు చిలకలగూడా, మైలార్‌గడ్డ, సీతాఫల్‌మండి డివిజన్లలో ఒకటి. లాలాపేట, విజయపురి, చంద్రనగర్, వాసవీనగర్, బౌద్ధనగర్ డివిజన్లలో రెండు నామినేషన్లు తిరస్కరింపబడ్డాయి.

నామినేషన్ల ఉపసంహరణకు ఈనెల 31 వ తేదీ వరకు గడువు ఇంది.

ప్రేమించిన పాపానికి ప్రాణాలు తీశారు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 28 :

గత 23 న విక్రాంతి థియేటర్ వద్ద దొరికిన గుర్తు తెలియని మృతదేహం గూర్చి అనక్తికరమైన విషయాలన్నీ వెలుగులోకి వచ్చాయి. హంతకులను పోలీసులు అరెస్టు చేశారు.

జియాగూడాకు చెందిన సత్యనారాయణది ఆ మృతదేహం. రిక్షా ప్రొక్కి జీవితాన్ని కొనసాగించే సత్యనారాయణకు ఎదురింటి అమ్మాయి జరినాకు మధ్య ప్రేమ అంకురించింది.

ఇది నచ్చని జరినా కుటుంబ సభ్యులు ఒక సారి కిర్లిన్‌పూల్ పోలీస్ స్టేషన్‌లో సత్యనారాయణ గూర్చి ఫిర్యాదు కూడ చేశారు.

అయినా వారిప్రేమ పోలీసుర్నిషేధం ఖాతరు చేయలేదు. గత 23 న కుటుంబ సభ్యులకు తెలియకుండా జరీ తన స్నేహితురాలు సఫీనాను వెంటబెట్టుకొని సత్యనారాయణతో కలిసి నిజామాబాదు వెళ్ళింది. ఎలాగో ఈ విషయం ఆమె సోదరులకు తెలియటంలో కాపు వేసి సినిమాహాల్ వద్ద సత్యనారాయణను కత్తులతో కొట్టి చంపేశారు.

హత్య చేసిన ఫాదాఉషా, మహ్మద్ గౌస్, సయ్యద్ హమీద్‌లను సుల్తాన్ బజార్ పోలీస్ ఇన్స్‌పెక్టర్ శ్రీ సంపత్ కుమార్‌రెడ్డి నేటి సాయంకాలం అరెస్టు చేశారు.

పోలీసు దుర్మరణం

బస్సుఎక్కబోయిన ఒక పోలీసు కానిస్టేబుల్ బస్టుదగ్గర అదేబస్సు క్రిందపడి దుర్మరణం పాలయ్యాడు.

ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌కు చెందిన రమణారెడ్డి (25) మైలార్‌దేవపల్లి దగ్గిర బస్సు ఎక్కబోయి అదే బస్సు క్రింద పడిపోయాడు. క్షీణించిన గాయాలతో ఆస్పత్రికి తరలించేలోగా ఆయన అస్తమించాడు.

ఫిబ్రవరి 20 నుంచి లెక్చరర్ల సమ్మె

(ఆంధ్ర పత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 28 :

ఎంతో కాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలపట్ల రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలకు చెందిన పదిహేడు వేల లెక్చరర్లు ఫిబ్రవరి 20వ తేదీ నుంచి నిరవధిక సమ్మె చేయాలని నిర్ణయించినట్లు ఆంధ్ర ప్రదేశ్ కళాశాల టీచర్ల సంఘాల సమాఖ్య నేడు ప్రకటించింది.

1983 నుంచి సమాఖ్య లెక్చరర్ల అనేక సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి పలుసార్లు విజ్ఞప్తి పత్రాలు సమర్పించి నప్పటికీ ఫలితం లేకపోవడంవల్ల నిరవధిక సమ్మెకు పూనుకుంటున్నట్లు సమాఖ్య చైర్మన్ శ్రీ ఎం. జె. మానిక్ రావు, సెక్రటరీ జనరల్ శ్రీ ఎ. రామయ్య విలేఖరులకు చెప్పారు. అంబోళనలో మొదటి దశలో భాగంగా ఫిబ్రవరి 11వ తేదీన లెక్చరర్లు పోస్టుకార్డుల ప్రచారాన్ని చేస్తారని వారు చెప్పారు.

ఒకప్పుడు లెక్చరర్ కూడా అయిన విద్యాశాఖ మంత్రి శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు గత అసెంబ్లి ఎన్నికలలో తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఇంత వరకు ఒక్కసారి కూడా లెక్చరర్ల సమస్యలపై సంఘం ప్రతినిధులతో చర్చించక పోవడం దురదృష్టకరమని శ్రీ రామయ్య అన్నారు.

సమాఖ్య ప్రతినిధులు సుమారు 50 సార్లు ప్రభుత్వ అధికారులతో చర్చలు జరిపిన సందర్భంలో కొన్ని విషయాల్లో ప్రభుత్వం అంగీకరించిన వాటికి సంబంధించిన ఉత్తర్వులు జారీకాకపోవడం పట్ల శ్రీ మానిక్‌రావు, శ్రీరామయ్య ఆశ్చర్యం వ్యక్తం చేశారు.

సెంట్రల్ యూనివర్సిటీ లెక్చరర్ల మాదిరిగా రాష్ట్రంలో యు.జి.సి. వేతనాలు అర్హులైన లెక్చరర్లకు కూడా కాలాన్ని బట్టి ఇవ్వడం ప్రభుత్వం విధానపరంగా అంగీకరించి నప్పటికి ఇంతవరకు ఎందుకని అమలు చేయలేదని సమాఖ్య నాయకులు చెప్పారు. ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు వర్తింపచేస్తున్న ఆరోగ్య పథకాన్ని ప్రభుత్వ కళాశాలల లెక్చరర్లకు కూడా వర్తింపచేయాలని, ఆరోగ్య పథకాన్ని ప్రభుత్వ కళాశాలల లెక్చరర్లకు కూడా అమలు చేయాలని, కొత్తగా నియామకం చేసిన కళాశాల లెక్చరర్లకు రెండేళ్ల పరిశీలనను వెంటనే పరిశీలన్లు చూడాలన్నదిసమాఖ్య 33డిమాండ్లలోఉన్నాయి.

జ్యాయం ద్వారా లెక్చరర్లను భర్తీ చెయ్యాలని, ఎయిడెడ్ కళాశాలలో పని చేస్తున్న సిబ్బందికి జీతాలను వెంటనే చెల్లించాలని, అన్ని విశ్వ విద్యాలయాల్లోనూ లెక్చరర్ల నియామకం ఒకే విధంగా నిర్వహించాలని, డిగ్రీ తరగతుల్లో విద్యార్థుల సంఖ్య 40 మందికే పరిమితం చేయాలని, లెక్చరర్లకు పునశ్చరణ తరగతులు నిర్వహించాలని, ఉద్యోగ విరమణ వయస్సు 60 సంవత్సరాలకు తక్కువకాకుండా ఉండాలని కూడా లెక్చరర్లు డిమాండు చేస్తున్నారు.

కృష్ణా అదనపు జలాలపై ఎన్టీఆర్‌కు అధికారం లేదు

బెంగుళూరు, జనవరి 28 :

తెలుగుగంగ పథకం క్రింద ఆంధ్ర ప్రదేశ్ ముఖ

మెమో నెం. 1338 టి. జి. పి. 11/85-1 తేది. 17-12-85

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

1894 వ సంవత్సరపు భూసేకరణ 1వ చట్టములో విభాగం4(1)క్రింద ముసాయిదా ప్రకటనకు సవరణ

కర్నూలు జిల్లా గడివేముల మండలం కొత్తపోలూరు గ్రామములో శ్రీశైలం కుడి కాల్వ ప్రవ్యకమునకు కి.మీటరు 16/700 నుండి 19/000 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నీటి పారుదలశాఖచే జి. ఓ. ఆర్. టి. నెంబరు 141 తేది. 6-2-85 అమోదింపబడి మరియు జిల్లా గెజెట్ నెంబరు 204 నందు ప్రచురింపబడిన ముసాయిదా ప్రకటనకు ఈ క్రింది విధముగా సవరణ జారీ చేయడమైనది.

కొరకు		చదువుము	
స. నెం.	వివరణ	స. నెం.	వివరణ
383/1ఎ2	పాడుదల పుంజి	383/1ఎ2	ఒంటికాడు నంజి
383/2ఎ2	"	383/2ఎ2	నంజి (రిజిష్టడు)
384/6ఎ2	పర్కాడు పుంజి	384/6ఎ2	ఒంటికాడు నంజి
384/7ఎ2	"	384/7ఎ2	"
384/8ఎ2	"	384/8ఎ2	"
384/9బి	"	384/9బి	"
384/10	"	384/10	"
384/11ఎ	"	384/11ఎ	"
387/1ఎ	"	387/1ఎ	"

(సం) యం. సూర్యనారాయణమూర్తి
ప్రభుత్వ సహాయ కార్యదర్శి

DIPR No. 291/Ad1/C2/86

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము మెమో నెం. 1338 టి. జి. పి. 11/85-1 తేది. 17-12-85

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

1894 వ సంవత్సరపు భూసేకరణ 1 వ చట్టములో విభాగము 6 క్రింద ముసాయిదా ప్రకటనకు సవరణ

కర్నూలు జిల్లా గడివేముల మండలం కొత్తపోలూరు గ్రామములో శ్రీశైలం కుడి కాల్వ ప్రవ్యకమునకు కి. మీటరు 16/700 నుండి 19/000 వరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నీటి పారుదల శాఖ ప్రభుత్వ మెమో నెంబరు 59 టి. జి. పి. 11/85-1 తేది. 6-2-85 అమోదింపబడి మరియు జిల్లా గెజెట్ నెంబరు 204 నందు ప్రచురింపబడిన ముసాయిదా ప్రకటనకు ఈ క్రింది విధముగా సవరణ జారీచేయడమైనది.

కొరకు		చదువుము	
స. నెం.	వివరణ	స. నెం.	వివరణ
383/1ఎ2	పాడుదల పుంజి	383/1ఎ2	ఒంటికాడు నంజి
383/2ఎ2	"	383/2ఎ2	నంజి (రిజిష్టడు)
384/6ఎ2	పర్కాడు పుంజి	384/6ఎ2	ఒంటికాడు నంజి
384/7ఎ2	"	384/7ఎ2	"
384/8ఎ2	"	384/8ఎ2	"
384/9బి	"	384/9బి	"
384/10	"	384/10	"
387/11ఎ	"	387/11ఎ	"
387/1ఎ	"	387/1ఎ	"

[సం] యం. సూర్యనారాయణమూర్తి
ప్రభుత్వ సహాయ కార్యదర్శి

DIPR No. 291/Ad 1/C2/86

బాలల "బాలరంజని" తప్పక మాసపత్రిక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

డైరెక్టరేట్ ఆఫ్ ఇన్‌స్యూరెన్స్, హైదరాబాద్

నం. 156/Admn/85-86 తేది. 17-1-86

ఒక డ్రాఫ్ట్ మన్ (Bradma Operator) ఉద్యోగానికై బి.సి. (ఏ) అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

(1) ఉద్యోగం పేరు : డ్రాఫ్ట్ మన్ ఆపరేటర్

(2) కావలసిన అర్హతలు :– తనిసరి సామాన్య విద్యార్హతలు కలిగి వుండాలి. డ్రాఫ్ట్ మెన్‌ను పనిచేయించగల సామర్థ్యం వున్నట్లు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారిచే గుర్తింపబడిన ఒక సంస్థచే జారీచేయబడిన సర్టిఫికేటు డైరెక్టర్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌చే గుర్తింపబడిన సంస్థ లేనప్పుడు ప్రభుత్వంచే అధికారం యివ్వబడిన అధికారిచే గాని లేదా డ్రాఫ్ట్ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌చే జారీచేయబడిన ఒక సర్టిఫికేటు గాని కల్గివుండాలి.

(3) వయస్సు :– 1-7-1986 నాటికి 18 యేండ్లు నిండి వుండి, 34 యేండ్ల వయస్సు నిండి వుండరాదు, ఎస్.టి., ఎస్.సి., బి.సి. అభ్యర్థులకు 5 యేండ్లు సడలింపబడును.

(4) జీతం స్కేలు :– రు. 500-15-620-20-800

(5) ఉద్యోగ స్థలం :– రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్యూరెన్స్ వారి కార్యాలయం. కర్నూలు

ఈ ఉద్యోగ స్థానిక అభ్యర్థులకు కేటాయించబడింది. కర్నూలు, కడప అనంతపురం, చిత్తూరు. ప్రకాశం. నెల్లూరు మరియు గుంటూరు జిల్లాలలో నివసిస్తున్న అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేయాలి.

ఆసక్తిగల అభ్యర్థులు తమ పేరు, తండ్రి పేరు, వయసు, అర్హతలు వగైరాలు వివరాలు తెలుపుతూ సర్టిఫికేట్లు అటెస్టేడ్ కాపీలను జతపర్చి డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్యూరెన్స్, గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, తిలక్‌రోడ్, హైదరాబాద్ వారికి యీ ప్రకటన వెలువడిన తేదీ నుండి (15) రోజులలోగా దరఖాస్తు చేయవలెను.

డైరెక్టర్ ఆఫ్ ఇన్‌స్యూరెన్స్

DIPR No. 277/Adl/C2/86

పాక్ అణుబాంబు తయారీని ఇజ్రేల్ నిరోధిస్తుందా?

వాషింగ్టన్, జనవరి 28 :

పాకిస్తాన్ అణుబాంబు తయారు చేయకుండా ఇజ్రాయెల్ బంప్రయోగానికి పూనుకుంటుందా : ఇందుకు భారతదేశం తోడ్పడుతుందా :

ఇజ్రాయెల్ పార్లమెంటు సభ్యుడు, ఇజ్రాయెల్‌లో అత్యంత వేగంగా బలం పుంజుకుంటున్న మితవాద పార్టి "తచ్" నాయకుడు శ్రీ రబ్బీ మెయిర్ కహానే ఒక ఇంటర్‌వ్యూలో ఈ రెండు ప్రశ్నలకు అవునని సమాధానమిచ్చారు.

ఇజ్రాయెల్ శత్రుదేశం ఇరాక్ అణుబాంబు తయారికి పూనుకున్నపుడు 1981 సం.లో బాగ్దాద్ సమీపంలోని ఇరాక్ అణు రియాక్టర్‌పై విమానదాడి జరిపింది.

కొన్ని సందర్భాలలో సరసంగా ప్రవర్తించడం సాధ్యంకాదు. చట్టానికి కట్టుబడటం కుదరదు అని శ్రీ రబ్బీకహానే అన్నారు. పాకిస్తాన్ పైకి ఏమిచెప్తున్నా అణుబాంబు తయారుచేయగల స్థితికి అత్యంత చేరువలో వుందని "భారత దేశం"పై దాడి దాని ముఖ్యలక్ష్యమని ఆయన చెప్పారు.

పాకిస్తాన్ అణుబాంబు తయారుచేస్తే ఇజ్రాయెల్ వ్యతిరేక అరబ్ దేశాలకు దానిని అందించడం భాయమని. ఇటువంటి పరిస్థితిల్లో పాక్ అణుప్రమాద నిర్మూలన ఇజ్రాయెల్, భారత్, దేశాలు రెండికే ప్రయోజన దాయకమని ఆయన చెప్పారు.

ఈ అంశాన్ని గుర్తించినందున ఇజ్రాయెల్–భారత్ దేశాలమధ్య ప్రధాన స్థాయిలో సంప్రతింపులు జరుగుతున్నాయని, పాక్ అణుప్రమాణం నిర్మూలన గురించి చర్చలు జరుగుతున్నాయని శ్రీ రబ్బీకహానే అన్నారు.

ఇజ్రాయెల్, భారత్ ఈ అంశంలో సహకరించుకుంటే తను ఆశ్చర్యపోనని ఆయన చెప్పారు.

శ్రీ రబ్బీకహానే తీవ్రవాది ఇజ్రాయెల్ నుంచి, జోర్డన్‌నది పశ్చిమతీరం, గాజా ప్రాంతాల నుంచి అరబ్బులను పూర్తిగా గెంటివేయాలని ఆయన కోరుతున్నారు. అయితేళ్ళలో అరబ్బు ఇజ్రాయెల్ ప్రధానిని కాగలనని ఆయన చెప్పుకుంటున్నారు.

భారతదేశం అనాదిగా యూదులకు ఆశ్రయం ఇవ్వడమేగాక, మానవత్వ దృష్టితో వ్యవహరించింది. ఇందువల్ల ఇజ్రాయెల్‌కుభారతదేశం అంటే ఒక అభిమానం వుందని శ్రీ రబ్బీకహానే చెప్పారు. అయితే అరబ్బుల పక్షం వహించడం ద్వారా తృతీయ ప్రపంచ దేశాల నాయకురాలి స్థానం దక్కుతుందనే దానికి భారతదేశం ప్రయత్నిస్తున్నదని ఆయన విమర్శించారు.

న్యూయార్క్, జనవరి 28 :

వసిఫిక్, ఆసియా కార్యాలక సంఘం (పాటా) డైరెక్టర్ల తదుపరి [1987] సమావేశాన్ని భారతదేశంలో జరపాలని నిర్ణయించారు.

పోలీసు అధికారి ఇళ్ళపై ఎ. సి. బి. దాడి

హైదరాబాదు, జనవరి 28 :

అదాయాన్నిమించిన ఆస్తులు కలిగి యున్నాడనే అనుమానంపై, కరీంనగర్ జిల్లా గోదావరిఖని పబ్లిక్‌పబ్లిక్ పోలీస్ అధికారికి చెందిన ఇళ్ళపై ఎ. సి. బి. దాడులు జరిపింది.

ఆయన ఇంటిపైన, తండ్రి, మామల ఇళ్ళపైన జరిపిన దాడులలో అక్రమార్జనతో కొన్న భూములు, ఇళ్ళు, గృహోపయోగకరణాలు ఉన్నట్లు తెలింది.

ఆయనను సస్పెండ్ చేయవలసినదిగా ప్రభుత్వానికి ఎ. సి. బి. తెలియచేసింది.

ఉత్తమ నటుడుగా విక్టర్ బెనర్జీ

లండన్, జనవరి 28 :

సినిమా1985వ సంవత్సరానికి బ్రిటిష్ మాలలో ఉత్తమనటుడిగా విక్టర్ బెనర్జీ బహుమతిపొందాడు.

డేవిడ్‌లీన్ నిర్మించిన "ఎపాసెజ్‌టు ఇండియా" అనే బ్రిటిష్ చిత్రంలో ఆయన నటనకు ఈ బహుమతి లభించింది.

"లండన్ స్టాండర్డ్" ఏర్పాటు చేసిన ఈ అవార్డులలో, ఉత్తమ చిత్రంగా "మైబ్యూటిఫుల్ లాండ్రెట్" ఎన్నికయ్యింది.

ఫిబ్రవరి 21న ఏరియానా రాకెట్ ప్రయోగం

పారిస్, జనవరి 28 :

సాంకేతిక ఇబ్బందులవల్ల ఇప్పటికి మూడుసార్లు వాయిదావడిన ఏరియానా రాకెట్ ప్రయోగాన్ని వచ్చేనెల 21వ తేదీన నిర్వహించనున్నట్లు సిఎన్ఇఎస్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

లోపభూయిష్టమైన ఒకపీళ్ళ టాంకును మార్చిన తర్వాత ఈ తేదీ నిర్ణయించినట్లు ఆ ప్రతినిధి చెప్పారు.

ఇదిలావుండగా విన్న ప్రయోగిందాల్సిన అమెరికా అంతరిక్ష షాటిల్ నౌకలో ఒక స్క్రూ మొరాయించడం, వల్ల వాతావరణ పరిస్థితులు కూడా అనుకూలంగా లేకపోవడంవల్ల ఈ కార్యక్రమం వాయిదావడినట్లు వాషింగ్టన్ ప్రతినిధి ఫ్లోరిడాలోని కేప్ కానవెరెల్ నుంచితెలియచేస్తున్నారు.

అయితే ఈ నౌకను తిరిగి ఎప్పుడు ప్రయోగించేదీ ఇంకా నిర్ణయించలేదు.

ఈ నెం 18 న విజయ శేషమహల్‌లో వైభవంగా జరిగిన "సూర్యచంద్ర" శత దినోత్సవ వేడుకల్లో శ్రీ దానరినారాయణరావు దగ్గర్నించి మొమెంటో అందుకుంటున్న శ్రీమతి విజయనిర్మల, శ్రీ యం. యస్. రెడ్డి దగ్గర్నించి మొమెంటో తీసుకుంటున్న హీరో కృష్ణ.

Govt. Memo No. 1130/Irr-III-2/84-7, Irrigation (Irr-III) Department. Dt : 30-7-85

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

భూసేకరణ ప్రకటన 5-ఎ నమూనా

ఈ క్రింది షెడ్యూలులో నిర్దిష్ట పరచిన సుమారు 40-70 ఎకరాల విస్తీర్ణము గల భూమి ప్రజాహిత కార్యాలకు అంటే నందవరము గ్రామము దగ్గర రాళ్ళవాగుకు అడ్డముగా ఊటచెరువు నిర్మాణమునకుగాను ప్రతోపయోగము నిమిత్తము అవసరమై వున్నదని భూసేకరణ చట్టములోని 3.7 విభాగాల క్రింద కలెక్టరు కర్తవ్యాలను నిర్వర్తించేందుకు నంద్యాల సబ్ కలెక్టరుగారిని నియమిస్తు ఆ భూమిని సేకరించే నిమిత్తం ఉత్తరువును జారీచేయవలసిందిగా ఆదేశింపబడినది ఆంధ్రప్రదేశ్ గవర్నరుగారు ఆ చట్టములోని 6 వ విభాగం క్రింద ఇందు మూలముగా ప్రకటిస్తున్నారు. ఆ చట్టంలోని 17 వ విభాగపు (1) వ ఉప విభాగములో తెలియజేసిన నోటీసును ప్రచురించిన తేది నుండి 15 రోజులు మగిసిన మీదట / తక్షణమే ఆ భూమిని స్వాధీనము చేసుకో వలసిందని కూడా ఆదేశిస్తున్నారు. ఆ భూమి ప్లానును నంద్యాల సబ్ కలెక్టరు గారి కార్యాలయములో ఉంచడమయింది. దానిని కార్యాలయ పనివేళలలోని ఏ సమయంలోనయినా తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : కర్నూలు మండలం : బనగానిపల్లె గ్రామం : నందవరం

సర్వే నెం. 1	భూమి యొక్క వివరణ 2	భూమియొక్క యజమాని లేక అక్రమణదారునిపేరు 3	తీసుకొన్న విస్తీర్ణము ఎ. సెం. 4	బంజరు లేక వ్యవసాయ యోగ్యం 5
514/4ఎ2	సర్కారు	ఉలమాల నాగిరెడ్డి	0-04	
514/4బి2	పుంజి	మిద్దె పుల్లయ్య	0-05	
516/3బి	"	ఉలమాల నాగిరెడ్డి	0-04	
517/1బి	"	కరణం సుబ్బారావు కొండా జగన్నాథం	0-29	
517/2ఎ	"	కరణం సుబ్బారావు వద్దెమాధుబ్బరాయుడు	3-11	
517/3బి	"	పాపిరెడ్డిగారి వెంకటరెడ్డి మరియు యితరులు	0-17	
517/3సి		"	2-20	
517/4ఎ2	"	మంగరి సుబ్బన్న	0-62	
517/4బి2	"	"	0-74	
518/2	"	పాణ్యం పెద్ద ఈశ్వరరెడ్డి	1-49	
528/1బి	"	శ్రీ చాదేశ్వరీ దేవత మాన్యం	0-54	
528/2బి	"	"	1-50	
528/3బి	"	"	7-45	
528/4బి	"	"	4-15	
528/5బి	"	"	0-12	
528/6ఎ	"	"	2-03	
528/7ఎ	"	"	1-36	
528/8ఎ	"	"	0-79	
674/1	"	బాకరి వెంకటసుబ్బన్న	0-04	
674/2	"	"	0-25	
678/1	"	చిలకలూరి నారాయణ	7-99	
678/3	"	పూడూరి సౌదయ్య	2-77	
680/1	"	మాల పెద్ద రామయ్య	0-95	
		మొత్తం	40-70	

(సం) జి. సి. మెలనేథెన్,
డిప్యూటీ సెక్రటరి టు గవర్నమెంటు

DIPR No. 283/Ad 1/C2/86

దంతవైద్య శాఖ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 28

భారతీయ దంతవైద్య సంఘం దక్కన్ శాఖ ఏర్పాటుచేసిన "నిరంతరం విద్య"అనే కార్యక్రమం నేడిక్కడ ప్రారంభమైంది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావచ్చిన వైద్య ఆరోగ్యశాఖమంత్రి డాక్టర్ ఎం.ఎస్.కోటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించాలని తలపెట్టిన వైద్య విశ్వవిద్యాలయంలో దంతవైద్యశాఖను ప్రారంభిస్తామని చెప్పారు.

దంత వైద్య పరికరాల ఎగ్జిబిషన్‌కు మంత్రి ఈ సందర్భంగా ప్రారంభోత్సవం చేశారు. పరికరాల తయారీదారులకు డాక్టర్లకు మధ్య సమన్వయం ఉండాలని అందువల్ల అనువైన పరికరాలే ఉత్పత్తి కాగలవని ఆయన చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖ డైరెక్టర్ డాక్టర్ వి.ఆర్. ఆర్. రెడ్డి కార్యక్రమానికి ప్రారంభోత్సవం చేశారు. దక్కన్ దంత వైద్య సంఘం అధ్యక్షుడు డా॥ ఎం. ఎస్. గౌడ్ స్వాగతం చెప్పారు.

రేషన్ సరుకుల సరఫరా లోపభూయిష్టం

అలేరు, జనవరి 28

అలేరు పట్టణ అనుబంధ గ్రామాలు సాయిగూడెం గుండ్లగూడెం గ్రామంలో నిత్యావసర సరుకుల సరఫరా సక్రమంగా జరగడంలేదని ఫిర్యాదులు అందుతున్నాయని సర్పంచు శ్రీ వి.ప్రభాకరరెడ్డి తెలిపారు. నమితి సమావేశాల్లో సర్పంచులకు నిత్యావసర సరుకుల సరఫరా వివరాలను అందించడంలేదని ఆయన విమర్శించారు. పౌరసరఫరా విభాగంవారు రేషన్ సరుకుల వివరాలను ఆయా గ్రామాల సర్పంచులకు యిక్కడుండయినా అందచేయాలని కోరారు.

కల్యాణి సూపర్ బజారు పాలకవర్గం

అలేరు మండలం కొలనుపాకకల్యాణి మహిళా సూపర్ బజారు పాలకవర్గానికి జరిగిన ఎన్నికలలో మొత్తం ఏడు స్థానాలను తెలుగుదేశం అభ్యర్థులే గెలుచుకున్నారు. మూడు పార్టీలకు చెందిన 14 మంది రంగంలో పోటీ పడ్డారు.

అధ్యక్షురాలు–చల్లా సత్తమ్మ, ఉపాధ్యక్షురాలు–పొట్ట మల్లమ్మ, మేనేజింగ్ డైరెక్టరు– పిడుపెంట సరోజ, డైరెక్టర్లు కూరాడుల నర్సమ్మ, రావమల్ల మల్లమ్మ, గంధమల్ల శాంతమ్మ, అనుములసత్తమ్మ.

హైదరాబాదు, జనవరి 28

లాలా గూడాలోని రైల్వే డిగ్రీ కాలేజి నిబ్బంది. విద్యార్థులు 22న రావర్ రెడ్ క్రాస్ సొసైటీ ఏర్పాటు చేసిన శిబిరంలో రక్తదానం చేశారు.

35 మంది విద్యార్థులు. ఉపాధ్యాయ. అసిస్ నిబ్బంది రక్తదానంలో పాల్గొ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పోలీసు డిపార్టుమెంటు

ప్రకటన

(1) డైరక్టర్, పోలీసు కంప్యూటరు సర్వీసెస్ కార్యాలయమునందు ఒక సెంట్ ఆపరేటర్ – కమ్ – వెరిఫయిర్ పోస్టును భర్తీచేయుటకుగాను అభ్యర్థుల నుండి క్రింద చూపబడిన నమూనాలో దరఖాస్తులు కోరడమైనది.

జీతపు స్కేలు : రూ. 475-15-640-20-760 స్పెషలు పే రూ. 15 ఈ పోస్టు "ఒ.సి" క్రిందికి వచ్చును.

(2) అభ్యర్థులు ఈ క్రింది అర్హతలు కలిగి ఉండవలెను.

1) ఇండియా దేశస్థుడై ఉండవలెను

2) ఎస్.ఎస్.సి. పాసై ఉండవలెను టైపు రైటింగ్ (ఇంగ్లీషు) లోయరు గ్రేడు పాసైన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

3) తెలుగు భాష చదవగలిగి, వ్రాయగలిగిన వారై ఉండవలెను.

4) 01-7-86నాటికి 18 సం.లు పూర్తి అయినవారు మరియు 28సం.లు పైబడని వారు మాత్రమే అర్హులు. (బి.సి.,.యస్.సి.,యస్.టి, లేక ఎబ్రాజినల్ పైర్పు విషయంలో పై వయోపరిమితి (5) సం.లు సడలింపబడును.)

3) ఈ ప్రకటన వెలువడిన తేదీనుండి (15) రోజుల లోపుల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరింపబడును.

నమూనా దరఖాస్తు

1) అభ్యర్థుని పూర్తి పేరు 2) తండ్రి పేరు 3) పర్మనెంటు అడ్రసు, 4) కులము (గణాంక వివరముల కొరకై) 5) విద్యార్హతలు (సర్టిఫికేటు కాపీని జతపర్చవలెను.) 6) సాంకేతిక అర్హతలు (సర్టిఫికేట్లు కాపీలను జతపరచవలెను) 7) పుట్టిన తేది మరియు ప్రస్తుత వయసు (పుట్టిన తేదిగల సర్టిఫికేటురాదిని జతపర్చవలెను) 8. వివాహితులు / అవివాహితులు : 9. ఉత్తర ప్రత్యుత్తరముల కొరకు చిరునామా 10. ఉపాధి కల్పనా కేంద్రములో నమోదు చేసిన సంఖ్య : 11. జతపరచిన సర్టిఫికెట్ల వివరములు :

పైన పేర్కొనబడిన వివరములు అన్నియు నాకు తెలుసున్నంతవరకు నిజమయినవి అని నేను ధృవపరచుచున్నాను.

అభ్యర్థుని సంతకము.

ఓ. భాస్కరరెడ్డి.
డైరెక్టరు,
పోలీసు కంప్యూటర్ సర్వీసెస్,
హైదరాబాదు.

DIPR/334/Adl/C2/86

భూసేకరణల చట్టములోని 4(1) ముసాయిదా నోటిఫికేషన్

ఈ దిగువ షెడ్యూల్లలో చెప్పబడిన భూమి అనంతపురము జిల్లా ఉరవకొండ మండలము, బింబగల్లు గ్రామములో పుష్కలం పంటి ప్రవ లో వ యో గ కార్యక్రమములకు అనగా హరిజనులకు యిండ్ల స్థలములనిమిత్తమై భూములుగా వున్నందున 1923 భూసేకరణం పకరణ చట్టము క్రింద పరిరింపబడ్డ 1894 భూసేకరణ 1 సెక్షను 4(1) ప్రకారము పబంధితులందరికి నోటీసు ఇవ్వబడినది మరియు ఆంధ్రప్రదేశ్ గవర్నరు యిందునిమిత్తమై ఉరవకొండ మండల రెవిన్యూ అధికారి ఆయనసమ్మందిని పనివారిని పదరు చట్టం సెక్షను 4:2 లో చెప్పబడ్డ అధికారులను వినియోగించుకోవలసినదిగా ఆదేశించారు.

ఈ కేసుయొక్క ఆవశ్యకతను గుర్తించుతూ ఆంధ్రప్రదేశ్ గవర్నరు సదరు చట్టము సెక్షనులోని ఉపసెక్షను (4) క్రింద షెడ్యూల్లలో నిర్దేశింపబడిన. వ్యభాగావున్న (బండరు) 17 లేదా సేద్యపు భూముల సేకరణకు చట్టము (5) లోని అంశాలు వర్తింపబడవని నిర్దేశించారు.

షెడ్యూలు

జిల్లా : అనంతపురము గ్రామము : బింబగల్లు మండలము : ఉరవకొండ

భూమి వివరణ పల్లపుభూమిలేక మెట్టభూమిఇనాము లేక పోరాంబోకు సీరియల్ నం.,లేక పయ్‌మాష్ నెం.	పట్టా నెం. తుత్తదాడుడి పట్టాదారు పేరు	సేకరింపవలసిన స్థలము సమారుగా	సాగుభూమి లేక బంజరు
స.నెం 114/ఎ/2ఎ పర్కాడుఖుష్కి	కా. సంజీవరావు	0-52	బంజరు

(సం) అశోక్‌కుమార్ టిగిడి,
జిల్లా కలెక్టరు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక తప్పక చదవండి

భూసేకరణ చట్టములోని సెక్షన్ 6 ముసాయిదా డిక్లరేషన్

భూసేకరణం చట్టము సెక్షను 6 క్రింద ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఈ విధంగా తెలియజేస్తున్న దిగువ చెప్పబడిన నె. 30 114ఎ/2ఎ 0.52 విస్తీర్ణముగల భూమి ప్రజోపయోగ కార్యాలకు అనగా హరిజన ఇండ్లస్థలములకు భూములుగా వున్నవి మరియు ఆదేశట్టము సెక్షను 3.7 ం క్రింద నియామకము జరిగింది. ఆయన పదరు చట్టము క్రింద కలెక్టరు విధులను నిర్వహిస్తూ ఆదేశట్టము సెక్షను 17 లోని ఉపసెక్షను 1 క్రింద పదరు భూమి సేకరణకు అధికారము చేపట్టవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నర్‌చే ఆదేశితులైనారు మరియు చట్టములోని సెక్షను (9)1 వ ప్రకారము ఈ నోటీసు ప్రకటించబడిన 15 రోజుల తదుపరి పదరు భూమి స్వాధీనపరచుకోవలసినదిగా ఆంధ్రప్రదేశ్ గవర్నరు ఆదేశిస్తున్నారు పదరు భూమికి సంబంధించిన ప్లాను ఉరవకొండ మండల రెవిన్యూ అధికారి వారి కార్యాలయములోవున్నది. ఆఫీసువేళలలో ఏప్పుడైనాసరే తనిఖీ చేసుకొనవచ్చును.

షెడ్యూలు

జిల్లా : అనంతపురము గ్రామము : బింబగల్లు మండలం : ఉరవకొండ

భూసేకరణపల్లపు భూమి లేక మెట్టా భూమి ఇనాం లేక పోరాంబోకు సీరియల్ నెం. లేక పయ్‌మాష్ నెం.	పట్టా నంబరు పట్టాదారుని పేరు	తుత్తదాడుని పేరు	సేకరింత స్థలమునకు సుమారుగా	సాగుభూమి లేక బంజరు
114 ఎ/2ఎ పర్కాడుఖుష్కి	కా. సంజీవరావు		0-52	బంజరు

[సం] అశోక్‌కుమార్ టిగిడి,
జిల్లా కలెక్టర్

పవ పనితా పక్ష పత్రిక కలువ బాల తప్పక చదవండి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రభుత్వ టి. బి. శానటోరియం, అనంతగిరి, వికారాబాద్ రంగారెడ్డిజిల్లా

సూపరింటెండెంట్ వారి కార్యాలయం.

R. C. No. 47/E2/86 తేది. 9-1-86

తొలగింపు ఉత్తర్వులు

విషయం :– ఎస్టాబ్లిష్మెంట్ : నాన్ మెడికల్ సర్వీసెస్– దీర్ఘకాల రెమువులోవున్న శ్రీ మహ్మద్‌ఖాన్, ఎలక్ట్రీషియన్ గవర్నమెంట్ టి.బి. శానటోరియం అనంతగిరి, వికారాబాద్ వారిని ఉద్యోగం నుండి తొలగించే ఉత్తర్వుల జారీ గురించి

శ్రీ మహ్మద్‌ఖాన్ ఎలక్ట్రీషియన్ 7-7-1984 నుండి విధులను గైరు హాజరగుచున్నందువల్ల అతని సేవలు అత్యవసరమైనందున విధులకు హాజరు కావలసిందిగా పిలువబడింది. అయితే ఆయన విధులకు హాజరు కాలేదు. అధికార పూర్వకంగా సమాచారంను పంపగా తపాలా అధికారులు ఇంటి నంబరు నందు అతడు లేదని తెలియజేస్తు తపాలా అధికారులు అందజేయకుండా త్రిప్పి పంపినారు. నియాసత్ వార్తాపత్రికనందు తేదీ 28-6-85 మరియు దక్కన్ క్రానికల్ పత్రికనందు 29-6-85 నాడును నోటీసులు ప్రకటించబడినవి, కాని అతడు అతనికి యివ్వబడిన గడువులోగా విధులకు హాజరు కాలేదు. అయితే అమకోని విధంగా 17-9-85నాడు అతడు విధులకు హాజరైనాడు. అతనిని పనిలోనికి తీసికొనలేదు. అప్పటినుండి హాస్పిటల్లో కనిపించడం లేదు. అంతే కాకుండా రెమువును పొడిగించమనే దరఖాస్తు కూడా యీ కార్యాలయానికి పంపలేదు.

అందువల్ల 30-12-85నాడు ఉ. 11-30 గం.లకు యీ క్రింది పంతకలదాదుని సమక్షంలో తప్పనిసరిగా సంజాయిషీని యివ్వవలసినదిగా మరొక సారి చిట్టచివరి అవకాశం యిస్తూ ఆ విధంగా చేయని పక్షంలో యిదివరకే విధించిన ఉద్యోగం నుండి తొలగించే ఉత్తర్వులు జారీ చేయబడునవియు, అటు పిమ్మట సంప్రదింపులు సరిశీలింపబడ మరియు తెలుపడమైనది.

ఈ విషయంలో అతడు మౌనం వహించినందువల్ల అతనికి తన వుద్యోగం మీద ఆసక్తిలేదనియు, అతడు బుద్ధిపూర్వకంగా గైరుహాజరులో వున్నట్లు తెలుస్తున్నది.

అందువల్ల 7-7-1984 నుండి అనగా అతడు గైరు హాజరైన తేదీనుండి అతనిని ఉద్యోగం నుండి తొలగింపడమైనది.

సూపరింటెండెంట్

DIPR No. 281/Ad 1/C2/86

సెట్‌కూర్ కాంప్లెక్స్ ప్రారంభం

కర్నూలు, జనవరి 28 :
నీటి పారుదల శాఖమంత్రి శ్రీ కె.యి. కృష్ణమూర్తి కర్నూలులో సెట్‌కూర్ అదో వడ్డీ షాపు రూ. 3 లక్షలతో ఏర్పాటుచేసిన వివిధ ట్రేడ్ యూనిట్లకు చెందిన భవన సముదాయానికి ప్రారంభోత్సవం చేశాడు. సెట్‌కూర్ ఆధ్వర్యంలో శిక్షణపొందిన అభ్యర్థులు ప్రభుత్వోద్యోగాలకోసం ఎదురు చూడకుండా స్వయం ఉపాధి పథకాలు చేపట్టాలని మంత్రి ఉద్బోధించాడు. త్వరలోనే సెట్ కూర్ పథకాలను గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరిస్తామని ఆయనఅన్నాడు. సంద్యాలలో త్వరలోనే ఒక బ్రాంచి ప్రారంభమవుతుందని కూడా మంత్రి తెలిపాడు.

కర్నూలు జిల్లా కలెక్టరు అధ్యక్షత వహిస్తూ సెట్‌కూర్ ఆధ్వర్యంలో రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ పరిశ్రమల అభివృద్ధి సంస్థ సౌజన్యంతో రూ. 3 లక్షల వ్యయంతో టి. వి. అసెంబ్లింగ్ యూనిట్ ప్రారంభమవుతుందని అన్నాడు. ఈ యూనిటులో ప్రతి ఏటా 150 బ్లాక్ అండ్ వైట్ టెలివిజన్‌లు తయారవుతాయి. సెట్‌కూర్ సంస్థ 1980 లో ప్రారంభమైంది. ఇది ఇంతవరకు 800 మంది విద్యావంతులైన నిరుద్యోగులకు శిక్షణ యిచ్చింది. 220 మంది యువకులకు స్వయంఉపాధి పథకాలు చేపట్టే నిమిత్తం రూ. 11 లక్షలు మార్జిన్ మనిగా రూ. 53 లక్షలు సంస్థా గత ఆర్థిక సహాయంగా అందజేశాడు. ప్రస్తుతం సెట్‌కూర్ సంస్థ 16 ట్రేడ్‌లలో శిక్షణ ఇస్తున్నది.

లిబియాపై చర్యలకు రీగన్ సన్నాహాలు

వాషింగ్టన్, జనవరి 28 :
లిబియా నాయకుడు కల్నల్ గడాఫీపై తగు చర్యలను సి.ఐ.ఎ. రూపొందించడానికి ఎక్కువగా నిధులు ఖర్చు చేయాలని మరింతగా శ్రమించాలని అమెరికా అధ్యక్షుడు శ్రీ రీగన్ ఉత్తర్వు చేశాడు. లిబియాపై సమన్వయ రీతిలో సైనిక చర్య గురించి ఈజిప్టుతో చర్చించటానికి ఒక దూతను పంపాలని సూచించాడు. ఈ నెల 6, 7 తేదీలలో జరిగిన వైట్ హౌస్ సమావేశాలలో ఈ ఉత్తర్వులు జారీ అయినట్లు వాషింగ్టన్ పోస్ట్ వెల్లడించింది.

రెండు విమానవాహక నౌకలను లిబియా కోస్తాకు కొద్ది దూరంలో వున్న సిద్రా సింధుశాఖకు హెచ్చరికల యుద్ధంలో ఒక భాగంగా వైట్‌హౌస్ పంపింది. లిబియాపై ఆంక్ష విధింపు విషయంలో పాశ్చాత్యమిత్ర దేశాలు అమెరికాకు మద్దతు నివ్వడం లేదని వెలడవ్వడంతో శ్రీ రీగన్ ఈ చర్యలు తీసుకున్నాడు.

రోస్టర్ పద్ధతి అమలుకు గుజరాత్ ఉత్తర్వులు

గాంధీనగర్, జనవరి 28 :
కుల ప్రాతిపదికపై ప్రమోషన్లకు తెస్తామని కమిటీ చేసిన రోస్టర్ పద్ధతిలో కొన్ని సవరణలను అమలు చేయడానికి గుజరాత్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

నిర్ణీత కోటాకు ఒక శాతం కంటే ఎక్కువగా షెడ్యూలు కులాల వారు ప్రమోషన్లు పొందిన చోట్ల రోస్టర్ పద్ధతిని వాయిదా వేస్తారు.

రోస్టర్ పద్ధతి వ్యతిరేకులలో గత ఆగస్టు 14 న ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందం లోని కొన్ని అంశాలనుమార్చి 24, 1982 నుండి అమలులోనికివచ్చే విధంగా అమలు పరుస్తాడు.

రోస్టర్ పద్ధతి అమలు వలన నష్టపోయే వారికి నగదు పరిహారం, 'న్యాయపరమైన ప్రమోషన్ సౌకర్యాలుకల్పించబడతాయి.

అటవీశాఖ ద్వితీయ వార్షిక ఆటల పోటీలలో 50 మిటర్ల నడకలో ప్రథమ బహుమతి రిటైర్డ్ చీఫ్ కన్సర్వేటర్ రామ్‌దులాల్ రాయ్‌కి అందజేస్తున్న సభాపతి శ్రీ నారాయణరావు.

హంద్రీనదిపై వంతెన

కర్నూలు, జనవరి 28 :
హంద్రీనదిమీద కట్టనవంతెనను జిల్లా పరిషత్తుచైర్మన్ శ్రీ ఓ.వి. వనంతగుప్త ప్రారంభించాడు. ఈ వంతెనవల్ల పరిసరాలలోని పదిగ్రామాలనుంచి కర్నూలుకు రావడానికి దాదాపు 20 కిలో మీటర్ల దూరం తగ్గుతుంది.

ప్రభుత్వామోదంకోసం అడున్నర కోట్ల రూపాయలు ఖర్చయ్యే వివిధ పథకాల ప్రతిపాదనలనుపంపని శ్రీ వనంతగుప్త చెప్పాడు. తోలాపురంలో పారిశ్రామిక సౌకర్యాల మెరుగుదలకు సంబంధిత అధికారులు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని మాజీ ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కరరెడ్డి సూచించాడు. కాంగ్రెస్ ఎమ్మెల్యే శ్రీ రాంభూపాల్ చౌదరి అధ్యక్షత వహించాడు.

అంతరిక్షం అంచుల కోసం అద్భుతయాత్రలు

అంతరిక్షం అంచులు చూసేందుకు అధునిక మానవుడు జరుపుతున్న కృషి అనేక అద్భుతాలను ఆవిష్కరిస్తూ ఆశ్చర్యకరమయిన రీతిలో కొనసాగుతున్నది. సౌరగ్రహ వ్యవస్థ పరిహద్దులను కనుగొనాలనే ఆపాత్రయంలో ప్రస్తుతం నాలుగు అమెరికన్ వ్యోమ నౌకలు విశ్వాంతరాళంలో వింత లోకాలను దాటుకుంటూ అనంతం దిశగా పురోగమిస్తున్నాయి. చరిత్ర సృష్టిస్తున్న ఈ వ్యోమ నౌకలు- వాయేజర్-1. వాయేజర్-2, వయోనీర్-10, వయోనీర్ 11.

ఈ నాలుగు వ్యోమ నౌకలలో ఇప్పుడు భూమికి అన్నిటి కంటే ఎక్కువ దూరాన వున్నది వయోనీర్-10. ఇది 1972 మార్చిలో అంటే సుమారు 14 ఏళ్ళ క్రితం భూమిని విడిచిపెట్టి వెళ్ళింది. 1943లో బుడిదిని దాటి వెళ్ళిన వయోనీర్ 10 సుమారు ఒక ఏడాది క్రితం మిగతా గ్రహాలన్నిటినీ దాటి వెళ్ళే బహత్తర కార్యక్రమాన్ని పూర్తిచేసింది. మనిషికి తెలిసిన అన్ని గ్రహాలను దాటి వెళ్ళిన మానవ నిర్మిత రోదసీ నౌక ఇప్పటికి ఇది ఒక్కటే "వయోనీర్-10" ఇప్పుడు భూమికి సుమారు 600 కోట్ల కిలోమీటర్ల దూరాన వున్నది.

ఇలా వుండగా మరొక అమెరికన్ అంతరిక్షనౌక వాయేజర్-2 యిప్పుడు వరుణ గ్రహానికి (యురేనస్‌కు) అత్యంత సమీపం లోకి వెళ్ళింది. యురేనస్‌కు అతి సమీపానికి వెళ్ళిన మొట్టమొదటి వ్యోమ నౌకగా వాయేజర్-2 ఉజ్వల చరిత్ర సృష్టిస్తున్నది. శనిగ్రహానికి 20 చందమామలు, బుధునికి 16 చందమామలు వుండగా యురేనస్‌కు 12 చందమామలు వున్నట్టు ఇప్పటికి కనుగొన్నాడు. యురేనస్‌కు మొత్తం 30 చందమామలు వుండవచ్చునని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు.

ఇప్పుడు భూమికి 300 కోట్ల కిలోమీటర్ల దూరంలో వున్న "వాయేజరు-2" వ్యోమ నౌక యురేనస్ వాతావరణానికి సంబంధించి మొట్టమొదటి సారిగా స్పష్టమయిన చిత్రాలను అంద చేసింది. వాయేజరు ప్రోగ్రాం మేనేజరు ఎల్ల్ హెంటియా వాషింగ్టన్‌లో తెలియ చేశాడు.

వరుణ గ్రహాన్ని దాటి వెళ్ళిన తర్వాత "వాయేజరు 2" తన గ్రహ సంబంధిత కార్యక్రమంలో చివరి గ్రహంగా "నెప్ట్యూన్"ను 1989 ఆగస్టు 25న చేరుకొంటుంది. నెప్ట్యూన్‌ను తిలకించిన తర్వాత ఈ వ్యోమనౌక తన నిర్విరామ యాత్రలో మరొక అద్భుత ఘట్టాన్ని ప్రారంభిస్తుంది. నెప్ట్యూన్ దాటి వెళ్ళిన తర్వాత యిది సౌరగ్రహ వ్యవస్థ "పరిహద్దులు" తెలుసు కునేందుకు అనంతం దిశగా పురోగమిస్తోంది.

"మన సౌరగ్రహ వ్యవస్థకు అంచు ఎక్కడ వున్నదోమనకు తెలియదు." అని హెంటోనియా అన్నాడు. అయితే "ఇప్పటికి నిర్ధాంతీకరించిన ప్రకారం మన సౌరగ్రహ వ్యవస్థ ఒక వాన చుక్కలా కదులు తున్నది.. ఈ వ్యవస్థ మొత్తం బుడగలాంటి దానిలో ఇమిడి వుంది. ఈ "వాన చుక్క" లోపల సౌరవాయువుల శక్తి బయటకు వొచ్చుకు వస్తూ "బుడగ పై పొర"ను నెట్టివేస్తున్నది. కాగా ఈబుడగపొర"ను వెలుపలి నుంచి ఇతర నక్షత్రాల శక్తులు లోనికి నెట్టి వేస్తున్నాయి. యిది ఎక్కడో ఒకచోట క్రమం తప్పి "హెలియోపాజ్" (దిక్సంచిసూచి) వచ్చితీరాలి. ఈ హెలియోపాజ్"ను దాటడ మంటే సౌరగ్రహ వ్యవస్థను దాటినట్టే లెక్క. మనం హెలియోపాజ్‌ను ఇంకా దాటలేదు." అని హెంటోయా వివరించారు.

ఒక సారి గనుక సౌరగ్రహ వ్యవస్థను దాటడమంటూ జరిగితే "నిర్వహణలోనిమానవ రహిత వ్యోమ నౌకలు ఇపుడు "మృత్యు నక్షత్రం" (డెత్ స్టారు)గా పేర్కొంటున్న దాని ఉనికికి సంబంధించిన సాక్ష్యధారాలను కనుగొన గలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశాడు. సుమారు ఆదున్నర కోట్ల సంవత్సరాల క్రితం ఈ "మృత్యు నక్షత్రం" వల్ల సరీసృపాలు అంతరించి పోయాయని కొందరు శాస్త్రవేత్తలు సిద్ధాంతీకరిస్తున్నారు. ఈ సిద్ధాంత ప్రకారంసూర్యునికి దాని చుట్టూ రెండుకోట్ల 60 లక్షల సంవత్సరాల కొక సారి అందాకార కక్ష్యలో పరిభ్రమించే "చిన్న సహచర నక్షత్రం" వున్నదని. యిది సూర్యుడికి దగ్గరగా వెళ్ళినప్పుడు సౌరగ్రహవ్యవస్థ వెలుపల వుండే ఊళి మేఘాన్ని (పూర్ క్లౌడ్)చిన్నాభిన్నం చేస్తుందని. దీనివల్ల సౌరగ్రహ వ్యవస్థలోకి తోకచుక్కలు శరపరంపరగా ప్రవేశిస్తాయని చెబుతారు. ఈ విధంగా తోక చుక్కలు, బగోళ వస్తువులు సౌర గ్రహ వ్యవస్థలోకి శరపరంపరగా దూసుకు వచ్చి భూమిని ఢీకొనడంతోభూమిపైన గంధరీస్వపాలు (డినోశారు) అంతరించాయనికొందరు శాస్త్రవేత్తలు అభిప్రాయ పడుతున్నారు.

కొత్త కార్యవర్గం

రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ షాద్‌నగర్ డిపో ఉద్యోగుల సంఘానికి ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షుడు - బి. గోవర్ధన్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు - ఎం, ఎ. సలీమ్. కార్యదర్శి - బి. ఎస్. ప్రకాశ్. కోశాధికారి - ఎం.వి. మూర్తి.

* * *

షాద్‌నగర్ అటవీశాఖ వాచ్ మన్ల సంఘానికి జరిగిన ఎన్నికలలో అధ్యక్షుడుగా గొల్ల కిష్టయ్య, ఉపాధ్యక్షుడుగా బి. హనుమంతు, కార్యదర్శిగా నర్సింలు కోశాధికారిగా సత్యనారాయణ. సలహాదారుగా షుకూర్ ఎన్నికయ్యారు.

* * *

ఆళ్ళగడ్డ ఆసీసర్ల క్లబ్బు కార్య వర్గానికి ఎన్నికలు జరిగాయి.

అధ్యక్షుడు-పి. రామిరెడ్డి, ఉపాధ్యక్షుడు-ఎల్. వెంకటరెడ్డి. కార్యదర్శి-ఎస్. కాశిరెడ్డి. కోశాధికారి - బి. పుల్లయ్య, కార్యవర్గ సభ్యులు- ఆర్. రాజశేఖరరెడ్డి, ఎం.పి. నాగిరెడ్డి. డా. రామచంద్రారెడ్డి, దేవనరసింహులు, బి. పాపారాయుడు.



యువకుని ఆత్మహత్య

శింగనమల, జనవరి 28 :
శింగనమల పోలీస్‌స్టేషన్ పరిధి పెరవలి సమీపాన క్రిమిసంహారక మందు తాగి చనిపోయిన 20 ఏళ్ళ యువకుని శవం కనిపించింది. శవం దొరికాక కాలర్‌భాగంలో కమల్ టైలర్స్, పెద్దపప్పు దప్పు కేసు దర్యాప్తు చేస్తున్నాడు. (కం)

పత్తికి మద్దతు ధర చెల్లించాలని వినతి

హైదరాబాదు, జనవరి 28:
పత్తికి క్వింటాలుకు రూ. 555 లు మద్దతు ధర చెల్లించవలసి యుండగా, సగటున 500 మాత్రమే చెల్లించి, భారత పత్తిసంస్థ ఆంధ్రా రైతుల నుంచి కొనుగోలు చేస్తున్నదని యీ తక్కువ ధర వలన సగటున ఎకరానికి రెండు వేల రూపాయల వరకు రైతులు నష్టపోతున్నారని, కాటన్ ఎడ్వయిజరీ బోర్డు సభ్యులు శ్రీ జంపని వెంకటరాయుడు, తెలుగుదేశం పార్లమెంటరీ నాయకుడు ఉపేంద్రకు సమర్పించిన వినతిపత్రంలో తెలియచేశాడు.

ఈ సంవత్సరం పత్తి ఉత్పత్తి పడిపోయినా, పెరగవలసిన ధరలు పడిపోయాయని ఆయన తెలిపాడు.

శివశంకర్‌కు రజక సంఘం అభినందన

కేంద్ర వాణిజ్యమంత్రిగా పదవీబాధ్యతలు స్వీకరించిన శ్రీ పి. శివశంకర్‌ను ఆం. ప్ర. రజక అభివృద్ధి సంస్థ అభినందించాడు.

ఐదుగురవర్గాల అభ్యున్నతికి కృషి చేస్తారని ఆశిస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశాడు.

ప్ర ము ఖ న్యాయవాది, పరిపాలనా దక్షులయిన శివశంకర్‌ను కేంద్ర మంత్రి వర్గంలో చేర్చినందుకు ప్రధాని రాజీవ్ గాంధికి కృతజ్ఞతలు తెలియజేశాడు.

హత్యకేసు నిందితుల అరెస్టు

వరంగల్, జనవరి 28
దంతాలపల్లి గ్రామస్తుడు పి.ఉప్పలరెడ్డి హత్యకేసు సందర్భంగా తొమ్మిదు పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు. వారినుంచి ఆయుధాలను స్వాధీనం చేసుకుని రిమాండుకు పంపాడు.

కరువు పనులకు రు. 98లక్షలు

అనంతపురం, జనవరి 28 :
జిల్లా ప్రజాపరిషద్ సమావేశంలో రెండుకోట్ల మూడులక్షల రూపాయలు ఖర్చయ్యే వివిధ పథకాలను ఆమోదించాడు. ఈ మొత్తంలో కరువు సహాయక పనులకు ఉద్దేశించిన రు. 98 లక్షలను కూడా చేర్చారు. మంత్రి శ్రీఎస్. రామచంద్రారెడ్డి సమావేశానికి అధ్యక్షత వహించాడు. జిల్లా ప్రజా ప్రతినిధులు హాజరయ్యారు. కలెక్టరు వివిధ పథకాల అమలును సమీక్షించాడు.

తర్వాతమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి డి.ఆర్.డిపి సముదాయంలో నిర్మించిన మూడుగదుల అతిథిగృహాన్ని ప్రారంభించాడు. దీని నిర్మాణానికి రెండు లక్షల 50 వేలు ఖర్చయ్యాయి.

ధోబీఘాట్

అరుణోదయ కాలనీలో నాలుగున్నర లక్షల ఖర్చుతో మునిసిపాలిటీ ధోబీఘాట్ నిర్మించింది. ధోబీఘాట్‌లో 28 సింళ్ళు తొట్లున్నాయి. ఏకకాలంలో 112 మంది రజకులు గుడ్డలు పుటుకడానికి వీలయిన ఈ ఘాట్ పిస్తీర్ణం బడెకరాల 36 సెంట్లు, ఒక పంపునెట్టుఏర్పాటుచేశాడు. పని చేసేసమయంలో రజకుల పిల్లలు, కుటుంబాలకోసం వల్లరు ఏర్పాటుచేశాడు.

పంపునెట్టు నుంచి రోజుకు లక్ష 25 గ్యాలన్ల నీరు విడుదలవుతుంది. ఈ నీరు తాగడానికి కూడా ఉపయోగకారంగావుంది. మిగులు నీరును పట్టణానికి మంచి నీరు సరఫరా చేసే రక్షిత నీటి సరఫరా పథకానికి మళ్ళిస్తాడు.

శిశుమందిరం

అనంతపురం శిశుమందిరంలో ఏడు నుంచి పదేళ్ళలోపు 60 మంది బాలికలను చేర్చుకుంటాడు.

జాతీయ బాలలవిధిసమర్పిసదనంతో రాష్ట్ర మహిళాసహకార అర్థికసంస్థ వారు ఈ శిశుమందిరాన్ని నిర్మించాడు. (ని)

హైద్రాబాద్ బజార్

కొత్త డిజైన్ ఆభరణాలు
22 క్యారెట్ బంగారం
SURAJBHAN & CO. ఫోన్: 522714
అమ్మకం మరియు కొనుగోలు
గుల్జార్ హౌజ్, హైదరాబాద్
GANESH & CO.
ఆబిడ్స్, హైదరాబాద్-ఫోన్: 32861
గుల్జార్ హౌజ్
ఫోన్: 521587.

ECtv
Authorised Dealers
SWASTIK
Commercial Corpn
R.P. Road, Secunderabad.
Ph: Offi-75974
Resi-821058
నేడే మీ కలర్ టివి ని బుక్ చేసుకోండి స్పెక్ట్రా, సుప్రీమ్/ సూపర్. 2/3 నెలల్లో డెలివరీ తీసుకోండి.

సారా డిపో యాజమాన్యం దౌర్జన్యాలపై విమర్శ

మార్కాపేట, జనవరి 28 :
సారాడిపో యజమానులు దౌర్జన్యాలను ఎక్సయిజు అధికారులు అవినీతిని అంత మొందించడానికి ప్రభుత్వం తగినచర్యలు తీసుకోవాలని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ వెదిరెడ్డిరాజా ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు.

కేసారం గ్రామం గిరిజన రైతు లచు వతిని సారా డిపో యజమానులు బందించి బావ బాదారని శ్రీ రాజా ఆరోపించాడు. దొంగ లైసెన్సు బోర్డులుపెట్టి కల్తీ సారాను అమ్ముతున్నారని విమర్శించాడు. నాటు సారా తయారుచేస్తున్నారనే ఆరోపణతో డిపోయజమానులు వారి కిరాయి జవానులు లంబాడీ తండాలమీద దాడులు జరిపి అమాయకులనుంచి జుర్మానాలు వసూలు చేయడం దాడుణమన్నాడు.

ఎక్సయిజు అధికారులు సారాడిపో యజమానుల నుంచి నెలవారీ మామూళ్ళు పుచ్చుకుంటూ అక్రమంగా నడుపుతున్న సారాషాపులు, బార్లు గురించి పట్టించుకోవడం లేదని దేశం నాయకుడు ఆరోపించాడు.

లైసెన్సులేకుండా మందులు అమ్మినందుకు శిక్షలు

హైదరాబాద్, జనవరి 28 :
నికింద్రాబాదు తిరుమలగిరిలోని లంకని మాశాపుడ్ గ్రెయిన్స్ కిరాణా దుకాణ భాగస్థులైన కైలాష్‌చంద్ అగర్వాల్, రాజేంద్ర ప్రసాద్‌లు లైసెన్సు లేకుండా మందులు అమ్మినందుకు ఒక్కొక్కరికి రు. 200 జరిమానా, కోర్టు ముగిసేవరకు సాధారణ జైలు శిక్షను నికింద్రాబాదు 11వ మెట్రోపాలిటన్ మేజిస్ట్రీటు విధించాడు.

వాసవీనగర్‌లోని బాలాజీ స్టోర్సు యజమాని మాలిక్‌వర్మకు, మహావీర్ కిరాణా స్టోర్సు యజమాని యోగేష్‌కు ఇదేనేరంపై తలా 300 రూ॥లు జరిమానా, కోర్టు ముగిసేవరకు జైలుశిక్ష విధించాడు.

విజయనగరంజిల్లా దొనంగి గ్రామంలో అరిశెట్టి వెంకటరావు, అరిశెట్టి బంగారు అనే కిరాణావర్తకులు లైసెన్సు లేకుండా మందులు అమ్మినందుకు ఒక్కొక్కరికి రు. 1000 లు జరిమానా, 3 నెలల జైలు శిక్షను శృంగవరపుకోట జ్యూడిషియల్ మొదటి తరగతి మెజిస్ట్రీటు విధించాడు.

లంచగొండుల పట్టివేత

హైదరాబాదు, జనవరి 28 :
నెల్లూరుజిల్లా, ఇందుకూరుపేట సబ్-రిజిస్ట్రారు ఆఫీసులో జూనియరు అసిస్టేంటు కుమారి ఎ.సి. భారతి,అపెండరు మాలకొండయ్యలు, ఒక వ్యక్తి నుండి లాంచులోనుకు సంబంధించిన కాగితాలు విడుదలచేయడానికి లంచం తీసుకుంటుండగా ఎ.సి.బి. అధికారులు పట్టుకున్నారు.

తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్రసంఘ కార్యవర్గం

హైదరాబాద్, జనవరి 28 :
తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగులు ఇటీవల నగరంలో సమావేశమై తమ సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు సరైన నాయకత్వం లేని లోటుభర్తీ చేసుకునేందుకు తెలంగాణా నాల్గవ తరగతి ఉద్యోగుల కేంద్రసంఘానికి కొత్త కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అధ్యక్షుడు: శ్రీ హీరాలాల్, ఉపాధ్యక్షులు: శ్రీయుతులు జోజఫ్, మహమ్మద్ హుసేన్, యం. బాలేశ్వర్ డి. చంద్రయ్య, ఆర్. నర్సయ్య. ప్రధాన కార్యదర్శి శ్రీ మహమ్మద్ షబ్బీర్‌వలి, కార్యదర్శి శ్రీ టి. యాదగిరి, కోశాధికారి శ్రీ బి. పద్మయ్య.

విచక్షణారహితంగా కాల్పులు జరిపిన సైనికుని అరెస్టు

కొలంబో, జనవరి 28
ఉన్మాదంతో 8మంది పౌరులనుచంపి మరో నలుగురిని గాయపరిచిన ఒక సైనికుడిని అరెస్టు చేసినట్లు అధికారవర్గాలు వెల్లడించాయి.

తమిళ ఈలం విమోచన సంస్థకుచెందిన కొందరు కార్యకర్తలు గత శనివారం ఉత్తర కిరినోచిలోని ఒక పోలీసుస్టేషన్ మీద ఒక సయినిక శిబిరంమీది దాడి చేసారు.

అయితే భద్రతాదళాలు కూడా తిరుగు కాల్పులు జరిపాయి. తర్వాత దాడిచేసిన వారికోసం గాలిస్తున్న సయినికులకు రైల్వే స్టేషన్ వద్ద ఒకగుంపుకనిపించింది. అంతే ఆ గుంపు ఎవరయినదీ తెలుసుకోకుండా ఒక సైనికుడువిచక్షణారహితంగా కాల్పులు జరపడంలో 8 మంది మరణించారు.

పంతుల్ల కొరత

షాద్‌నగర్, జనవరి 28 :
బాలానగరం ఉడిత్యాల గ్రామం ప్రాథమిక పాఠశాలలో ఐదుగురు ఉపాధ్యాయులకుగాను యిద్దరేవున్నారు. వీరన్నప్పటికీ పాఠశాలలో యిద్దరికి ఐదులు ఒక్కటే పనిచేస్తున్నారు. వీడియో ఉపాధ్యాయులను నియమించడం లేదని గ్రామ పంచాయతీ సభ్యుడు శ్రీ శివకుమార్ ఆందోళన వ్యక్తం చేశాడు. (కం)

నాటక పోటీలు

కర్నూలు, జనవరి 28 :
రాయలసీమ నాటక పోటీలు మే ఏడో తేదీనుంచి యిక్కడ ప్రారంభమవుతాయని నేడు అధికారికంగా ప్రకటించాడు.



కేంద్ర సమాచార, ప్రసారశాఖల మంత్రి శ్రీ వి. ఎన్. గాడ్గిల్ శుక్రవారం సాయంత్రం ఫిలిం డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌కు చెందిన "తెలుగు ఫిలిం మార్కెట్" సందర్శించినప్పటి దృశ్యం.

రుణాలపై రిజిస్ట్రేషన్ ఫీజు రద్దుకు వినతి

బాంకు రుణాలు, తనఖాలమీద ప్రభుత్వం వసూలుచేసే రిజిస్ట్రేషన్ ఫీజు, స్టాంపు డ్యూటీ రద్దు చేయాలని నల్లగొండజిల్లా ఎస్. డి. పి. ఐ. కార్యదర్శి శ్రీ కట్టా వెంకటరెడ్డి ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాడు. ఇతర రాష్ట్రాలలో ఈ రకం ఫీజు డ్యూటీలు విధింపు లేదన్నాడు.

ఆంధ్రప్రదేశ్ వ్యావసాయక రాష్ట్రమైన రాష్ట్ర ప్రభుత్వం రైతుల అభివృద్ధికి తగిన చర్యలు తీసుకోవడంలేదని శ్రీ వెంకటరెడ్డి ఆరోపించాడు. తెలుగు దేశం పార్టి అధికారంలోకి వచ్చాక రైతుల పరిస్థితి మరింత దిగజారిందన్నాడు. (కం)

6,7 తరగతులలో హిందీబోధనకు వినతి

హైదరాబాదు, జనవరి 28
దక్షిణ భారత హిందీ ప్రచార సభ ప్రతినిధులు కేంద్ర మంత్రి శ్రీ పి. వి. నరసింహారావును కలిసి, 6,7 తరగతులలో హిందీ విద్య బోధనను తొంగిస్తూ ఆం.ప్ర. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వును ఉపసంహరించుకోవడానికి కేంద్రం వత్తిడి తేవాలని విజ్ఞప్తి చేశాడు.

శ్రీ నరసింహారావు యిది వరకే అలాంటి దరఖాస్తులు చాలా అందాయనీ విషయాన్ని ఆలోచించ గలమని చెప్పాడు.

నేతాజి జయంతి

హైదరాబాద్, జనవరి 28 :
నేతాజి బాలసంఘం ఆధ్వర్యంలో నగరంలోని దిల్‌సుఖ్‌నగర్, రంగారెడ్డిజిల్లా నాగోల్, వ. గోజిల్లా పోరూరులలో నేతాజి సుభాష్ చంద్రబోస్ 89 వ జయంతి ఉత్సవాలు జరిగాయి.

హైదరాబాద్‌లో "నేతాజీ చరిత్ర ప్రత్యేక సంచికను భగవాన్‌సింగ్ అనుచరులు శ్రీ రాజ్యంసిన్హా ఆవిష్కరించాడు.

డ్రా లేదు! పోటీ లేదు!
GREAT FANS Khaitan GREAT GIFTS
ప్రతి* ఖేతాన్ ఫాన్‌తో ఓ బహుమతి
త్వరపడండి! పరిమిత అవకాశమే!
* అవకాశం సీలింగ్, పోర్టబుల్ మరియు ప్రెష్ ఎయిర్ ఫానులకు మాత్రమే
ఖేతాన్
ఫాన్‌లలో ప్రథమ నామధేయం
అథరైజ్‌డ్ డీలర్లు:
బిజిలీ హౌస్ ఆఫ్ ఎలక్ట్రానిక్స్, సూపర్ బజార్ ఎదురుగా, స్టేషన్‌రోడ్, హైదరాబాదు. ఫోన్: 43014.
స్వస్తిక్ కమర్షియల్ కంపెనీ, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్, ఫోన్: 75974.
రాజధాని ఎలెక్ట్రానిక్స్, నాంపల్లి రైల్వే స్టేషన్ రోడ్, హైదరాబాద్. ఫోన్: 44898.
గాయత్రి ఎలెక్ట్రానిక్స్, ఎం.సి.హెచ్. కమర్షియల్ కాంప్లెక్స్, హైదరాబాదు. ఫోన్: 70217. పి. పి.

సాంఘిక సంక్షేమ శాఖ, అనంతపురము

ఉపసంచాలకుల వారి కార్యాలయము

ఆర్.సి.ఎస్ 1/406/85 తేది: 16-1-86

నోటిఫికేషన్

అనంతపురము జిల్లా యందు సాంఘిక సంక్షేమ శాఖ, అనంతపురము వారి అధ్వర్యమున నడుపబడుచున్న రెసిడెన్షియల్ పాఠశాలల యందు మరియు యాచక బాలికల వసతి గృహముల యందు స్టాఫ్ నర్సుల నియామకమునకు ఈ క్రింద కనపరచిన అర్హతలు గల అనంతపురము జిల్లా అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

వ. నెం.	ఉద్యోగం పేరు	ఖాళీలు స్త్రీలు	ఏ కులము నకు రిజర్వు చేయబడినది	వేతనము రూ.	అర్హతలు
1	2	3	4	5	6
1.	స్టాఫ నర్సు (రెసిడెన్షియల్ పాఠశాలలు)	3	ఓ.సి. - 2 ఎస్.సి - 1	550-900	ప్రభుత్వముచే గుర్తింపు పొందిన పై వైద్యశాలయందు 3 సం॥ల నర్సు ట్రైనింగు మరియు 6 నెలల మిడ్ వైఫరీ ట్రైనింగ్ పొంది వాటి సర్టిఫికెట్లను కలిగియుండవలయును.
2.	స్టాఫ నర్సు (యాచకుల బాలికల వసతి గృహము	1	బి.సి(ఎ)-1	-డిటో-	
	మొత్తము	4	4		

పై ఉద్యోగములకు అర్హై చేయువారు వారి ఎదుటగా ఉదహరించిన కులము మరియు విద్యార్హతలను పొంది ప్రభుత్వ నిబంధనల మేరకు వయోపరిమితి కలిగియుండవలెను. అంతకు తక్కువ విద్యార్హతలున్న అర్జీలు పరిశీలింపబడవు.

దరఖాస్తును ఈ క్రింది నమూనా యందు తెల్ల కాగితము నందు వ్రాసింది అన్ని సర్టిఫికెట్ల నకళ్ళు జతపరచి 31-1-86వ తేదీ సాయంత్రం 5 గంటల లోపల ఉపసంచాలకుల వారి కార్యాలయము సాంఘిక సంక్షేమ శాఖ అనంతపురము వారికి చేరులాగున పంపుకొనవలెను. నిర్ణీత తారీఖు తర్వాత వచ్చు దరఖాస్తులు స్వీకరించబడవు.

దరఖాస్తు నమూనా

1) అభ్యర్థి పేరు 2) చిరునామా 3) కులము షె.తె/షె.జ/వె.త/ యితరులు 4) ఎంప్లాయిమెంటు రిజస్ట్రేషను నంబరు 5) జనన తేది 6) విద్యార్హతలు (i) జనరల్ .....మార్కుల శాతము (ii) ప్రొఫెషనల్ ..... మార్కుల శాతము (iii) ఇతరములు 7) అనుభవము 8) ఇతర వివరములు,

దరఖాస్తుదారుని సంతకము.

గమనిక :- దరఖాస్తుతోపాటు విద్యార్హత, అనుభవము, తదితర అన్ని సర్టిఫికేట్లు నకళ్లు జతపరచి పంపవలెను. కులము, మరియు నివాస స్థలము సర్టిఫికెట్లు మండల రెవిన్యూ అధికారి గారిచే ధృవీకరింపబడియుండవలెను. అట్లు నకళ్లు పంపనియెడల దరఖాస్తు తిరస్కరించబడును.

[సం] జి. వి. రామిరెడ్డి
(కలెక్టరువారి తరపున)
అనంతపురము.

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 236992, 235867.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు: 1938-1972.

ఓడులేయని యొనరించిన నరవర యప్రియము తన మనంబునకగు దా
వొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
[మహాభారతము]

గంటల పంచాంగం

శ్రీ క్రోధన నామ సం. పౌషమాస బ. చవితి: బుధవారం

1986 వ సం. జనవరి 29: బుధవారం. బ. చవితి: రా. 3-39. పూ.వ: వ.2-37. వర్జ్యం: రా. 9-39 మొదలు 11-13 వరకు.

1986వ సం. జనవరి 30 గురువారం. బ. పంచమి: రా. 2-20. ఉ.వ.: వ. 2-05 వర్జ్యం: రా. 10-13 మొదలు 11-46 వరకు.

శ్రీ క్రోధననామ సం. పౌషమాస బ. చవితి: 29-1-1986 బుధవారం

విడని చిక్కు

రాజీవ్‌గాంధీ - హర్చంద్‌సింగ్ లోంగోవాల్ ఒప్పందం పంజాబు సంక్షోభాన్ని తగ్గించి క్రమంగా అన్ని సమస్యల పరిష్కారానికీ వీలు కలిగించగలదని ఆశించినవారికి జరుగుతున్నదంతా నిరాశాజనకంగా ఉంటోంది. ఎన్నికలలో గెలిచిన వారి ప్రభుత్వాన్ని ఆందోళనద్వారా పడగొట్టారు. "ఉద్యమం" నాయకులు కొందరూ, భారతదేశం ప్రధానమంత్రి హత్య చెయ్యబడ్డారు. మళ్ళీ ఎన్నికలు జరగగా మతాన్ని ప్రధానాంశంగా చేసినవారే గెలిచారు. అకాలీదళమే ప్రభుత్వాన్ని నడుపుతోంది. అయినా పేచీతప్పటంలేదు. ప్రస్తుతం పంజాబు, హర్యానాల రాజకీయవాదులని కలవరపెడుతున్న సమస్య చండీఘర్ - అబోహార్ - ఫజిల్కా ప్రాంతాలకి సంబంధించిన సమస్య. సుమారుగా రెండు దశాబ్దాల కింద పా సంఘంవారు చండీఘర్‌ని హర్యానాకే ఇవ్వాలన్నారు. తదనంతరం కేంద్రంలో అధికారంలో ఉన్నవారు ఈ సూచనకి వ్యతిరేకంగా చండీఘర్‌ని పంజాబుకే ఇవ్వాలని అన్నారు. ఫజిల్కా - అబోహార్ ప్రాంతాన్ని కొంత (ఇది రాజస్థాన్, హర్యానా, పంజాబుల సరిహద్దుల వద్ద ఉన్నది) హర్యానాకి ఇవ్వాలని కూడా నిర్ణయించబడింది. ఇటీవల కాలంలో చండీఘర్-అబోహార్-ఫజిల్కా ప్రాంతాల బదిలీలు జనవరి 26నాటికి పూర్తికావాలన్న నిర్ణయంకూడా తీసుకోబడింది. బదిలీల వివరాలని న్యాయమూర్తి మాత్యూ సంఘానికి అప్పచెప్పటం జరిగింది.

జనవరి 26 వచ్చి వెళ్ళిపోయింది కాని మార్పిడులు జరగలేదు. జస్టిస్ మాత్యూ ఏ గ్రామాలని హర్యానాకి ఇవ్వాలో నిర్ణయించలేకపోయారు. పంజాబు-హర్యానాలలో ఎవరు ఏ భాష మాట్లాడుతారు? ఒకే భాషని హిందువులు హిందీగానూ, సిక్కులు పంజాబీగానూ వర్ణిస్తున్నారు. ఒకరు దేవనాగరి, మరొకరు గురుముఖి లిపిని వాడుతున్నారు. ఈ వాస్తవం అందరికీ తెలిసినదే కాని హిందీ-పంజాబీ ప్రాంతాలని కొన్నిటినీ వేరుచేసే బాధ్యత న్యాయమూర్తి మాత్యూమీద వేస్తే ఆయన మాత్రం ఏమి చెయ్యగలరు? పంజాబులో అధికారంలో ఉన్నవారు తెగేదాకా బిగించే వైఖరిని అవలంభిస్తున్నారు. శ్రీ భజన్‌లాల్‌వలే శ్రీ బర్నాలా కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి చెందినవారు కారు. అదీకాకుండా ఆయన తమ రాష్ట్రంలోని దౌర్జన్యవాదులకి భయపడక తప్పదు. అకాలీలలో కొందరికి ఎంత ఇచ్చినా సంతృప్తి కలగటంలేదు. మొన్న జరిగిన "సర్బత్ ఖల్సా" సభలో రాష్ట్రపతి శ్రీ జెయిల్‌సింగ్‌నీ, కేంద్ర మంత్రి శ్రీ బూటాసింగ్‌నీ, జతేదార్ కిర్‌పాల్‌సింగ్‌నీ వెలివేశారు! ఇటువంటివారితో చర్చలూ, బేరాలూ జరపటం కష్టం.

వీది ఎలాగ ఉన్నప్పటికీ కొందరు తాము హిందీ మాట్లాడేవారమనీ, మరికొందరు తమ మాతృభాష పంజాబీ అనీ అంటే ఆ ప్రకారం గ్రామాలని వేరుచేసి కొన్నిటిని పంజాబుకీ, కొన్నిటిని హర్యానాకి ఇవ్వటం అసాధ్యం కాదు. అకాలీ అతివాదులు జనాభా లెక్కల సేకరణ విషయంలోనే పేచీలు తీసుకువచ్చారు. ఇవి ఇలాగ ఉండగా హర్యానావారు అబోహార్-ఫజిల్కా ప్రాంతంలోఉన్న హిందీ గ్రామాలలోకి వెళ్ళటానికి "దారి" కావాలని అడుగుతున్నారు. కందుఖెరా అనే పల్లెటూరు (జనాభా 1200) ఈ "దారి పేచీ" లో కీలకంగా ఉంటోంది. దానిని కావాలని ఇరువయివులవారూ కోరుతున్నారు. ఇది ఒక విడని చిక్కు అయిపోయింది. శ్రీ బర్నాలా హర్యానాలో పంజాబీ మాట్లాడేవారి అధిక్యం కల గ్రామాలు ఉన్నాయి అవికూడా తమ రాష్ట్రానికే సంక్రమించాలని వాదిస్తున్నారు. ఒకప్పుడు చండీఘర్ తమకి ఇవ్వాలని పా కమిషన్‌వారు అన్న సంగతిని గుర్తుచేస్తున్నారు శ్రీ భజన్‌లాల్

మాత్యూ సంఘం వంటిది ఇప్పటి సమస్యలని పరిష్కరించలేదని అనిపిస్తుంది. ఇది రాజకీయవాదుల స్థాయిలోనే జరగవలిసిన పరిష్కారం. దేశంలోని వివిధ రాజకీయపక్షాలవారు పంజాబు సమస్యని తమ ప్రయోజనాలకోసం వాడుకోవటానికి ప్రయత్నిస్తూ వచ్చారు. ఈ ధోరణి మారగలదని ఆశించాలి. రాజకీయవాదుల ప్రాబల్యం తగ్గి రాజకీయవేత్తల పలుకుబడి పెరిగితే బాగా ఉంటుంది! ఒక సుప్రసిద్ధ ఇంగ్లీషు దార్శనికుడు అన్నట్లు రాజకీయవేత్తలు పరస్పర విరుద్ధంగా ఉండే ప్రయోజనాలని తూచి తూచి అందరికీ తక్కువ అసంతృప్తి కలిగించే పరిష్కారాన్ని తీసుకురావటానికి ప్రయత్నించాలి.

నెల్లూరు జిల్లాలో సంక్షేమ కృషి

నెల్లూరు జిల్లాలో ముఖ్యంగా షెడ్యూలుకులాలు జాతులు వెనుకబడిన కులాల సంక్షేమానికి వివిధ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టబడి కొనసాగుతున్నాయి. లోగడ జిల్లా కలెక్టరు కుమారి కె. సుజాతారావు కృషి బలంగా మననీయమైన ప్రగతి సాధింపబడింది. 1984-85 సంవత్సరమునకు వివిధ రంగాలలో ప్రశంసనీయమైన అభివృద్ధి జరిగింది. కాని గత 1984 సంవత్సరం నవంబరు నెలలో మళ్ళీ ఈ నవంబర్ నెలలో సంభవించిన వెనుతుపాను వరదలు కారణంగా ప్రగతి సాధనానికి కొంత అవరోధము ఏర్పడింది తుపాను బీభత్సానికి జిల్లాలో చెరువులు రహదారులు దెబ్బతిని పోవటం పంటలు చెడిపోయి పైతులకు అపారనష్టము వాటిల్లింది ప్రభుత్వమువారు జిల్లా అధికార యంత్రాంగము యుద్ధప్రాతిపదికపై తుపాను నివారణ సహాయకచర్యలు తీసుకొనటం జరిగింది.

గతఏడాది 8 కోట్ల రూపాయల మేరకు 376 983 తుపాను బాధిత కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేశారు.

64396 ఎకరాల భూమిలో ప్రత్యామ్నాయ పైర్లు వేయబడుటకు గాను 75 శాతము పబ్‌సిడి సౌకర్యంతో విత్తనాలు రసాయనిక ఎరువులు రైతులకు అందించారు. తుపానులో తెగిపోయిన 257 పి. దబ్బుడి చెరువులకు 485 పంచాయతీ రాజ్ చెరువులకు మరమ్మతులు చేశారు

తరచుగా తుపానులు గురిఅయ్యే పముద్రపుతీర ప్రాంతాలలో 10.000 ఇళ్ళ నిర్మాణం మంజూరయింది.

1984-85 సంవత్సరంలో జిల్లా గ్రామీణాభివృద్ధి పథకం 416 లక్షల రూపాయల ఖర్చులో అమలుచేయబడిన పథకాలలో 5087 బలహీన వర్గాలకుటుంబాలను దారిద్ర్యరేఖనుండి విముక్తి జరిగింది.

మొత్తము ప్రయోజనము పొందిన వారిలో 3786 షెడ్యూలుకులాలకు 1220 షెడ్యూలు జాతులకు చెందినవారు వున్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరములో జిల్లా గ్రామీణాభివృద్ధి పథకం 495 లక్షల రూపాయల ఖర్చుతో 4769 మందికి సహాయం చేయుటలపెట్టారు.

నెల్లూరు జిల్లాలో చేతివృత్తులవారు తయారుచేసిన వస్తువులకు మార్కెటింగ్ సదుపాయాలు కలుగ చేయుటకు దేశంలో మొదటిసారిగా "రాయ్‌సన్" అనే మార్కెటింగ్ సంస్థను నెల్లూరులో ఒక సంవత్సరం క్రిందట స్థాపించారు. చేతివృత్తులవారు తయారు చేసిన వస్తువులను యీ సంస్థ కొనుగోలు చేయటం జరుగుతుంది. నెలకు 10.000 రూపాయలు మొదలుకొని 70.000 రూపాయల వరకు కొనుగోలు స్థాయి పెరిగింది.

షెడ్యూలుకులాల కార్యాచరణ ప్రణాళిక క్రింద 1984-85 సంవత్సరంలో 290 లక్షల రూపాయల ఖర్చుతో 1918 కుటుంబాలు ప్రయోజనం పొందటం జరిగింది. 1985-86 సంవత్సరానికి 412 లక్షల రూపాయల వ్యయంతాగల పథకాలు అమలు చేపట్టడంతో 6500 షెడ్యూలు కులాలవారికి ప్రయోజనం చేకూర్చాలని సంకల్పించబడింది.

ఈ కార్యక్రమం క్రింద ప్రధానంగా పమిష్టి వ్యవసాయ సంఘములు వసదుద్ధరణ జరుగుతుంది.

విముక్తి కార్యక్రమము

విముక్తి కార్యక్రమం క్రింద 3.75 లక్షల రూపాయల ఖర్చుతో కోవూరు, బుచ్చిరెడ్డిపాళెం, చెన్నూరు గ్రామపంచాయితీలలో 356 నెట్టిక్ మరుగుదొడ్లు 6 లక్షల రూపాయల ఖర్చుతో బలహీనవర్గాల కాలనీలలో 1020 మరుగుదొడ్లు నిర్మాణం జరిగింది.

1984-85 సంవత్సరంలో జాతీయ గ్రామీణఉపాధి పథకము క్రింద 177 లక్షల రూపాయల వ్యయంతో 220 రహదార్లు 265 ప్రాథమిక పాఠశాలల భవనాలు 200 మహిళా మండలుల భవనాలు నిర్మించబడినవి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 123 లక్షల ఖర్చుతో 113 నూతన భవనాల నిర్మాణం జరుపబడినది.

గ్రామీణ నీటివసతి

గ్రామ ప్రాంతాలలో నీటి సరుపాయము కలుగచేయుటకు 40 లక్షల రూపాయల ఖర్చుతో 400 గొట్టపుబావులు త్రవ్వారు.

సంక్షేమ కార్యక్రమము

రాష్ట్ర ప్రభుత్వము వ్యవసాయ కార్మికులకు పెన్షను పథకము ప్రవేశపెట్టింది. నెల్లూరు జిల్లాలో యింత వరకు 21500 మంది వ్యవసాయ కార్మికులకు 2000 మంది వితంతువులకు 12400 మందికి వృద్ధాప్య పింఛను సౌకర్యము కలుగచేశారు.

1984-85సం 16376మందికి ఇండి సబ్‌సిడీ స్థలాల పట్టాలు పంపిణీ చేశారు. స్థలసేకరణ కొరకు 65 లక్షల ఖర్చు అయింది. 90 లక్షల ఖర్చుతో మరో 12780 మందికి పట్టాలు పంపిణీ చేయాలని సంకల్పించారు.

శాశ్వత గృహ నిర్మాణ పథకం క్రింద 1983-84 సం చేపట్టబడిన 5303 శాశ్వత వక్కా గృహాల నిర్మాణము పూర్తిఅయింది. ఇందుకు గాను 306 లక్షల రూపాయలు ఖర్చు చేశారు. 1984-85 సంవత్సరానికి 4592 గృహాల నిర్మాణము చేపట్టారు.

గ్రామీణ విద్యుద్దీకరణ కార్యక్రమంక్రింద యీ సంవత్సరం 22 ముజరా గ్రామాల విద్యుద్దీకరణ జరిగింది.

ఈ సంవత్సరం 3260 వ్యవసాయ కనెక్షనులకు విద్యుత్ సౌకర్యము కలుగచేయదలిచారు.

వ్యవసాయ రంగము

నెల్లూరుజిల్లాలో వ్యవసాయ రంగంలో గణనీయమైన అభివృద్ధి జరిగింది. అధిక దిగుబడినిచ్చు వరి పైర్లు 1-92లక్షల హెక్టాదులలోను, మేలురకం తొన్న 32000 హెక్టాదులలోను, సజ్జ 10.000 హెక్టాదులలోను, పేడుశనగపైరు 27000 హెక్టాదులలోవేశారు. ఈ సంవత్సరం ఉత్పత్తి ప్రణాళికక్రింద ఎక్కువ విస్తీర్ణంలో అధిక దిగుబడినిచ్చే పైర్లు వేయాలని నిర్ణయించారు.

తెలుగుగంగ ప్రాజెక్టు

నెల్లూరుజిల్లాలో తెలుగుగంగ ప్రాజెక్టు పని త్వరితగతిన కొనసాగుతున్నది. ఈ ప్రాజెక్టు పనిలో సుమారు 7000 మంది కార్మికులనిమగ్నమైవున్నారు. సోమశిల నుండి కండ్లేరు - కండ్లేరు రిజర్వాయరువరకు కాలువ త్రవ్వకము పని జరుగుతున్నది. ఈ జిల్లాలో తెలుగుగంగ ప్రాజెక్టు పనికి యింత వరకు 14 కోట్ల రూపాయలు ఖర్చు జరిగింది.

సోమశిల ప్రాజెక్టు

147 కోట్ల రూపాయల అంచనాలతో చేపట్టబడిన సోమశిల ప్రాజెక్టుపని క్రమపద్ధతిలో పెద్దయెత్తున కొనసాగుతున్నది. 94 మీటర్ల పరికుమట్టి ఆనకట్టకట్టబడినది. 1989 సంవత్సరాంతంలోగా అవుతుం దనుకొంటున్నారు. ఈప్రాజెక్టు వలన పెన్నాడెల్టా క్రింద సాగుబడిలోవున్న 2.78 లక్షల ఎకరాలకు నీటి సరఫరా జరుగుటయేగాక అదనంగా ఒక లక్ష ఎకరాలకు నీటి సదుపాయము కలుగగలదని అంచనా వేశారు. ఇంతవరకు యీ ప్రాజెక్టుపనికి 64 కోట్ల రూపాయలు ఖర్చు జరిగింది.

గండిపాలెం, తుమ్మలపెంట, ముత్తుకూరు, చిల్లకూరు గ్రామాలలోని ఆశ్రమ పాఠశాలల భవన నిర్మాణము మంజూరుకాబడి నిర్మాణ కార్యక్రమము వివిధదశలలోవున్నది.

పరిశ్రమలు

రాష్ట్రంలో నెల్లూరుజిల్లా పారిశ్రామిక రంగంలో చాలా వెనుకబడి వుంది. మొత్తము 1949 చిన్న తరహా పరిశ్రమలు నెలకొల్పబడి వున్నవి. గ్రామోదయ పథకముక్రింద 1129నివాగములుఏర్పాటుకాబడినవి. యిందుకుగాను 163 లక్షల అదిక వ్యయం చేయబడింది.

-పి. రాజయ్య

లేఖలు

అంత్యక్రియలకు సహాయం

అయ్యా, ఉద్యోగి ఏ శాఖలో పని చేయుచున్నా (గవర్నమెంటుగాని, నాన్ గవర్నమెంటుగాని) సర్వీసులో నుండి మరణించినపుడు, వారిజీతంతో నిమిత్తం లేకుండా, ప్రభుత్వంవారి అంత్యక్రియల కని రు. 500 ఆర్థిక సహాయాన్ని వెంటనే అందిస్తుంది. ఇది జి. ఒ 510 ది 14 11-86 ప్రకారం రు. 1000 లుగా పెంచబడింది.

ఇదే ప్రకారం గవర్నమెంటు సర్వీసు చేసి రిటైరై పెన్షనుపొందే వారికిగూడ అంత్యక్రియలకని 10-12-1976 తేదీన 504 నెంబరు జి. ఒ ప్రకారం కనిసం రు. 150లు ఆర్థిక సహాయం యివ్వబడుచున్నది. ఆ సహాయాన్ని 5 11-1982లో జారీఅయిన జి. ఒ. ప్రకారం రు 500లుగా పెంచబడినది.

సర్వీసులో ఉండగా మరణించిన ఉద్యోగస్తులు (గవర్నమెంటు సర్వీసా, నాన్ గవర్నమెంటు సర్వీసా అన్న భేదం లేకుండా) ఏ శాఖకు చెందినవారైనా అంత్యక్రియలకై ప్రభుత్వం ఆర్థిక సహాయమందిస్తున్నది. కాని అదే సహాయం పెన్షనర్లకివ్వటంలో, సమానత్వమనే రాజ్యాంగంలోని 15వ సూత్రానికి విరుద్ధంగా గవర్నమెంటు పెన్షనర్లని, గవర్నమెంటు కాని పెన్షనర్లన్న భేదం చూపిస్తూ (అరెండు రకాలవారికీచ్చేది ప్రభుత్వ దనమే అయినా) గవర్నమెంటు పెన్షనర్లకు మాత్రమే యీఆర్థిక సహాయాన్ని అందిస్తూ యితర పెన్షనర్లకు మాత్రం లేకుండా చేయబడింది. ఉద్యోగములో ఉన్నవారికన్నా, పెన్షనర్లకు ఈ సహాయం చాలా ముఖ్యమని తెలియదు. వారిలో కొందరి పట్ల విదక్షిణ చూపటం ఘోరమైన అన్యాయం.

కాబట్టి ప్రభుత్వం, పెన్షనర్ల విషయములో కూడా, ఉద్యోగుల విషయంలో వలె ఎట్టి తేడాలు పాటించక పెన్షనర్లందరికి సమంగా వారి మరణానంతరం ప్రభుత్వం ఆర్థిక సహాయం మంజూరు చేయుంటాలని సవినయముగా ప్రార్థించుచున్నాను.

చలసాని వెంకట రత్నం, ఉపాధ్యాయు, పెన్షనర్, ప్రసాదంపాడు, కృష్ణ

వీరముష్టి ఏమిటి?

అయ్యా, అడుకోట్ల ఆంధ్ర ప్రజల ముఖ్యమంత్రి ఎన్టి రామారావు నాలుక ఎటు తిప్పితే అటు తిరుగుతుంది కన్న కేంద్రాన్ని ఏదాతీసిన పదజాలాలతో దూషించడం దుఃఖకరముగా ఉన్నది. అడుకోట్ల ఆంధ్రప్రతిపక్షి అట్లా మాట్లాడటం శోచనీయం రాష్ట్రం మన్నీ ఎత్తుతుంటేనే కదా! దానిలోంచి కొంచం కేంద్రం కావాలన్నది. ప్రపంచ ద్యాంకు రాష్ట్రానికి దుణంఇస్తోందంటే కేంద్రాన్ని చూసేకదా! ఒక కుటుంబంలోని పిల్లలకు ఎవరైనా అన్న ఇవ్వాలంటే తల్లిదండ్రుల స్థితి గతులను చూసి ఇస్తాడు తప్ప వ్యక్తిగత ప్రాధాన్యత ఇవ్వరు. తమకు కేంద్రాన్ని ఇష్టం వచ్చినట్లు దూషించవద్దని, అనవసర ప్రకటనలు చేయవద్దని ఇవ్వటికి నా మారావు అంటే రాష్ట్రంలో 4 5 కోట్ల మందికి ఎరగింపు కలిగిందని తెలియచేస్తున్నాను. రామారావు పదవి పోయే లోపు రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి పోతారని అంటున్నాను.

కోనూరు సుబ్రహ్మణ్యం, కోనూరు 521152

కేంద్ర ప్రభుత్వ వివక్ష

అయ్యా, కేంద్ర ప్రభుత్వం మిగిలిన విషయాలలో ఎలావున్నా, విద్యా విషయాలలో మాత్రం ఆంధ్రప్రదేశ్ పట్ల వివక్ష చూపుతుందనడంలో సందేహం లేదు.

విద్యార్థులకు పాఠ్యాంశాలు బోధించడానికి ఆంధ్రప్రదేశ్‌లో రేడియో, టి. వి చానల్స్ ఏర్పాటుకు అనుమతించాలని మన రాష్ట్ర ప్రభుత్వం కోరుచున్నప్పటికి, కేంద్ర ప్రభుత్వం నోరు విప్పడం లేదు.

శ్రీ సత్యసాయి యూనివర్శిటీని గుర్తించిన కేంద్రప్రభుత్వం మన రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన తెలుగు విశ్వవిద్యాలయాన్ని గుర్తించలేక పోతున్నది.

మన రాష్ట్రంలో విద్యావివృద్ధికి సరిగా నిధులు కేటాయించడం లేదని మన విద్యాశాఖామంత్రిగారు తరచుగా ఆరోపిస్తున్నారు. కేంద్రప్రభుత్వం తన ధోరణిని మార్చుకోవాలి.

పదాల జులీధ్రెడ్డి, కర్ సెవెన్ ఫ్రెండ్స్ కాలనీ - 533345

దమ్ము లేక దుమ్ము కొట్టుకు పోతే?

అయ్యా, దమ్ములేక దుమ్ముకొట్టుకు పోయిన ఆంధ్రులు దమ్మున్న తమిళులు దమ్ముదులిపివేళ్ళగొట్టగా, దిక్కులేక మద్రాసు నగరాన్ని వదులుకొని, తోక తెగిన సక్కిల్లా వచ్చి పడ్డాడు తురక దేశంలో "ఇది నాదంటూ"

దమ్ముస్న వంశాలీలు కొత్తగా కట్టిన పట్టణం చండీఘర్‌ను సాధించుకున్నారు. దిక్కులేని హర్యానీయులు దిక్కులేక కొత్త రాజధాని కోసం ఆ ప్రక్కల దాస్తున్నారు.

దమ్ములేని దిక్కులేని జాళ్ల దిక్కులు చూడటం మామూలే!

మండవ శ్రీనివాసరావు, ఎన్. వి. సంతులు, కేర్, అజంతా కూల్‌డ్రింక్స్ రా. వ. రోడ్, నిడిండ్రాబాదు.

యోజన

అరా.

అవుదార్
పూర్ - హరిజనులకు
ఔదార్యమే
కదువా?
అయినప్పరు
హరిజనులకు
పదువు ప్రతి
ఫలుబడవు!

కోట. పాల్ దేవరాజు

దినఫలం

29-1-1986 బుధవారం శక॥ సం॥ 1907 - మాఘం - 9

మేషం

అనేక విధాలమేలు చేకూరగలదినం. శుభవార్తా శ్రవణం. ధనలబ్ధి, పరోపకారంమందు నేడు తెచ్చుకుంటారు. మాటకు నలుగురిలో ప్రతిష్ఠ చేకూరుతుంది.

వృషభం

వ్యాపార విస్తరణకు దిగాలనే సంకల్పం గలుగుతుంది. స్థిరచరాస్తులను గూర్చిన చర్చలుంటాయి. ఒకవేళ బంధుమిత్రుల వలన మీకు అపకారంజరుగవచ్చు.

మిథునం

వ్యాపారాన మందిలాభం గడించు అవకాశాలున్నాయి. శ్రమించి నాలుగు రాళ్ళు చేర్చుకోండి. అనుకొనేదొకటి పొందేదొకటి అనే దొకటిగా గ్రహిస్తాడు.

కర్కాటకం

తోడివారు. మీద సాయం చేయుటలేదు. వ్యవహారరీత్యా కలసి రాలేదనీ కారాలు మిరియాలు నూరుతారు అలాంటి పరిస్థితి అనర్థదాయకం. గ్రహించాలి.

సింహం

ఉదయాన్నే, ఏదో సంతోషకరమైనవార్త వింటారు. ఖర్చులకు తగినంత మాత్రమయినా డబ్బు అందుతుంది. ఆరోగ్యరీత్యా జాగ్రత్త పడవలసిన అగత్యమున్నది.

కన్య

మాటకు విలువ పెరుగుతుంది. బంధుమిత్రులకు మీదుసహాయం చేయవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. ఇటీవల పోగొట్టుకున్న వస్తువులను సేకరించుకోగలుగుతారు.

తుల

మీ మూలంగా "కష్టంకలిగిందనే" బంధువులుంటారు. మిత్రులుంటారు. అధికంగాపడులకు, అయివారికి సహాయం చేయటం కూడ పొరపాటేననిపిస్తుంది.

వృశ్చికం

దినమంతా చికాకులో గడచిపోతుంది. అదాయాన్ని మించిన వ్యయంకూడ ఏర్పడుతుంది. ఒకానొక విషయంలో ఎంత శ్రమించినా ఫలితందక్కదు. ఆరోగ్య లోపంలేదు.

ధనుస్సు

నూతన వ్యక్తుల పరిచయం ఏర్పడుతుంది. స్థితియందు అంతో యింతో పెంపు చెప్పదగినదినం వ్యవహారరీత్యా ఉత్తమ ఫలదాయక దినం. కృషిచేయండి.

మకరం

చెనుకమీ నుండి డబ్బు తీసుకొన్నవారు సమయానికి అంద జేయకపోవటంతో చికాకు ఏర్పడుతుంది అందుకుతోడు అనారోగ్యం, అధిక వ్యయం చెప్పదగినదినం.

కుంభం

మీసహాయాన్న వేక్షించి, బంధువులోమిత్రులో ఇంటికి రానున్నారు స్థితియందు చక్కని పెంపుగలదినం. ఉత్తముల స్నేహం లభ్యంకాగల సమయం

మీనం

వ్యవహారం పరిష్కారానికి అనుకూలదినం, వ్యాపారమందు పెంపు చెప్పదగినదినం. కొందరు క్రొత్త ఉద్యోగాలకై ప్రాకులాడుతారు, సాధించుకొంటారు.

- విద్వాన్‌కోట సత్యరంగయ్యశాస్త్రి

డెయిలీ సీరియల్

పరిక్రమ

ఇబ్భాళరస్వ రమాచంద్రం

(గత సంచిక తరువాయి)

22 "నా హృదయంలోని ఒంటరితనమే ఆ చిత్రం. అమెరికాలో అందాల కాంక్షేపాలకీ లోటుండదు. బట్టా- వొంటరితనపు బాధ!

"మీకూనా!" ఆశ్చర్యపోయింది నార్మా.

"ఒంటరితనానికి స్త్రీపురుష భేదముండదు. ఏ భేదమూ ఉండదు. పదిమంది మధ్యా ఉన్న ఒక్కొక్కడు ఒంటరిగానే మిగులుతాడు. ఆలాటిబాధ్య కొందరి సమక్షంలోనే ఒంటరితనం నుంచి బయటపడగలదు"

ఆమె ఆశ్చర్యానికవధి లేదు. ఇరను- తన మనసుని చదివేసినట్లే చెబుతున్నాడే! అర్టిస్ట్ కదా! హృదయాల్లోకి చూసే శక్తి ఉంటుంది.

"నార్మా! నీకు ఆ చిత్రం నిజంగా నచ్చిందా?"

"ఔను."

"ఐతే... అది నీకు కానుకగా యిస్తాను. తీసుకో." శేలిగ్గా అనేశాడు.

"బిలీ!"

"నీకు అభ్యంతరంలేకపోతే... నాకు ఆకలిగా ఉంది. ఏ హోటలుకేనా వెళ్దాం. దయచేసి... నీ స్నేహం ప్రసాదిస్తావా?"

"తప్పకుండా. నాకు వసేమీలేదు.

దగ్గరలోనే ఉన్న హోటల్‌కి వెళ్ళారిద్దరూ కారులో. ఆరను-విస్కీ తెప్పించుకుని ఆమెకు షాంపేన్ తెప్పించాడు. వాళ్ళ టేబులు హాలులో ఒక మూలగా ఉంది. టి.వి.లో... స్ట్రిప్‌టీజ్ జరుగుతోంది.

"ఆర్టిస్ట్ అందంగా ఉంది..." అందామె. టి.వి.లో స్ట్రిప్ చేస్తున్న ఆర్టిస్ట్ రీనా. ఆమెకమెరికాలో ఆ అర్టులో మంచి పేరే ఉంది. అక్కడ-స్ట్రిప్ టీజ్‌లూ... కాబరేలూ కూడా కళలో భాగంగానే పరిగణింపబడతాయి.

"రీనా... చాలా అందమైనది. ఆమె అందం... తెరకీ, పడకగదికీ మాత్రమే పనికొస్తుంది..."

అర్థంకానట్లు చూసిందామె.

"నిజమయిన అందం- సౌష్టవంతో కూడి ఉంటుంది. అది- ప్రేక్షకులని వేడి వెర్రి ఎక్కించదు. అలోచనలనే రేకెత్తిస్తుంది. అప్పుడే అది కళాత్మకమయిన సౌందర్యమౌతుంది-"

"..." కొత్త విషయం వింటున్నట్లు చూసిందతనివేపు.

"అటువంటి సౌందర్యాలు ఆర్టిస్ట్‌లకి ఊపిరి పోస్తాయి. ఏ పెయింటరుకేనా అటువంటి కళాత్మక సుందరి మోడల్‌గా లభించిందో- అతను అతి మంచి చిత్రాలను సృజించగలుగుతాడు. ఆర్ట్‌లో గొప్పతనం-సగం ఆర్టిస్టుదయితే మిగిలిన సగమూ మోడల్‌దే!"

"బిలీ! నీకెవరేనా అటువంటి మోడల్ ఉన్నారా?"

అతను నవ్వాడు. "అలాటి అదృష్టముంటే- ఇలా ఎందుకుంటాను?" డ్రింక్- సిప్ తీసుకుని... మెల్లగా పిలిచాడు, "నార్మా!"

ఆమె అతనివేపు చూసింది ఏమిటన్నట్లు. అదే క్షణంలో టి.వి.లో చానెల్ మారింది, రాక్ మ్యూజిక్...డ్యాన్స్...

"నిన్నొకటి అడిగాలనుకుంటున్నాను..."

"అడుగు."

"ఏమీ అనుకోవు కదా?"

ఆమెకి నవ్వొచ్చింది. ఇరను- పూర్తిగా అమెరికన్ కాలేదు. అమెరికన్ ఐతే యిలా సంకోచాలూ సందేహాలూ ఉండవు. సింప్లీ ప్రాంక్... అడగదల్చుకున్నది సూటిగా అడిగేయడం... ఔనన్నా కాదన్నా ఎక్కువ చలించకపోవడం. అంగీకారం వొస్తే- అవతలి వాళ్ళకి మూడుసార్లు థాంక్స్ చెప్పడం అదీ అమెరికన్ లక్షణం.

"నేను సామాన్యపు ఆర్టిస్టని. అమెరికన్ ఆర్టుకీ ఫ్రెంచి ఆర్టుకీ కొంత భేదముంది. దానికి నేనేలవాటుపడుతున్నా నిప్పుడిప్పుడే. నేను ధనవంతుణ్ణికాను. నాకు మంచి అవకాశం వొచ్చింది...

"ఏమిటి?" సాండ్‌విచ్ కొరుకుతూ అగింది.

"పెంట్ హౌస్... నాకు అవకాశం యిస్తామన్నారు ఆర్టిస్ట్‌గా. కాని-నేను మంచి చిత్రాలు... రెండో మూడో పెయింట్ చేసి చూపాలి. అవి వారికి నచ్చాలి. ప్లేబాయ్ కూడా అలాటి వరతే పెట్టింది..."

"ప్లేబాయ్! పెంట్ హౌస్... ఇరవేం?" అభినందిస్తున్నట్లు చూసింది.

"అంగట్లో అన్నీ ఉన్నా అల్లుడి నోట్లో శని... నేనింకా ప్రొఫెషనల్ కాలేదు. ఆర్టిస్టునే. అందుచేత... మూడ్... ఇన్స్పిరేషన్.. వంటి రాపిస్తాలు మిగిలిపోయాయి నాకు నచ్చిన... నన్ను కళాలోకాల్లోకి తీసుకెళ్ళగలిగిన-నిలయిన మోడల్ దొరికితే తప్ప నేను మంచి చిత్రాలు గీయలేను."

"అలాటి మోడల్ ఎవరు?" చెవిలో సాయం చేస్తానన్నట్లందామె.

"నువ్వే." అన్నాడతను విస్కీ పూర్తిగా గొంతులో పోసుకుని సిగరెట్ అంటిస్తూ.

"నేనా?" నమ్మలేనట్లు చూసిందామె.

"ఔను నార్మా! నువ్వే. నాకంటలో చూస్తే... ప్రపంచంలో-నేనుకోరే కళాత్మక సుందరివి నువ్వే. నువ్వు కదుణింపి ఔనంటే- నన్ను అర్టిస్టుని చేయగలుగుతావు. నువ్వు నాకు మోడల్‌గా ఉంటేందుకంగీకరిస్తే- నేనర్థవంతుడి నౌతాను. టీజనెస్... నీకు... కోరిన పర్సంటేజ్ యివ్వడానికి సిద్ధమే."

అప్పటికే పీకొచ్చి రెండుస్పూనుగంటలు దాటుతోంది.

డిన్నరూ పూర్తయింది. సలాడ్ తీసుకుంటున్నారు.

"ఆలోచించి... రేపు చెబుతాను..." అందామె.

"ఎక్కడ? ఎన్ని గంటలకి?"

"ఓపాపా రెస్టారెంట్‌లో... రాత్రి ఎనిమిది గంటలకి. మీకు వీలేనా?"

"తప్పకుండా. నీకోసం ఎదురు చూస్తాంటాను."

గుడ్‌నైట్ చెప్పుకుని విడిపోయారిద్దరూ. ఇంటికి వెళ్ళాక నార్మా అద్దం ముందు నగ్నంగా నిలబడి తనని తాను పరీక్షగా చూసుకుంది. తను చాలా అందమయినదే. కాని... బిలీ అన్నట్లు తనలో కళాత్మక సౌందర్యం... ఆర్టిస్టుకి ఉద్వేగం కలిగించగల అందం ఉందా? ఏమో. ఏమయినా బిలీతో మూడు నాలుగు గంటలు హాయిగా గడిచాయి. తను డేటింగ్‌కి వెళ్ళలేదనికాదు. అందమైనదే కావడాన తనని చాలామందే అహ్వానించారు. ఒంటరితనం నుంచి తప్పించుకుందుకు చాలా డేట్స్‌నే అంగీకరించేది. కాని... ఏం లాభం? ఎవరి సమక్షంలోనూ తాను ఒంటరితనం నుంచి తప్పించుకోవట్లే దావన కలిగేది. కాని... బిల్లీ!... అతని అభినందన... అభ్యర్థన... నిజంగా తనొక మామూలు అర్టిస్ట్‌ని ప్రసిద్ధుడిగా చేయగలిగితే అంతకంటే కావలసిందేముంది!

మర్నాడు- రాత్రి ఎనిమిది గంటలకు... ఒక బార్‌లో డ్రింక్స్ తీసుకుని- పక్కనున్న ఓ పాపా రెస్టారెంట్‌లో డిన్నర్ తీసుకుంటూ- తన అంగీకారం తెల

ఉత్తరకాండ

-యామిజాల పద్మనాభస్వామి

7 వ సర్గ

సింహార్దితా నామివ కుంజరేణ
ఓజాచరణాం సహ కుంజరాణాం
రవాశ్వవేగాశ్వ సమంబభూవుః
పురాణ సింహేన నిమర్దితానామ్. 51

సింహం వంటి దెబ్బతిన్న ఏనుగులాగా నరసింహుడైన విష్ణువు విడిచిన మారణాయుధాలకు చిక్కి హాహాకారాలు చేస్తూన్న రాక్షసుల ఏడుపులూ వాళ్ళ ఏనుగుల ఘీంకారాలూ సమంగా ఉన్నాయి.

తే వార్యమాణా హరిబాణజాలై
స్వబాణజాలాని సముత్సృజంతః
రావంతి నక్తంచర కాలమేఘాః
వాయు ప్రభిన్నాఇవ కాలమేఘాః 52

బెదిరి బెదిరిపోతూన్న వాళ్ళని హరిబాణాలు పోలిస్తున్నాయా సహి చుట్టి వెట్టుతున్నాయి. దానిలో ఆ రాక్షసులు చేతుల్లోఉన్న బాణాలను కిందికివదులుతూ తోహారంబున్నారు. కాదుమబ్బుల్లాఉన్న ఆ రాక్షసులు ఆ అవస్థలో పెనుగాలికి చిన్నాభిన్నం అయిన కాదుమబ్బుల్లాగా ఉన్నారు.

(స శేషం)

నరసరావుపేట పాలశీతల కేంద్రం

పాలను శీతలీకరణము చేయడము ఆధునికమైన పద్ధతేమీకాదు. గత 20 సంవత్సరాలనుండి ఈ పద్ధతినవలంబిస్తున్నారు. భారతీయుల ముఖ్యంగా ఆంధ్రుల జీవన విధానంలో పాడి పరిశ్రమల ప్రాధాన్యత ఎంతైనా ఉంది. అందుకే రాష్ట్ర ప్రభుత్వము పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థ (డయరీ డవలప్‌మెంట్) ను స్థాపించింది. ఈ పాడి పరిశ్రమాభివృద్ధి సంస్థలో భాగమే ఈ పాలశీతల కేంద్రాలు. వివిధోపయోగాదులు నుండి నేరుగా పాలను సేకరించి పాలశీతల కేంద్రాలలో చల్లబడుస్తాయి. ఇలా నిల్వ ఉంచినపాలు చెడిపోకుండా రెండు రోజులపరకు నిల్వ ఉంచగలిగే సామర్థ్యం ఈ పాలశీతల కేంద్రాలకు ఉంటాయి.

పాలసేకరణలో ప్రధమ స్థానం ఆక్రమించిన నరసరావుపేట పాలశీతల కేంద్రమునకు 1972లో నాటి వ్యవసాయ, పాడిపరిశ్రమల మంత్రి శ్రీ కాకాని వెంకటరత్నం ప్రారంభోత్సవం చేశారు. అనాడు ఈ కేంద్రానికి 30,000 లీటర్ల వరకు నిల్వ ఉంచుటకు ఏర్పాటు జరిగింది. కాని పాలఉత్పత్తి, అమ్మకం ఎక్కువగా ఉన్నందువలన 1982లో ఈ కేంద్రం సామర్థ్యాన్ని 53 000 లీటర్లకు పెంచారు. ఇందుకు నెలకు 53,50 లక్షల రూపాయలు ఈ కేంద్రం ద్వారా పాలఉత్పత్తి దారులకు చెల్లిస్తున్నారు. 1986లో ఈ కేంద్రం సామర్థ్యాన్ని 90,000 లీటర్లకు పెంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

వినుకొండ, ఈపూరు, చిలకలూరిపేట, సత్తెనపల్లి, నరసరావుపేటపరిసర ప్రాంతాలలోని 225 గ్రామాలనుండిపాలను ఈ కేంద్రానికి 10 లారీలలో క్యాన్‌ల ద్వారా సేకరిస్తున్నారు. ఈ పాలశీతల కేంద్రము పరిధిలో 150 గ్రామాలలో పాలఉత్పత్తి దారుల సహకారసంఘాలు, 75 సేకరణ కేంద్రాలు పనిచేస్తున్నాయి. ఈ గ్రామముల నుండి సేకరించిన 50,000 లీటర్ల పాలు జాగర్లమూడిలోని సంగం డైరీకి రోజూ నాలుగు ట్యాంకర్ల ద్వారా పంపుతున్నారు.

పాలఉత్పత్తి దారులకు దాణా ఉత్పత్తి చేసిన పాలను గర్వల్‌మిషన్ మరియు మిల్కోమిషన్‌ల ద్వారా క్రొవ్వుశాతాన్ని పరిక్షించి డబ్బును చెల్లిస్తారు. వీటిలో మిల్కోటెస్టింగ్ అధునాతన పద్ధతి.

ఈ పాలశీతల కేంద్రంలో 49 మంది సిబ్బంది పనిచేస్తున్నారు. వీరిలో ముగ్గురు పశు సంవర్ధక వైద్యనిపుణులున్నారు. వారు తరచు పంపాలన్న గ్రామాలకు వెళ్ళి పాడిపశువులకు ఉచితంగా వైద్యంచేసి మందులిస్తారు. పశువులపుష్టి, తొన్నలు పట్టిడీమీద ఇస్తున్నారు. ఈ కేంద్రం ద్వారా తరచు గ్రామాలలో పాలశుభ్రత, పశువుల ఆరోగ్యం గురించి ఉచిత చలన చిత్ర ప్రదర్శనలు చేస్తుంటారు. ప్రతి సంవత్సరం పాలపోటీలు నిర్వహించి, అధికపాలను ఇచ్చేగేదెలుగల వారికి ఆకర్షణీయమైన బహుమతులు ప్రకటిస్తున్నారు.

పాలఉత్పత్తిదారుల సహకారసంఘాల నిర్వహణలో కొన్నిలోపాలున్నందువలన పాలఉత్పత్తి ఇతోధికంగా రవాణా చేయబడటానికి అటంకాలు ఏర్పడుతున్నాయి. సంఘాలలో అనైక్యత, రాజకీయాలవలన, పాలఉత్పత్తి ఎక్కువగా రవాణా చేయడానికి తగిన ప్రోత్సాహం లభించడం లేదని కొందరు గ్రామస్తులు తెలియచేస్తున్నారు. ఏదేనైనా గ్రామీణ ప్రజానీకానికి, చిన్న రైతులకు ఎంతో సహాయకారిగా ఉండే పాలఉత్పత్తి దారుల సహకారసంఘాలు, పాలశీతల కేంద్రాలను పటిష్టవంతం చేయడానికి ప్రభుత్వం కృషిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

-యస్. లాల్‌జాన్



నాకూ సినిమాలలో నటించాలని వుంది

నా వయసు 20 సంవత్సరాలు అప్పుడప్పుడు నాటకాలలో నటిస్తూ వుంటాను. 1984లో రెండుపొట్టు సినిమా అవకాశం వచ్చి దూరమయినది.

- జె. సత్యనారాయణ

తరాప్ బి. నరసయ్య 321-60
ఎం. పవపేట్ పోలా పూర్ 413005.



నాకు నటన అంటే చాలా ఇష్టము. సినిమా చూసిన వెంటనే ఇంటికి వచ్చి నటిందుతూ వుంటాను. కొన్ని నాటకాలు వేసి బహుమతులు గెల్చాను.

- ఓ. రాజ్‌కుమార్

గోల్కొండ, మోతిమహల్ కనలక్ష్మి పురం 9-11-85.

నాకు 10 సంవత్సరాలు నాటకానుభవం ఉంది. కొన్ని నాటికలు. నాటకాల ప్రదర్శనల ద్వారా ఉత్తమ నటుడు, ఉత్తమ సహాయనటుడు ప్రతిభ బహుమతులను అందుకున్నాను. సినిమాలలో నటించి మంచి నటుడుగా పేరు సంపాదించాలని కోరిక. అవకాశం ఇస్తే నా ప్రతిభను నిరూపించుకుంటాను.

- తేరువాయి చక్రపాణి

బిల్ కలెక్టరు, బి. హెచ్. కాలనీ, ఆలూర్‌రోడ్డు. అదోని - 518301.

రెండు మూడు నాటికల్లో నటించాను. దర్శకులు చెప్పింది చేసి చూపించగలను.

- జె. హనుమంతశాస్త్రి

కేరా సుబ్బారావు 16-21-101 పొత్తూరివారివీధి, పాతగుంటూరు.

నా సమస్య...

యువతులు ముందుకురావాలి

మనదేశంలో వరకట్న దురాచారం భూమిలో నాటుపోయిన చేప్పలా ప్రతీ ఒక్కరి మనస్సులో ఆ భావం నాటుకుపోయింది. వరకట్న నిర్మూలన కోసం మన ప్రభుత్వం ఎన్నోచట్టాలు ప్రవేశపెట్టింది. ఇటీవల స్త్రీకి ఆస్తిలో హక్కు ఇవ్వాలనే చట్టం అమలు పర్చింది. కాని పేదవారికి ఆస్తేఅస్తిఅయిన పుడు ఏ మగవాడైన ఆస్తి వాటాకు ఎంత అవ్వ ఉంటుందో అంత అవ్వకోర్చి పెండ్లిచేసుకుంటాడా? స్త్రీకి ఆస్తిలోహక్కు ఉన్నదని కొంతమంది యువకులు సినిమా చూపుకై వెళ్ళినప్పుడే ముందుగా ఆ అమ్మాయి ఆస్తివాటాను తనపేరున వ్రాయించుకొని మోసంచేసేవారు కూడా ఉండరా? వరకట్న సమస్య ఇలాచట్టాలవలనకాని, స్టేజీలమీద కూసి దీర్ఘ ఉపన్యాసాలవలన కాని తీరే సమస్యకాదు.

యువతులందరు ముందుకువచ్చి "కట్నం" ఇవ్వకపోతే ఏ యువకుడైన ఎందుకు పెండ్లి చేసుకోడు అన్నప్పుడు యువకులందరు కట్నం లేకుండానే పెండ్లి చేసుకొంటారు. అప్పుడే వరకట్న సమస్య పరిష్కారం అవుతుంది. అంతవరకు వరకట్న దురాచారం పరిష్కారం అవ్వదని నా నమ్మకం.

— ప్రియశ్రీ

పొన్నూరు

వరకట్న నిర్మూలన

నేటి సమాజంలో స్త్రీకి ఎందుకు స్వాతంత్ర్యం లేకుండాపోతోంది? జీవిత మంతా మగవాడు మోయలేని బరువును భరించలేని భార్య తలను స్త్రీ మోస్తున్నది. అవాధ్రమములో వుండే అమ్మాయిని అవిమానించి, అరాదించి భార్యగా స్వీకరించే మగవాళ్ళపున్నారా? వుంటే దేవుడే అవుతాడు. వరకట్న నిర్మూలన కార్యక్రమాలని మగవాళ్ళు చేపట్టాలి. ఇదే ప్రస్తుత సమస్య

— పి. చౌడప్ప

అనంతపురం

ఆహార పదార్థాల తయారీ

నేటి విజ్ఞాన శాస్త్రవేత్తలు-వియ్యాన్నె

తక్కువగా తడగడం వలన, అన్నం గంజి వార్చడంవలన, కూరగాయలను వుడికించి నీళ్ళను వడపోయడం వలన బలకరమైన పదార్థాలన్నీ వ్యర్థంగాపోతున్నాయని, ఇట్టి ఆహారం వలన శరీరానికి పుష్టికలగదనీ, అందుచేత అన్నం గంజి వార్చకనే వండుకోవాలనీ, కూరలను చాలా కొద్దినీళ్ళలో ఉడికించుకొని నీళ్ళు వండకుండానే వక్వం చేసుకోవాలనీ చెబుతున్నాడు.

కానీ ఆయుర్వేదం వైద్యానికి విపరీతంగా వివరిస్తూంది. అన్నంవండవలసిన పద్ధతి అష్టాంగ సంగ్రహంలోనిట్లు తెలుపబడింది.

ముద్గాతః ప్రస్తుతః స్విన్నో -
ఉత్యక్తోష్మా చాదనో లఘుః॥
పీపరీతోగుడుః, క్షీర
మాంసాద్యైర్యశ్చ సాధితః॥

బియాన్ని బాగా కడిగి, ఉడికించి, గంజిని వార్చి మరల కొంతసేపు వేడిమీదుంచి దించబడి తయారైన కొద్ది వేడిగా యుండు అన్నమే తేలికగా జీర్ణమౌతుంది. ఇట్లు గాక బియన్నెక్కువ తడగకా గంజి వార్చకా వండబడిన అన్నం, అలాగే పాలు, మాంసం మొదలగు వానిని చేర్చి వండబడిన అన్నం, తేలికగా జీర్ణంకాదు సుశ్రుత సంహితములో బియ్యం కూరగాయలను వండు పద్ధతిట్లు తెలుపబడినది.

స్విన్నం నిష్పీడితం కాసం
హితం స్యాల్ స్నేహ సంస్కృతమ్

బాగా ఉడికించి, పిండి, నెయ్యి లాంటి చమురు పదార్థాన్ని చేర్చి వండబడిన కూరగాయ వంటకమే హితమైనది.

కందిపప్పు, పెసల పప్పు లాంటి పప్పు దినుసులను గూడా కొంతసేపుంచి పొట్టుదీసి ఉడికించి వాడుకోవాలని సుశ్రుతసంహితములోనే విట్లు తెలుపబడింది.

నుస్నిగ్ధోనిస్తుషోర్ధృష్టః
ఈషద్ సూపోల్పఘుర్విదాహః॥

నేడు జీర్ణకళయినికి పంపబడిందిన వ్యాధులే ఎక్కువగా సంభవించుటకు కారణం ఆహారపదార్థాల తయారిని ఆయుర్వేదం చెప్పిన విధానాన్ని అనుసరించి చేయక పోవడమే అనడం సాహసం కాదు.

-ఆయుర్వేద శిరోమణి

రాజరాజేశ్వర శర్మ

-డా॥ కె. కుసుమకుమారి

"అరణ్యకాండ, కెప్టెన్ నాగార్జున" చిత్రాల పాటలరికార్డింగ్

అరణ్యకాండ రికార్డింగ్ ఫొటో మరియు కెప్టెన్ నాగార్జున తొలిపాట రికార్డింగ్

ఉషోదయా ఎంటర్ ప్రైజెస్ పతాకంపై ప్రముఖ నిర్మాత యస్. సుధాకరరెడ్డి నాగార్జున అక్కినేని కథానాయకుడుగా నిర్మిస్తున్న "అరణ్యకాండ" వర్ణచిత్రం తొలిపాట రికార్డింగ్ జనవరి 16న విజయాడీలక్స్ థియేటర్‌లో జరిగింది.

"ఇదే అరణ్యకాండ...గిరిజన
జీవన రక్షణకాండ
ఇదే అరణ్యకాండ"

అంటూ సాగిన టైటిల్ పాటను వేటూరి వ్రాయగా దాసు పాడారు. అదే రోజున వేటూరి వ్రాసిన మరో గీతం "ఖాళీల్లిగా మదిలల్లగా" అనే పాటను వి. కుమార్ పాడగా రికార్డ్ చేసారు.

ప్రముఖ రచయిత కొమ్మనాపల్లి గణపతిరావు వ్రాసిన బహుళ ప్రజాదరణ పొందిన "అరణ్యకాండ" నవలను కొద్దిపాటి చేర్పులు... మార్పులతో క్రాంతికుమార్ చిత్రీకరణ చేయనున్నారు.

అతిత్వరలో షూటింగ్ ప్రారంభం కానున్న యీచిత్రంలో నాగార్జున పారెస్ట్ ఆఫీసర్‌గా నటించనుండగా కల్పన అనే నూతన కథనాయకి యీ చిత్రం ద్వారా పరిచయం కాబడ్తుంది. రాజేంద్రప్రసాద్, ప్రభాకరరెడ్డి, కన్నడ ప్రభాకర్, తులసి, సంయుక్త, అన్నపూర్ణ, బేబి అను మరియు రాధిక ముఖ్య తారాగణం.

కొమ్మనాపల్లి గణపతిరావు, గణేష్ పాత్రో, వేటూరి, చక్రవర్తి, హరి అనుమోలు, వి. రంగారావు, కృష్ణ, కనగాల జయకుమార్, నాగేంద్ర, జయదాసు, బత్తుల నాగేశ్వరరావు, మురళీకృష్ణ సాంకేతికవర్గం.

కాశ్మీర్ లో "కెప్టెన్ నాగార్జున"

హిట్ చిత్రాల సంస్థ... భారీచిత్రాల నిర్మాత జగపతి రాజేంద్రప్రసాద్ అక్కినేని తనయుడు నాగార్జున కథానాయకుడుగా నిర్మిస్తున్న "కెప్టెన్ నాగార్జున" షూటింగ్ యీచిత్రంలో రాజేంద్రప్రసాద్, గొల్లపూడిమారుతీరావు, సూరజ్‌ప్రసాద్, శుభలేఖ సుధాకర్, శ్రీలక్ష్మి ముఖ్య నటవర్గం,

ఆత్రేయ మాటలు...పాటలు సమకూర్చుతున్న యీ చిత్రానికి చక్రవర్తి, నవకాంత్, శంకర్, ఎ.సంజీవి, సురేష్ కుమార్, రాజా, ప్రకాష్ ముఖ్య సాంకేతిక వర్గం, కథ...స్క్రీన్‌ప్లే...దర్శకత్వం- వి.వి. రాజేంద్రప్రసాద్.

- జగన్

సినిమా వార్తలు

తొలిపాట రికార్డింగ్ జనవరి17న ప్రసాద్ స్టూడియోస్ కీలక్స్‌థియేటర్‌లో జరిగింది. "నువ్వు నేను ఎవరంట...

ఎన్నో జన్మల జంటంట
నేను నువ్వు పుట్టకముందు...
ప్రేమేలేదంట అ పేరేలేదంట"

పాటలోని పల్లవివిబట్టే చెప్పొచ్చు యీ పల్లవి ఆత్రేయ కలంనుంచి పుట్టిందని. యీ చక్కని పాటను వి. కుమార్-బాలసుబ్రహ్మణ్యం మధురంగా పాడారు. నాగార్జున- నూతన నాయకి ప్రవంతిపై యీపాట చిత్రీకరణ జరుగుతుంది.

"ఫిబ్రవరి 20 నుంచి మార్చి 15 వరకూ కాశ్మీర్... గుల్మార్గ్, శ్రీనగర్‌లలోనూ. ఏప్రిల్ 10 నుంచి 20 వరకూ జరిగే మరో రెండు షెడ్యూల్స్ హైద్రాబాద్‌లో జరిపి చిత్రనిర్మాణం పూర్తి చేస్తాము. రొమాంటిక్ విత్ ఫామిలీ తరహా చిత్ర కథాంశమిది." అని అన్నారు చిత్రనిర్మాత... దర్శకుడు వి.వి. రాజేంద్రప్రసాద్.

నాగార్జున- ప్రవంతి జంటగా నటిస్తున్న ఈ చిత్రానికి చక్రవర్తి, సంగీతం సమకూర్చుతున్నారు.

ధాన్యాది వ్యాపారాలు ప్రభుత్వం చేపడితే?

పాలకొల్లు, జనవరి 28: వ్యవసాయానికి సంబంధించిన ధాన్యం మొదలగు వ్యాపారాలను రాష్ట్ర ప్రభుత్వమే చేపట్టితే రాష్ట్ర ప్రభుత్వానికి ఆదనపు వనరులు చేకూరుతాయని దీనివలన 50 శాతం ఆదాయం అదనంగా వస్తుందని ఇలా కాకుండా మిల్లర్ల దగ్గర కిలో 2 రూపాయలు దియ్యం కొనుట వలన రాష్ట్రానికి రు. 200 కోట్లు నష్టంవస్తుందని రాష్ట్ర రైతు సంఘ ప్రధాన కార్యదర్శి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు ఇక్కడ తెలిపారు.

క్వింటాల్‌కు రైతుకు రు. 175 కనీసం మద్దతు ధర ఇస్తేగాని అతనికి గిట్టదని అన్నారు. ఏ ప్రభుత్వం అయినా స్వయంపోషకత్వం ఏర్పాటు చెయ్యాలని వ్యక్తిగతకారణంకు భద్రత కల్పించాలని అయన అన్నారు.

శ్రీ యన్.టి.ఆర్ చేసిన వాగ్దానాలు భగ్నం చేసుకుంటే శతృత్వం పెంచుకోవటమే అవుతుందని. ఆయన అన్న మాటలు చేస్తే మా మిత్ర పక్షాలు అన్ని విధాలా ఆయనకు తోడ్పాటు ఉంటుందని కాని ఆయన పోలీసు బిల్లు, ప్రెస్ బిల్లు రైతులకు అరిక పనులు లాంటి సమస్యలు పెంచుకొని అర్థరహితమైన, చట్టరహితమైన పనులు చేయటం తప్పదారి చేపట్టుతూ నాణ్యతలేని జనతా చీరలకు కొన్న కోట్లు బడ్జెట్టే ప్రయోజనం కంటె నిష్ప్రయోజనం ఎక్కువగా జరుగుచున్నదని ఆయన తీవ్రంగా విమర్శించారు.

ఈ సమావేశంలో సి.పి.ఐ నాయకులు శ్రీ నెక్కంటి సుబ్బారావు, శ్రీ రామలింగేశ్వరరావు ప్రభృతులు పాల్గొన్నారు. (క)

తిరుమల కాటేజీలలో వేడినీటి సమస్య

తిరుమల, జనవరి 28: ఇక్కడికి శ్రీవారి దర్శనార్థం వచ్చే యాత్రికుల సౌకర్యార్థం నిర్మించిన కాటేజీలలో కొన్ని, పది రూపాయల కాటేజీలు ఉన్నాయి. అక్కడ వేడినీటి సదుపాయం లేనందున గది అద్దెకంటేవేడినీటికై పెట్టే ఖర్చు అధికంగా ఉంటోంది. తిరుమలలో చలి అధికమనే సంగతి తెలిసినదే కదా!

తనుక టి.టి.డి అధికారులు ఈ కాటేజీలలో హీటర్లు బిగిస్తే మంచిదని యాత్రికుల కోర్కె. చలి నీలాలు సమర్పించుకున్న వారికి కూడా వేడి నీరు సమస్యగానే ఉంది. (క)

గూడెం ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం

తాడేపల్లి గూడెం, జనవరి 28: స్థానిక ప్రెస్‌క్లబ్ సర్వసభ్య సమావేశం ఇటీవల ఎ.పి.డబ్ల్యు.జె జిల్లా శాఖ కార్యవర్గ సభ్యులు డి. సోమ సుందర్ అధ్యక్షతన జరిగింది. ఈ దిగువ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు శ్రీ జానపల్లి సుబ్బారావు, కార్యదర్శి శ్రీ టి. యమ్. ఆర్. వర్మ, కోశాధికారిగా షేక్ బాదర్ మొహియుద్దీన్, సభ్యులుగా డి. సోమ సుందర్, ఎస్. సూర్యనారాయణరాజు. వారిలో ఎన్నారు. (క)

పామర్రు మండలంలో ఆహార సంఘాలకై విజ్ఞప్తి

పామర్రు, జనవరి 28: పామర్రు మండలంలో రెండు రూపాయల పథకం సక్రమంగా పనిజేసేందుకు మండల పరిధిలోను, గ్రామ పరిధిలోను ఆహార సంఘాలను ఏర్పాటు చేయవలసిందిగా పామర్రు మండల తెలుగుదేశం పార్టీ సమావేశం నిర్ణయించారీర్మానించింది.

ఇటీవల ఇక్కడి సమావేశమయిన మండల పార్టీ అధక తీర్మానాలను ఆమోదించింది. పామర్రు గ్రామంలో ముర్చుగ పెన్షన్లు, కుటుంబ రేషన్కార్డు అప్లికేషన్లను నెలరోజులలోగా ప్రభుత్వాన్ని కోరుతూ పలు తీర్మానాన్ని ఆమోదించారు.

సమావేశానికి మండల పార్టీ అధ్యక్షుడు శ్రీ పెద్ద వీరభద్రరావు అధ్యక్షత వహించారు.

మండల కార్యదర్శి శ్రీ బడే చంద్రశేఖరరావు, సంయుక్త కార్యదర్శులు శ్రీ కె. నాంచారయ్య, శ్రీ కె. చెంచ్రప్రసాదరెడ్డి, శ్రీ జి. హనుమంతరావు, శ్రీ పి. మోహన్‌దాస్, శ్రీ యస్. పద్మనాభం, శ్రీ యస్. ఎం.ప్రభాకరరావు, టి. మోహన రెడ్డి, శ్రీ కె. నీలయ్య, శ్రీమతి తమ్మల జయప్రద, శ్రీ దాసరి లింగారావు ప్రభృతులు తీర్మానాలను ఆమోదించిన వారిలో ఎన్నారు. (క)

జ్యోతిష్య శాస్త్రవేత్త సలహా సమాధానాలకు ప్రశ్న పంపువారు జతపరచవలసిన కూపన్

పంపించవలెను

జనన తేది, సమయం
జనన ప్రదేశం
జనన కాలం దశా శేషం సం. నె. రో.

రాశి | అంశ

ప్రశ్న :
.....
.....
.....

పేరు.....
ఊరు.....

ఆంధ్రపత్రిక పాఠకులకై చక్కటి అవకాశం!

కళానివేదిక

ఉచిత సమాచారం

విశ్వబ్రాహ్మణ కులం, మంచి సాంప్రదాయం, గౌరవనీయమైన కుటుంబానికి చెందిన అందమైన యువ వడుడికి, వధువు కావలయును. వయస్సు 24 సం॥లు 10వ తరగతి వరకు చదువుకొన్న వాడికి. ఉద్యోగం లేకవ్యాపారం చేయుచుండగలవారి కుమార్తెకు వివాహం చేసుకొనుటకు స్తోమత గలవారు సంప్రదించవచ్చు. కుల, మత, కట్న ప్రసక్తి లేదు వివరములకు సంప్రదించండి లేక తెలియపరచవలయును. బాక్సు 2753, ఆంధ్రపత్రిక, విజయవాడ

* * *

బ్రాహ్మణ, అడువేల నియోగులు, వడునివయసు 32 సం.లు బి. కాం. ఇంగ్లీషుహయ్యర్ వు లీడ్డులైబ్రాత్కాలిక వుద్యోగం చేస్తున్నాడు. హరితస గోత్రం, సనాతన వంశం. 5"6 ఎత్తు తగ అబ్బాయికి వుద్యోగస్తురాలై ఇదే కులమునకు చెందిన సనాతనదాబావంతులైన 24 సం.లోపు వధువు కావలెను. బాక్సు నెం. 2754, ఆంధ్రపత్రిక, విజయవాడ

* * *

28 సం॥లు వయస్సుకలిగి, పదవ తరగతిస్థాయి చదువు కలిగి, భాషాప్రవీణ స్థాయైన కాశ్యపస గోత్రం అయవేల నియోగి బ్రాహ్మణకన్యకు, అదే కాశకు చెంది, తగిన విద్యార్హతలు కలిగి, గవర్నమెంటులోగాని, యేఇతర ప్రయివేటు సంస్థలలోగాని, నెలకు వెయ్యి రూపాయలకుపైన సంపాదించుచున్న, స్థిరమైన ఉద్యోగము గల వరకు కావలెను వివరాలకు బాక్స్ నెంబరు 2755. ఆంధ్రపత్రిక, విజయవాడ-3

* * *

బి. టెక్ ఐ. ఐ. టి. ఇండియా, యంటెక్ అమెరికాలో చదివి అమెరికాలో ఇంజనీరుగా పనిచేయుచూ నెలకి 40వేల రూ॥లు సంపాదించుచున్న 26 సంవత్సరములు వయస్సుకలిగి 5 అడుగుల 3 అంగుళములు ఎత్తు కలిగిన అందమైన ఇంజనీరు కాపు వడునికి యం. బి. బి. యస్/ బి. ఇ/ బి. టెక్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజనీరు యం. యస్. సి/ యం. బి. ఏ చదివిన అందమైన కాపువధువు కావలెను. బాక్స్ నెంబరు 2756, ఆంధ్రపత్రిక, విజయవాడ-3

* * *

అందము గుణముకలిగి, ఏ దురలవాట్లు లేని టైలరింగ్, కారు మెకానిక్ పని వచ్చిన -5 అ. 6. అం. పొడవు 30 సం॥ వయసుకల్గి, మద్రాసులో వుంటున్న ఆంధ్రా బలిజనాయుడు యువకునికి - యువతి వధువుగా కావలెను. వెంటనే "రిజిష్టరు మ్యారేజ్" చేసుకోదగును, లేదా వధువు తరపున (పెద్దలు) తల్లి తండ్రులు ఘనంగా పెళ్ళి జరిపించిన అభ్యంతరంలేదు. కులం మతం భాషాఆస్తిపాస్తులులేవు: ఫోటో వివరాలతో రాయండి బాక్సు 2757, ఆంధ్రపత్రిక, విజయవాడ-3

* * *

చక్కని సాంప్రదాయము, తెల్లని రంగు 5.16 ఎత్తు అందముగల, 28 సం॥ బి. ఎ డిప్లమాచదువుకున్నదానికి, ఇంటి పనులలో చక్కని ప్రావీణ్యము గల బ్రాహ్మణవధువుకు వశిష్టగోత్రము కాని వడుడు కావలెను. సంప్రదాయ కుటుంబమునకుచెంది ఉద్యోగము చేస్తున్న వడుడు కావలెను. ఏ దాదరబందిలేని పునర్వివాహము చేసుకోదలచిన వడుడు అయిన పర్వాలేదు. బాక్సు నెం 2758, ఆంధ్రపత్రిక, విజయవాడ-3

గర్భిణి స్త్రీలకు ఆర్థిక సహాయం

పెడన, జనవరి 28: 8,9 మాసాలున్న గర్భిణీ స్త్రీలకు ప్రసవించిన తదనాత మొదటి నెలకూ, మొత్తం మూడు నెలలకు, నెలకు రు. 40 చొప్పున పుచితంగా జిల్లా స్త్రీ సంక్షేమ అధికారిణి ద్వారా పనియార్డరు రూపంలో పంపుతున్నట్టు పెడన మండల రెవిన్యూ అధికారి శ్రీ అన్నాజీరావు తెలియజేశారు.

కులంతోనిమిత్తంలేకుండా ఆర్థికంగా వెనుకబడిన వ్యవసాయ స్త్రీ కూలీలకు అదీ 1, 2 కాన్పులకు మాత్రమే ఈ పథకం అమలులో వుంటుందని అయన చెప్పారు. (క)

పెడన, జనవరి 28: పెడన మండలంలోని కమలాపురం, చెన్నూరు, నందిగామ, కొంకేపూడి, చేపేంద్ర, పెనుమర్లి, పుల్లపాడు గ్రామాల్లో గ్రామీణ క్రాంతి పథం క్రింద 20 పథకాలు చేపట్టనున్నట్టు, ఈపథకాలకోసం రు. 15 అక్షల బడ్జెట్ చేయనున్నట్టు మండల రెవిన్యూఅధికారి శ్రీ అన్నాజీరావు తెలియజేస్తూ, ఈ పథకాలు గ్రామాల్లోవున్న తెలుగుక్రమ దళంవాడ విర్వ హిస్తారని కూడా చెప్పారు. (క)

మజ్లిస్ అభ్యర్థుల జాబితా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 28 :

నగర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయటానికి ఎంపిక చేసిన 61 మంది అభ్యర్థుల జాబితాను మజ్లిస్ పార్టీ విడుదల చేసింది. ఈసారి మజ్లిస్ పార్టీ తమ అభ్యర్థులుగా ఏడుగురు హిందువులను కూడ ప్రకటించింది.

తదితర్లు భారీగా అభ్యర్థుల వివరాలివి-

బండారాహిల్స్-శ్రీమతి పి. జి. యా. పురాని హవేలీ-సయ్యదా యాసపుస్నీపా ఆజంపురా-శ్రీమతి నర్గిస్ పాతిమా. పురానాపుల్-శ్రీమతి షహీదా బేగం. జంబర్ గూడ-మహమ్మద్ బహదుర్ ఖాన్. దాదుల్‌షిషా-శ్రీమతి సాదత్ జెహాన్‌రజ్వీ. షాలిబండ-మహమ్మద్ పయసుద్దీన్. పత్తర్‌గట్టి-అబ్దుల్లా బిన్‌అలీ బలాలా. విజయనగర్-మహమ్మద్ అబ్దుల్ బాసిత్. అర్బాబ్‌దాగ్-డా. ఎహతేషాం అలీ. సుల్తాన్ షాహి-మహమ్మద్ ఉస్మాన్ షహీద్ బోలక్‌పూర్-మహమ్మద్ ఇస్మాయిల్ అహ్మద్. రెడ్‌హిల్స్-నియాజ్ మహ్మద్ ఖాన్. యుషీరాబాద్-సయ్యద్ అప్రాసిరాబాదీ రియాసత్‌నగర్-ముంతాజ్ అహ్మద్‌ఖాన్. ఇమ్లి బన్-హజ్జా బిన్ ఒమర్ మైసారం-హసనుమంద (ఎస్.టి.). పాత మలక్‌పేట - సయ్యదు అబ్దుల్‌హక్ నదీర్. జియాగూడా - ఎ. సత్య నారాయణ. పంజాగుట్ట - ఎ. ప్రేమకుమార్(ఎస్.సి.) తిలక్‌నగర్ - ఆర్. సురేందర్. చిలకలగూడ - మహమ్మద్ అబ్దుల్‌అజీజ్. బార్కాస్ - మీర్ అబ్బీకర్ అలీ. గుల్జార్‌హౌస్ - రమేష్ కుమార్. కార్వాన్ ఎం.డి.మిస్కీన్. దార్మిసార్. - గులామ్‌గౌస్ ఖాన్. యాకుత్‌పురా - సయ్యద్ రెహ్మత్‌హుసేన్ జైదీ. అంబర్‌పేట - అక్రముద్దీన్ ఖాన్. ఎర్రగడ్డ - జానీమియా. దబీర్‌పురా - అహ్మద్ పాషా ఖాద్రీ. ఆగాపురా. ఎం. బి. శివరాజ్ (ఎస్.సి). సోమాజీగూడ - రియాసుద్దీన్ నిద్దికి. బారిస్‌గూడ - సయ్యద్ రజాక్‌అలీ. యూసఫ్ గూడ - యూసఫ్ హుసేన్. ఏల్లారెడ్డిగూడ - హుసేన్ షహీద్. కాచిగూడ - బి. ఆలోక్ (ఎస్.సి) జంగంమెట్ - అలంపాటిపోచయ్య. హుసేనీ అలం - ఎం.ఎ. గఫార్. జహనుమా - గులాం మహ్మద్. బింతల్‌బస్తీ - కె. ప్రకాశరావు (ఎస్.సి.). గోల్కొండ - గులాం మొయినుద్దీన్‌ఖాన్. అనీస్‌నగర్ - మీర్జాఅసదుల్లా బేగ్. మాదన్నపేట - ఖైరుల్ ముబీన్. మూసారాంబాగ్ - మహ్మద్ బాజుద్దీన్. ఖైరతాబాద్ - అబ్దుల్ సత్తార్. దూధ్‌బౌలీ - ఎం.ఎ. బాసిత్. తాడ్బన్ - ఖాజా వహీదుద్దీన్ పాషిక్. కాజీపురా - ఆయేషాసుల్తానా మౌలాలీపురా - నూరున్నిస్సా షాకిర్. నాంపల్లి - నజీరుద్దీన్. నుల్లేపల్లి - కౌసర్ రహమాన్. మెహదీపట్నం - షజహరుద్దీన్ అలీఖాన్. అహ్మద్‌నగర్ - నయీద్. లంగర్‌హౌస్ - అహ్మద్. సీతారామ్‌బాగ్ - వహీద్. అలియాబాద్ - హఫీజ్ అబ్దుల్ బాసిత్. జాంబాగ్ - ఖాన్ మహమ్మద్ ఖాన్. గన్‌ఫౌండ్రి - జహ్రా తాజ్. మురాద్‌నగర్ - విరాసత్ రసూల్ ఖాన్. బేగంపేట - కె. రమేష్ (ఎస్. సి). శనివ్రీ వాడీ అలీ బేగ్ - అబ్దుల్ రెహ్మాన్.

యు. పి. ప్రతిపక్ష నాయకుని అరెస్ట్

లక్నో, జనవరి 28

విధానసభ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ములాయంసింగ్ యాదవ్‌ను మరో 12 మంది కార్యకర్తలను హజరత్‌గంజ్ క్రాసింగువద్ద "రాస్తారోకో" సందర్భంగా అరెస్టు చేశారు.

పోలీస్ అధికారులతో మాట్లాడుతూ శ్రీ యాదవ్ తమపార్టీ కార్యకర్తలు 500 మందిని రాష్ట్ర రాజధానిలో ఇప్పటివరకు అరెస్టు చేశారని తెలిపారు. పోలీసులు దౌర్జన్యాలు జరిపారని చెప్పారు. మాజీ ఎం.ఎల్.ఎ. శ్రీ హీరాలాల్ కూడా దౌర్జన్యానికి గురయినట్లు వెల్లడించారు.

వివిధ జిల్లాలలోనుండి లోక్‌దళ్ సాగించిన ఈ ఆందోళన పరిచిందని, ట్రాఫిక్ స్తంభించి పోయిందని తెలియజేశారు. నరోజినినగర్‌లో అరెస్టు చేసిన కార్యకర్తలను ఆలంబాగ్ పోలీసు స్టేషన్‌లో హింసించినట్లు శ్రీ యాదవ్ వివరించారు. నగరంలో కొన్నిచోట్ల రోడ్లపై వాహనాలు కనుపించాయి. ఆందోళన అణచివేయడానికి ప్రభుత్వం దమన నీతి అనుసరించిందని ఆందోళన మాత్రం శాంతియుతంగానే సాగిందని అన్నారు. పార్టీ వర్గాలవారు 12 మంది శాసన సభ్యులు, వేయిమంది కార్యకర్తలు అరెస్టయ్యారని తెలిపారు.

పార్టీ సభ్యులను, కార్యకర్తలను వారి స్థలాలో పోలీసులు చొరబడి నిర్బంధం లో తీసుకెళ్లారని ఆరోపించారు.

కాన్పూర్‌లో ఎం. ఎల్. సి. శ్రీ హర్ మోహన్‌సింగ్, నగర లోక్‌దళ్ అధ్యక్షులు శ్రీ శ్యాం మిశ్రాసహా 100 మంది కార్యకర్తలు అరెస్టయ్యారు.

ముఖ్యమంత్రి వితరణ

హైదరాబాద్, జనవరి 28 :

విశాఖపట్టణం జిల్లా బుచికొండనివాసి శ్రీ టి. అప్పారావు వైద్యసహాయ నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ.2500ల మొత్తాన్ని రాష్ట్రప్రభుత్వం మంజూరు చేసింది.

శ్రీ అప్పారావు నిజాం ఆర్థోపెడిక్స్ స్పెషాలిటీస్ సంస్థ ఓపెన్ హార్ట్ సర్జరీ చేయించుకోవలసి ఉంది.

ప్రస్తుతానికి గట్టెక్కిన థాచర్

లండన్, జనవరి 28 :

బ్రిటన్‌కు చెందిన ఏకైక హెలికాప్టర్ తయారీ కంపెనీ "వెస్ట్‌లాండ్సు"ను తీవ్ర ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు విహారం కలిగిస్తూ ఒక ప్రభుత్వ పత్రం పత్రికలకు ఎక్కడంపై జరుగుతున్న దుమారం నుంచి బ్రిటిష్‌ప్రధాని శ్రీమార్గరేట్ థాచర్ తప్పించుకున్నారు.

ఈ సమస్యపై పార్లమెంటు అత్యవసర సమావేశంలో ప్రతిపక్షం విమర్శలకు అమె గట్టిగా,సవివరంగా సమాధానం ఇవ్వడమేగాక 379-219 ఓట్లతేడాతో తన వైఖరికి పార్లమెంటు ఆమోదం పొందారు.

శ్రీమతి థాచర్‌కు కన్సర్వేటివ్‌పార్టీలో అమె వ్యతిరేకులు కూడా ఓటింగు సమయంలో అండగా నిలబడ్డారు.

వెస్ట్‌లాండ్స్ వ్యవహారం శ్రీమతి థాచర్ మంత్రివర్గాన్ని అల్లకల్లోలం చేసింది. 17రోజులక్రితం ప్రభుత్వ పత్రం బయటకి విడుదల చేసిన వాణిజ్యం, పరిశ్రమల మంత్రి శ్రీ లియోన్ బ్రిటన్ రాజీనామా చేశారు. ఈ వ్యవహారంలో శ్రీమతి థాచర్‌తో భేదాభిప్రాయం వచ్చి రక్షణమంత్రి శ్రీ మైకల్‌హెసెల్‌టైన్ రాజీనామా చేయడంతో ఈ గొడవ ప్రారంభమైంది. పార్లమెంటు చర్చ సందర్భంగా శ్రీ హెసెల్‌టైన్ కూడా శ్రీమతి థాచర్‌కు అండగా నిలబడటం ఒక విశేషం.

బ్రిటిష్ పొలిసిటర్ జనరల్ సర్ పాట్రిక్ కెహ్యూ వ్రాసిన ఒక లేఖ రక్షణ మంత్రి బ్రిటన్ కార్యాలయం విడుదల చేసింది. వెస్ట్‌లాండ్స్ కంపెనీని నిలబెట్టడానికి ఒక అమెరికా కంపెనీ, ఒక యూరప్ కంపెనీ చేసిన వ్యాపార ప్రతిపాదనల గురించి శ్రీ బ్రిటన్ గైకొన్న నిర్ణయం బాధిత్యాన్ని సాధించటం జనరల్ తన లేఖలో ప్రశ్నించారు.

ఈ లేఖను పత్రికలకు అందించే ముందు తనను సంప్రదించలేదని శ్రీమతి థాచర్ పదేపదే చెప్పారు. ప్రతిపక్షాలు ఈ మాట నమ్మడం లేదు. అధికారుల మధ్య అవగాహన లోపంవల్లనే ఇది జరిగిందని శ్రీమతి థాచర్ తమ ప్రసంగంలో చెప్పారు. లేఖ విడుదలకు శ్రీ బ్రిటన్ ఉత్తర్వు చేశారని తనకు ముందుగా తెలియదని ఆమె అన్నారు. అయితే ఈ వ్యవహారంలో జరిగిన పొరపాట్లకు ఆమె విచారం వెలిబుచ్చారు.

చర్చను ప్రారంభించిన ప్రతిపక్ష నాయకుడు శ్రీ నీల్‌కిన్నాక్, ప్రధానికి ఈ వ్యవహారం తెలియదంటే ఎవరూ నమ్మరని అన్నారు. అబద్ధాలు, మోసం, తప్పించుకునే ప్రయత్నాలుచేసి చిన్న విషయాన్ని ప్రభుత్వం ఇంతపెద్దదిచేసిందని ఆయన విమర్శించారు.

పార్లమెంటులో శ్రీమతి థాచర్ ప్రకటనవల్ల అమె ప్రభుత్వం ప్రజల దృష్టిలో కొంత వరకూ పడువు నిలబెట్టుకున్నా ఈ వ్యవహారంలో అనేక ప్రశ్నలకు ఇంకా సమాధానం లభించలేదని,ఈ గొడవ ఇంతటితో ఆగదని పరిశీలకులు భావిస్తున్నారు.

ఎన్నికల తర్వాత చూడవలె...

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 28 :

అస్సాం శాసనసభ ఎన్నికల సమయంలో ప్రధానమంత్రి అభివృద్ధి పథకాలను ప్రకటిస్తే ఆక్షేపణ తెలిపిన రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి.ఆర్. హైదరాబాదు నగరపాలక సంస్థ ఎన్నికల సందర్భంగా కొత్త పథకాలను ప్రకటించడంవల్ల భారతీయ జనతాపార్టీ, ప్రధాన కార్యదర్శి శ్రీవెంకయ్యనాయుడు తీవ్ర అభిక్షేపణ తెలిపారు.

హైదరాబాదునగర అభివృద్ధిని కుంటుపరచడంలో కాంగ్రెస్ పార్టీతో తెలుగుదేశం పార్టీ పోటీ పడుతోందని శ్రీ వెంకయ్య నాయుడు విమర్శించారు.

హైదరాబాదు పాతబస్తీ అభివృద్ధిచెందకుండా ఉండడానికి మజ్లిస్ పార్టీయే ప్రధాన కారణమని ఆరోపిస్తూ, తమ పార్టీకి మజ్లిస్‌పార్టీ శత్రువులవ్వ ముస్లిములుకారని, ఎట్టి పరిస్థితులలోను తమ పార్టీ మజ్లిస్‌తో చేతులు కలిపే ప్రసక్తి లేదని శ్రీ నాయుడు స్పష్టం చేశారు.

శ్రీ నాయుడు మంగళ వారం పత్రికల వారితో మాట్లాడుతూ, ఎన్నికల్లో రిగ్గింగు జరుగుతుందనే భయం లేదుగానీ, అధికార దుర్వినియోగం జరుగుతుందనే అనుమానం ఉన్నదని చెప్పారు.

ప్రత్యేక అధికారులను తరచుగా బదిలీ చేసినందుకు కాంగ్రెస్‌పార్టిని తెలుగుదేశం విమర్శించిందనీ, గత 17 ఏళ్ళలో 16 మంది ప్రత్యేక అధికారులు బదిలీకాగా, అందులో తెలుగు సూపర్‌విజన్ పేడతో ఓట్ల కలెక్షన్‌కు తెరుగుతున్నారని ఆయన ఆరోపించారు.

ఎన్నికల కారణంగానే ప్రస్తుతం నీటి సరఫరా బాగా జరుగుతోందనీ, ఎన్నికలు అయిన మరుక్షణంనుండి నీటి సరఫరా మరింత తగ్గిపోగలదని ఆయన హెచ్చరించారు.

మజీదులు రాజకీయ బోధనా కేంద్రాలుగా తయారయ్యాయనీ గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం కూడా మజ్లిస్‌తో చేతులు కలిపారనీ, మళ్ళీ ఈ పార్టీలు యీ పని చేయవనే గ్యారంటీ లేదని అన్నారు.

తమ పార్టీ 91 జిల్లాలలో అభ్యర్థులను నిలిపిందని 9 చోట్ల ఇండిపెండెంట్లను బలపరుస్తుందని ఆయన చెబుతూ తమ పార్టీని ప్రజలు గెలిపిస్తారన్న ప్రగాఢ విశ్వాసాన్ని శ్రీ నాయుడు వ్యక్తపరిచారు.

మంచినీటి వైభోగమున్

దేశంపార్టి మూడేళ్ళ పాలనలో నలుగురు అధికారులు బదిలీ అయ్యారని ఆయన గుర్తు చేశారు.

ఓటర్ల జాబితాలలో అనేక అవకతవకలు ఉన్నాయని ఆయన అంటూ పైవిషయాలన్నింటిని తమపార్టి ప్రజల దృష్టికి తీసుకువెడుతుందని చెప్పారు.

నగరంలో నీటి సరఫరా పర్యవేక్షణకు 13మంది మంత్రులను నియమించడంవల్ల గూడా శ్రీ నాయుడు ఆక్షేపణ తెలుపుతూ ఇది అనైతికమన్నారు. ఇదంతా "ఎన్నికల స్టంట్" అంటూ పీడు వాటర్ బిల్లు రాజకీయ బోధనా కేంద్రాలుగా తయారయ్యాయనీ గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం కూడా మజ్లిస్‌తో చేతులు కలిపారనీ, మళ్ళీ ఈ పార్టీలు యీ పని చేయవనే గ్యారంటీ లేదని అన్నారు.

పందానికి తప్పత్రాగిన ఇద్దరు మిత్రుల సహగమనం

వరంగల్, జనవరి 28 :

ఎవరు తక్కువ సారా తాగుతారో వారే సారాబిల్లు కట్టాలని వరుసు పెట్టుకొని ఇద్దరు యువకులు తమ ప్రాణాలనే తీసుకున్నారు.

రిజర్వాక్కో బొడ్డు నారాయణ (26) మున్సిపాలిటీలో పనిచేసే లింగయ్య (35) గత 27వ తేదీ సాయంత్రం పందెం వేసుకొని మరో ఇద్దరిని మధ్యవర్తులుగా పెట్టుకొని ఒక్కొక్కడు ఒక లీటర్ సారా త్రాగాడు.

లింగయ్య రాత్రి 10 గం॥కు ఎం.జి. హాస్పిటల్లో మరణించగా నారాయణ రాత్రి యింటికివెళ్ళి పడుకున్నాడు కాని ఎప్పుడు మరణించిందీ తెలియదు.

లింగయ్యకు భార్య, కూతురు, కొడుకు వున్నారు.

నారాయణకు భార్య ముగ్గురు కొడుకులు వున్నారు.

మట్వాడా పోలీసులు కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. (కం)

వెట్టి విముక్తులకు వంద గృహాలు

బోధన్, జనవరి 28 :

వెట్టి విముక్తులకోసం కారేగాంలో చేపట్టిన వందయిండ్ల నిర్మాణం పూర్తయిందని బోధన్ ఆర్డీవో కలెక్టరు శ్రీ పి. సుబ్రమణ్యన్ రిపబ్లిక్ దినోత్సవ సమావేశంలో తెలిపారు. శ్రీ సుబ్రమణ్యన్ స్థానిక జూనియరు కాలేజీ మైదానంలో జాతీయజెండా ఎగురవేశారు. హరిజనుల కోసం డివిజనులో 200 పేద్యపు బావులు మంజూరయ్యాయన్నారు.

దేశాభివృద్ధి కోసం అందరూ కలిసి కట్టుగా పనిచేయాలని సమితి అధ్యక్షుడు శ్రీ ఎ. నరేందర్‌రెడ్డి ఉద్బోధించాడు. మునిసిపల్ చైర్మన్ శ్రీ సుదుకరరావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాలు శ్రీ మూర్తి వీడియో కుచేలం మాట్లాడారు.

శతాధిక నాటక కర్త, నటుడు, దర్శకుడు డా. కొర్రపాటి గంగాధరరావు కాలధర్మం

హైదరాబాదు, జనవరి 28 :

ప్రముఖ నాటక రచయిత, నవలా కారుడు డా. కొర్రపాటి గంగాధరరావు సోమవారంనాడు బాపట్లలో కన్నుమూశారు. మరణించే నాటికి వయస్సు 66 అయినా చూచేవారికి 46 కు మించి కనిపించని గంగాధరరావు శారీరకంగానే కాక మానసికంగా కూడ సుదిమి ఎదగడు.

ఎన్ని ఇబ్బందులెదురైనా వాటినొక ప్రక్కకు నెట్టి సర్వదా ఉల్లాసంగా కనిపించే గంగాధరరావు కళాత్మక నాటక కర్త. ఆయన చారిత్రాత్మక నవలలు ఉన్నత ప్రమాణాలలోనేవున్నా వాటికి లభించవలసినంతటి ప్రచారం రాకపోవటానికి కారణం ఆయన నాటక రచయితగా మహోన్నత శిఖరాలకు ఎదగటమే కాని ఆ నవలల లోపంకాదు.

ఆంధ్ర దేశంలో బౌద్ధిక నాటకాలు రాజ్యంచేస్తున్న తరుణంలో బాత్పాహిక నాటకాలను ప్రోత్సహించటానికి ఆంధ్ర నాటక కళాపరిషత్తు పూనుకుంది. పరిషత్‌కు శ్రీ గంగాధరరావు మొదటిసారిగా తానువ్రాసిన "బంగారు సంకెళ్లు" నాటకను తీసుకు వెళ్ళటం, దానికి ప్రథమ బహుమతి రావటం జరిగింది.

ఆనాటి నుంచి గంగాధరరావు కలం నాటక, నాటకా రచనారంగంలో తిరుగు లేకుండా రాజ్యం చేసింది. దేశం నలుమూలలా ఆయన నాటకాలు ప్రదర్శింపబడ్డాయి. ఆయనచేత నాటకాలువ్రాయించుకోవటానికి బాపట్లవచ్చి నెలింతరబడి పడిగాపులు కానిన సమకాలీన నేతలు లెక్కకుమించిన సంఖ్యలో వున్నారంటే అతిశయోక్తి కాదు.

ఆయన నాటకాలు అనేకం కళా పరిషత్‌లలో బహుమతులు అందుకున్నాయి. ప్రజల మన్ననలు అందుకున్నాయి. ఆయన నాటకం చేపట్టిన సమాజమూ అందులో వేషంవేయని బాత్పాహిక నటుడూ కనిపించటం అరుదు.

గంగాధరరావు నాటకాలు పెద్ద సంఖ్యలో అమ్ముడుపోయాయి. సాహిత్య అవార్డుతో సహా పన్నాలు సంఖ్యా పెద్దదే కాని వాటివల్ల ఆయనకు మిగిలింది మానసికానందమేకాని ఆర్థికంగా శూన్యం. అందరు విజయమైన కళాకారులాగానే ఆయనకు డబ్బుచేసుకోవటం చేతకాదు. ఆయన కళాతృష్ణవల్ల డాక్టర్‌గా పంపాయించుకోవలసిన ధనాన్ని పెద్ద మొత్తంలో కోల్పోయాడు.

గంగాధరరావు రచయితేకాదు. మంచి నటుడు, దర్శకుడు, చాల మందికి ఆయన ఆదర్శపాలకు కూడ పోషించారని తెలియదు.

వృత్తిరీత్యా పశ్చిమ గోదావరి జిల్లా అయినా వృత్తిరీత్యా బాపట్లలో స్థిరపడ్డాడు. డాక్టర్‌గా రెండు చేతులా సంపాయిస్తున్న రోజుల్లో నాటక రచనలో, ప్రదర్శనలో పడ్డాడు.

గంగాధరరావు డిస్పెన్సరీలో "కళావని" నాటక సంస్థ ఆవిర్భవించింది. అంతేకాదు బాపట్లలోని ఆయన డిస్పెన్సరీ ఒక సాహిత్య, సాంస్కృతిక క్షేత్రంగా మారిపోయింది.

కళావని ద్వారా అనేకమంది బాత్పాహిక నటులు అత్యున్నత శిఖరాల నందుకున్నారు. సినిమాలలో హీరోలయ్యారు. గంగాధరరావు కూడా సినీ రంగంలో ప్రవేశించాడు. అక్కినేని నటించిన "ఇద్దరు మిత్రులు" రచయిత ఆయనే. బాగ్దాదు లాంటి సినిమాలలో కొంత భాగానికి హోస్టురచయిత కూడ. అయితేనేం? సినిమారంగంలో ఆయన ఇమడలేకపోయాడు.

ఆనలు విషయం ఆయనకు డబ్బు చేసుకోవటం చేతకాదు. అయితేనేం. బాత్పాహికనాగికరంగం అన్నది ఉన్నంతకాలం ఆయన సజీవుడే. ఆయన మాటలు మనకు వినిపించక పోయినా అనేక పాత్రల ద్వారా ఆయన మాటలు మనకే కాక ముందు తరాల వారికి సైతం వినిపిస్తూనే వుంటాయి. ఆయన నాటకాలు కలకాలం ప్రదర్శింపబడుతూనే వుంటాయి.

గంగాధరరావు నాటకాలకు ఇంతప్రాచుర్యం రావటానికి కారణం అవి సెలయేరులా జలజలా సాగిపోవటంమాట అటుంచి ప్రదర్శన సౌలభ్యంలో సాటిలేనివి కావటమే. అతితక్కువ బడ్జెట్‌లో అత్యంతంగా రక్తి కట్టించగల నాటకాలను పెద్ద సంఖ్యలో వ్రాసిన మరో రచయిత మనకు కనిపించడు.

ముఖ్యమంత్రి సంతాపం

ప్రముఖ నాటక రచయిత శ్రీ కొర్రపాటి గంగాధరరావు మృతి పట్ల ముఖ్యమంత్రి శ్రీ ఎన్టీరామారావు సంతాపాన్ని వ్యక్తం చేశారు.

తెలుగునాటక రంగానికి అపరిమితమైనంత సాహిత్యాన్ని సృష్టించిన మనశ్రీ కొర్రపాటిశే దక్కుతుందనీ, ఆయన సుమారు వందనాటకాలందాకా రచించారని శ్రీ ఎన్టీఆర్ పేర్కొన్నారు.

ఉత్తరప్రదేశ్‌లో రాస్తా రోకో విఫలం

లక్నో జనవరి 28

లోక్‌దళ్ ప్రారంభించిన రాస్తారోకో ఆందోళన ప్రభావం వాహనాల రాకపోకలపై ఎమంతగా కనుపించలేదని పోలీసు డి.జి. శ్రీ అగర్వాల్ చెప్పారు. ఆందోళన ప్రశాంతంగానే సాగిందనిఅయినా అధికారులు నిఘావేసి వుంచారని మీరట్, వారణాసి, అలహాబాదు, మొరాదాబాదు, గోరఖ్‌పూర్ జిల్లాలలో పరిస్థితిని కనిపెట్టి వుంటున్నారని తెలిపాడు.

మాతృశ్రీ మహిళా సూపర్‌బజారు పాలకవర్గం

అళ్ళగడ్డ, జనవరి 28 :

రుద్రవెళ్ళ మండలం యర్రగుంట్ల మాతృశ్రీ మహిళా సూపర్‌బజారు పాలకవర్గానికి ఎన్నికలు జరిగాయి.

ప్రెసిడెంటు - ముక్కర జయమ్మ, వైస్‌ప్రెసిడెంటు - కలువకొలను పద్మావతమ్మ, మేనేజింగు డైరెక్టరు - తలారి వెంకటమ్మ, కార్యవర్గ సభ్యులు - కె. సుబ్బమ్మ, రంగా వెంకటమ్మ, మద్దెల లక్ష్మమ్మ, పలారి రత్నమ్మ.

విద్యార్జనలో స్వయం పోషకత్వం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 28

తల్లిదండ్రుల పైన, స్కూలర్ షిప్పుల పైన ఆధార పడకుండానే తమ చదువును కొనసాగించటానికి వీలుగా విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు ఒక కమిషన్‌నుకూడ ఏర్పాటు చేసింది.

ఆంధ్ర రాష్ట్ర విశ్వవిద్యాలయాల జాతీయ సేవా పథకం యువజనోత్సవాలను ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు పై విషయాన్ని తెలిపారు. బానిస విధానానికి దూరంగా వుంటూ స్వైతన్యాన్ని ఊపిరిగా పీల్చవలసిన బాధ్యత విద్యార్థులందరి మీదా వుందని ఆయన పేర్కొంటూ విప్లవాత్మకమైన నూతన విద్యావిధానాన్ని అమలు పరచాలనేది తమప్రభుత్వ లక్ష్యమన్నారు. ఇలాటి విధానాన్ని అమలు పరచటానికి ముందుగా త్వరలోనే తాను విద్యార్థులందరితో చర్చలు జరుపుతానని ముఖ్యమంత్రి చెప్పారు.

ఎవరిపై ఆధారపడకుండా స్వతంత్రంగా తమ చదువుని విద్యార్థులు కొనసాగించటానికి విద్యార్థిదశలోనే కంగా పుంజుకోవటానికి ప్రభుత్వం ఎలాటి చేయూతనిస్తే బాగుంటుందో సూచించమని ఆయన మేధావులకు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ముగ్గురు వైస్ చాన్సలర్లతో కూడిన ఒక కమిషన్‌ను వేశామనీ వారినివేదిక అందిన వెంటనే కార్యక్రమాలను అమలు పరుస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

విశ్వవిద్యాలయాలలో అమలులో వున్న జాతీయ సేవాపథకానికి (ఎన్.ఎస్.ఎస్) పెట్టించే విధులలో 80 శాతం కేంద్ర ప్రభుత్వమే భరిస్తే బాగుంటుందని శ్రీ ఎన్టీఆర్ పేర్కొన్నారు.

సిద్ధాంతాలనేవి సమాజం నుండే ఉత్పన్నమవుతాయనీ ఆంధ్రప్రదేశ్‌ను ప్రగతిశీల రాష్ట్రంగా తీర్చిదిద్దవలసింది విద్యార్థులేనని పేర్కొంటూ ఎప్పటి మాదిరిగానే బ్రిటిషు బానిస విద్యావిధానంగూర్చి గడచిపోయిన 38సంవత్సరాల గూర్చి విమర్శించారు.

ఇప్పటివరకు డిగ్రీ కళాశాలలలోనే వున్న ఎన్.ఎస్.ఎస్. ను త్వరలో నే జూనియర్ కళాశాలలకు కూడ విస్తరిస్తామని ప్రస్తుతం రాష్ట్రంలో 85వేలమంది ఆర్థివిద్యార్థులు ఎన్.ఎస్.ఎస్‌లో వున్నారని సమావేశానికి అధ్యక్షత వహించిన విద్యాశాఖ మంత్రి శ్రీ వి.ముద్దుకృష్ణమనాయుడు తెలిపారు. ఈ ఏడాది ఎన్.ఎస్.ఎస్. కోసం రు. 1కోటి 10లక్షలు కేటాయించామనీ వచ్చే ఏడాది దానిని రు. 1కోటి 20లక్షలకు పెంచుతామని విద్యామంత్రిచెప్పారు. వచ్చేఏడు 92వేలమంది విద్యార్థులను ఈ పథకంలో చేర్చటానికి నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు.

అంతకుముందు హయ్యర్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ శ్రీ జి. గోపాలకృష్ణ చేసిన స్వాగతోపన్యాసం తెలుగుదేశం పార్టి కార్యకర్తచేసిన ప్రసంగంలా వుందని కొందరు విద్యావేత్తలు అసంతృప్తిని వ్యక్తంచేశారు.

"శేషో స్వదూషుల, పైశ్యన్య మూర్తులు,జాత్యుల్యమాన ప్రకాశ భరితుడు" అని ఆయన ముఖ్యమంత్రిని సంబోధిస్తూ తెలుగు గ్రామీణ క్రాంతి పథకం ఎన్.ఎస్.ఎస్. కు తలమానికం వంటిదని పేర్కొన్నారు. ప్రసంగం పూర్తయిన వెంటనే "జై తెలుగు నాడు-జైహింద్." అని "శ్రీ గోపాలకృష్ణ చెప్పాడు.

28 స్థానాలకు ప్రజాస్వామ్య తెలుగుదేశం పోటీ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు, జనవరి 28

హైదరాబాదు నగరపాలక సంస్థానికి వచ్చేనెలలో జరుగనున్న ఎన్నికలలో ప్రజాస్వామ్య తెలుగుదేశం 28 స్థానాలకు పోటీ చేస్తుంది.

ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ నాదెండ్ల భాస్కరరావు మంగళవారం తమ పార్టి అభ్యర్థుల జాబితాను, ఎన్నికల ప్రణాళికను పత్రికలకు విడుదల చేశారు.

ఈ పార్టికి చెందిన 30 అంతకంటే ఎన్నికల ప్రణాళికలో వందగజాల లోపు స్థలంలో ఇళ్ళు నిర్మించుకొన్న వారికి ఇండిపన్ను తీసివేయబడుతుందని ప్రజలకు వాగ్దానం చేయబడింది.

ఈనెల 31వ తేదీనుండి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తామనీ, వాహనాలను ఉపయోగించకుండా ఇంటింటికీ తిరిగి ప్రచారం చేస్తామనీ, ఏపార్టీ నాయకులను విమర్శించకుండా తమ పార్టీ విధానాలను ప్రజలకు చెబుతామని శ్రీవాస్కరరావు తెలిపారు.

ప్రస్తుతం అయిదుగురు ఇండిపెండెంటు అభ్యర్థులకు తమ పార్టీ మద్దతు ఇస్తోందనీ, అర్హులైన ఇండిపెండెంట్లు ఏవరైనా తమను కోరితేవారికి గూడా తమ మద్దతు లభిస్తుందని ఆయనచెప్పారు. ఇండిపెండెంటు అభ్యర్థుల తరపున తాను ప్రచారంచేస్తానని శ్రీవాస్కరరావుచెప్పారు.

ఎన్నికల ప్రణాళికలో వంద కోట్లతో కార్పొరేషన్ బడ్జెట్ పెంచి నగర అభివృద్ధిని చేపడతామనీ, ప్రతి ఇంటికి గొట్టపుదారి త్రవ్వించి నుంచినీటి సౌకర్యం కల్పిస్తామనీ, గోదావరి, కృష్ణ జలాలను నగరానికి పైపుల ద్వారా సరఫరా చేయిస్తామని, నిరుద్యోగ నివారణకు యువకులకు స్వయం ఉపాధి కల్పనా పథకాలు చేపడతామని ప్రజాస్వామ్య తెలుగుదేశం పార్టీ తెలిపింది.

అన్ని బస్తీలలో ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసి విద్యా సౌకర్యాన్ని అందిస్తామనీ, గుడిసె వాసులకు పక్కా ఇళ్ళు నిర్మిస్తామనీ, దుకాణాలు, ఇండ్ల పన్నులను క్రమబద్ధం చేస్తామనీ, ఆ ప్రణాళికలో పేర్కొనబడింది.

ప్రజాస్వామ్య తెలుగుదేశంఅభ్యర్థులు: వారానిగూడా- శ్రీ మహమ్మద్ షహంజీర్ పైలారంగడ్డ - శ్రీ వెంకటేశం, చిలకలగూడా - శ్రీ జలీల్, పద్మారావునగర్- శ్రీ జి. విజయకుమార్ బైరతాబాదు- శ్రీ గుండేరావు, సోమాజిగూడా-శ్రీమహమ్మద్ అలీ కాచిగూడా-శ్రీ డి. సత్యనారాయణ. గన్‌ఫౌండ్రి - శ్రీ హాగి బషీర్‌నవాబ్ గౌలిపురా-శ్రీ జి. శేఖర్, పాతమలక్‌పేట- శ్రీ యాదయ్య,హుస్సేనీఆలం- శ్రీ అప్పారావు, అసీఫ్‌నగర్- శ్రీ కొండలరావు జీరా - శ్రీ దీపక్‌రాజ్ బర్కత్‌పురా- శ్రీ అజయ్‌కుమార్, నింబోలిఅడ్డ-శ్రీ దీప్ సింగ్.

బోలక్‌పూర్-శ్రీ నరసింహ జనరల్‌బజార్- శ్రీ కె.అశోక్‌పత్తర్‌గట్టి- శ్రీ మీర్జాముస్తఫా అలీబేగ్ తాడ్బన్ - శ్రీ మహమ్మద్‌గౌస్ జహనుమ- శ్రీ నసీర్‌సుల్తాన్,దార్మిసార్- శ్రీ మహమ్మద్ అజం, దిదీర్‌పురా - శ్రీ లియాకత్ అలీముస్వీ,దారుషాఫా -శ్రీమతి శ్రీ యేషాబేగం అలామ్‌నగర్-శ్రీ ప్రకాశ్ మూరేడ్‌పల్లి - శ్రీమతి ఆర్.నాగమణి నెహ్రూనగర్-శ్రీమతి భాను, లాలాపేట శ్రీ బి.బాబూరావు. నల్లకుంట- శ్రీ ఎల్.పి. వసంత్.

ఈ పార్టీ బలపడుతున్న ఇండిపెండెంటు అభ్యర్థులు :

రెడ్‌హిల్స్-శ్రీ షేర్‌దావూద్, సుల్తాన్ బజార్-శ్రీ శ్రీనివాస్, ఇషామియాబజార్- శ్రీ డి. జ్ఞానేశ్వర్, మంగళ్‌హాట్- శ్రీ కృష్ణమూర్తి, గోల్కొండ- శ్రీమతి రామపమ్మ.

వైస్ ఛైర్మన్‌కు పదవీచ్యుతి

కరీంనగర్, జనవరి 28 :

స్థానిక మునిసిపల్ వైస్ ఛైర్మన్ శ్రీ కె.ఎస్. రహ్మాన్

కాన్సర్ ముదిరినా చికిత్సకు వీలు: కొత్త ప్రయోగం

వాషింగ్టన్, జనవరి 28 :

స్టీవెన్ రోజెన్‌బర్గ్ అనే అమెరికన్ పరిశోధకుడు క్యాన్సర్ వ్యాధిని ఎదుర్కొనేందుకు ఒక కొత్త చికిత్సా విధానాన్ని కనుగొన్నాడు. ఆయన జాతీయ క్యాన్సర్ పరిశోధన సంస్థలో చీఫ్ సర్జన్‌గా పనిచేస్తున్నాడు.

ఒక్క అమెరికాలోనే ఏటా నాలుగు లక్షల 50 వేల మందిని బలి తీసుకుంటున్న క్యాన్సర్ వ్యాధిని ఎదుర్కొనేందుకు డాక్టర్ రోజెన్‌బర్గ్ కనుగొన్న కొత్త చికిత్సా విధానం రోగిలోని క్యాన్సర్ కణాలను నాశనం చేసేందుకు అతడి శరీరంలోని వ్యాధి నిరోధక వ్యవస్థను ఉత్తేజితం చేస్తుంది. క్యాన్సర్‌బారా ముదిరిపోయి, ఇతర పద్ధతులు వేటికి లొంగని స్థాయికి చేరుకున్నప్పుడు ఈ చికిత్సా విధానాన్ని ప్రయోగిస్తారు. ఈ విధానం ఇంకా ప్రయోగాత్మక దశలోనే వున్నది.

"ఈ నూతన చికిత్సా విధానంలో శరీరంలోని "లింఫోసయిట్స్" అనే తెల్ల రక్త కణాలను తొలగించి "ఇంటర్ ల్యూకిన్-2" అనే సహజ సిద్ధమైన హార్మోనుద్వారా వాటికి చికిత్స జరుపుతాడు. ఈ హార్మోనును ఇప్పుడు జెనెటిక్ ఇంజనీరింగు ద్వారా ఎక్కువ స్థాయిలో ఉత్పత్తిచేసేందుకు వీలున్నది. తెల్లరక్తకణాలను "ఇంటర్ ల్యూకిన్"లో చికిత్సచేసిన తర్వాత వాటిని తిరిగి రోగి రక్తంలో తిరిగి ప్రవేశపెడితే అవి "కిల్లర్ సెల్స్" గా మారి ఈ పరిణతి చెందిన, మూత్రపిండాలు, చర్మ సంబంధమైన కాన్సర్ కణాలను నిర్మూలిస్తున్నట్టు కనుగొన్నాడు. ఇదే సమయంలో ఈ "కిల్లర్ సెల్స్" రోగి రక్తంలోని సాధారణ కణాలను ఏమాత్ర హాని చేయడం లేదనికూడా పరిశోధనలో తేలింది.

ఈ నూతన చికిత్సా విధానానికి సంబంధించిన పరిశోధనలో పాల్గొనడానికి 25 మంది క్యాన్సర్ రోగులు స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. వారిపై దీనిని ప్రయోగించినప్పుడు ఒక రోగిలో "ట్యూమర్" పూర్తిగా అదృశ్యమైపోగా మరో 10 మందిలో పాక్షికంగా తగ్గిపోయింది. మిగతా 14 మంది రోగులకు ఈ చికిత్స ఎటువంటి ఫలితాన్ని ఇవ్వలేదు.

ఈ నూతన చికిత్సా విధానం క్యాన్సర్ నివారణకు అచ్చితమైన మార్గం కాకపోయినా ఇది కాన్సర్ చికిత్సకై జరుగుతున్న కృషిలో ఒక నూతన ఘట్టమని పేర్కొంటూ డాక్టర్ రోజెన్‌బర్గ్, ఈ చికిత్సా విధానంవల్ల రోగి శరీరంలో కొన్ని దుష్ప్రభావాలు కలిగే అవకాశం వున్నట్టు చెప్పాడు దీనివల్ల రోగి శరీరంలో దద్రులు వివరించగా (కొందరికైతే మొదటి రెండు మూడు నెలలలో 13 వీటర్ల వరకు) పెరిగిపోయి వూపిరి సలుపక పోవడం, మూత్రపిండాలు, కాలేయం సరిగా పని చేయకపోవడం జరుగవచ్చునని ఆయన హెచ్చరించాడు. అయితే చికిత్సా విధానాన్ని ఆపిన తర్వాత కొన్ని రోజులలో ఈ దుష్ప్రభావాలన్నీ తొలగిపోతాయని ఆయన తెలియజేశారు.

క్యాన్సర్ బారా ముదిరిపోయిన వారిపై ఈ నూతన చికిత్సా విధానాన్ని ప్రయోగించామని అయితే వ్యాధి ప్రారంభ దశలో వున్నవారిపై ప్రయోగించి మాని నప్పుడు మరిన్ని ఎక్కువ ఫలితాలు లభిస్తాయని ఆశిస్తున్నామని డాక్టర్ రోజెన్‌బర్గ్ అన్నాడు. ఈ నూతన చికిత్సా విధానాన్ని రానున్న కొద్దినెలలో అమెరికాలోని ఇతర వైద్యసంస్థలలో, యూరప్‌లోను నివియోగించి చూడవచ్చునని ఆయన చెప్పాడు. ఈ పద్ధతిలో చికిత్సకు ఒక్కొక్కరికి 30 వేల డాలర్లవరకు ఖర్చవుతున్నదని. ఈచికిత్సా విధానం ఎంతో సంక్లిష్టమైనదని దీనికి విస్తృతమైన లేబొరేటరీ పరుపాయాలు అత్యాధునికమైన ఇంటెన్సివ్ కేర్ యూనిట్ అవసరమని ఆయన పేర్కొన్నాడు. "ఇమ్యూనో థెరపీ"గా పేర్కొంటున్న ఈకొత్త క్యాన్సర్ చికిత్సా విధానాన్ని-ఇప్పటికే వినియోగంలోవున్న ఇతర క్యాన్సర్ చికిత్సా విధానాలైన 'కెమో థెరపీ' 'రేడియేషన్ థెరపీ' లతో కలిసి నిర్వహించే వీలున్నదని ఆయన వెల్లడించాడు. క్యాన్సర్ వ్యాధి చికిత్సకు లొంగుతున్నదని ఆయన స్పష్టంచేశాడు.



రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ప్రసంగిస్తున్న స్వామీ రంగనాథానంద. ఆర్. ఎస్. ఎస్. అధినేత శ్రీ బాలాసాహెబ్ దేవరస్‌నుకూడ చూడవచ్చు.

వేర్పాటువాద శక్తులు : ప్రజలకుగవర్నర్ హెచ్చరిక

హైదరాబాద్, జనవరి 28

కుంపటాల వంటి ప్రయోజనాలను సాధించుకొని వేర్పాటువాద శక్తులు కుట్రలు చేయడం పట్ల అప్రమత్తంగా ఉండాలని గవర్నర్ శ్రీమతి కుముద్ బెన్ జోషి హెచ్చరించారు.

రిపబ్లిక్ దినోత్సవాల సందర్భంగా ఆదివారం రెడ్ గ్రౌండ్సులో ఏర్పాటయిన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ దేశ ఐక్యత సమగ్రతలను కాపాడటానికి కృషి చేయాల్సిందిగా ఆమె కోరారు.

వింగు కమాండర్ ఇ. మాధుల్లా అధ్యక్షతలో జరిగిన సైనిక కవాతును ఆమె వర్య వీక్షించారు. తొలుత ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు గవర్నరుకు స్వాగతం పలికారు.

ప్రభుత్వంలోని వివిధ విభాగాలకు కార్పొరేషన్లకు చెందిన 21 అలంకృత శకటాలు కూడా కవాతులో పాల్గొన్నాయి.

వరంగల్ జిల్లా అభివృద్ధికి బహుముఖ కృషి

వరంగల్, జనవరి 28 :

వరంగల్ జిల్లాకు ఉజ్వల భవిష్యత్తు వుందని రిపబ్లిక్ దినోత్సవ సభలో కలెక్టరు శ్రీ వంకట్ ద్వివేదీ అన్నారు. వ్యావసాయిక పారిశ్రామిక రంగాలలో ఈ జిల్లా ఎంతో అభివృద్ధి చెందగలదన్నారు. స్థానిక జవహర్లాల్ నెహ్రూ మెమోరియల్ స్టేడియంలో ఈ ఉత్సవ కార్యక్రమం జరిగింది.

జిల్లాలో ప్రస్తుతం ఒక భారీ పరిశ్రమ, నాలుగు మధ్య తరహా, 1344 చిన్న తరహా పరిశ్రమలున్నాయని శ్రీ వంకట్ ద్వివేదీ చెప్పారు. ఈ పరిశ్రమలు 18 వేల మందికి ఉపాధి కల్పించాయన్నారు. కాజీపేట సమీపంలో 300 ఎకరాలలో పెద్ద పారిశ్రామికవాడ ఏర్పాటుకు కృషి జరుగుతోందన్నారు. ఈ ఏడాది వివిధ సంస్థల సహాయంతో 16 వందల హరిజన కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచేందుకు ప్రయత్నాలు ప్రారంభమయ్యాయన్నారు.

కలెక్టరు వివరణ మేరకు జిల్లాలో మొత్తం 981 గ్రామాలున్నాయి. ఇప్పటి వరకు 927 గ్రామాలకు కరెంటు సౌకర్యం కల్పించారు. మొత్తం 55వేల పంపు సెట్లకు కూడా ఈ సౌకర్యాన్ని వర్తింపజేశారు. త్వరలో మరో 52వందల పంపుసెట్లకు కరెంటు కనెక్షన్లు యిస్తారు. మధ్య, చిన్న తరహా పరిశ్రమలను 200 గ్రామాలలో ప్రారంభిస్తారు.

జిల్లాలో 26 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను, 800 బయోగ్యాసుప్లాంట్లను ఏర్పాటు చేయగలమని కలెక్టరు చెప్పారు. మొదట కలెక్టరు శ్రీ వంకట్ ద్వివేదీ జాతీయ పతాకాన్ని ఎగురవేసి, పోలీసు హోంగార్డులు, ఎన్సీసీ స్కౌట్లు, గైడ్లు సమర్పించిన గౌరవ వందనాన్ని స్వీకరించారు, ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఏడుగురు అటవీ శాఖోద్యోగులకు బహుమతులు పంచారు. (వి)

గత ప్రభుత్వాలు నియంతలు : ఎన్టీఆర్

హైదరాబాదు, జనవరి 28 :

స్వార్థరాజకీయ ప్రయోజనాల కోసం గత ప్రభుత్వాలు ప్రజలను మతం పేరుతో రెచ్చగొట్టాయని ముఖ్యమంత్రి శ్రీ రామారావు విమర్శించాడు.

పాతనగరంలో కార్పొరేషను ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభిస్తూ గత ప్రభుత్వాలు నియంతల వలె వ్యవహరించి, కనీసం కార్పొరేషను ఎన్నికలు కూడా జరిపే అవసరాన్ని గుర్తించలేదని ఆయన అన్నాడు.

ఇంతకాలం నిర్లక్ష్యానికి గురయిన పాతనగరం, జంటనగరాల అభివృద్ధికి తమ ప్రభుత్వం రు. 20 కోట్ల ప్రత్యేక నిధులు ప్రకటించిందని ఆయన అన్నాడు.

స్వార్థపూరిత నాయకులకు బుద్ధిచెప్పి సమర్థులయిన వారికి ఓటు చేయవలసిందిగా ఆయన కోరాడు. పథకం అధ్యక్షత వహించిన ఎం.ఎల్.ఎ శ్రీ బాబాఖాన్ ముఖ్యమంత్రికి 9 డిమాండ్ల పత్రాన్ని సమర్పించాడు.

సున్నితంగా కథ చెప్పే 'హితశ్రీ'

హితశ్రీ అసంఖ్యాకంగా కథలు వ్రాయకపోయినను వ్రాసిన కథలన్నియూ ఆణిముత్యాలే. హితశ్రీ కథలు అరవై సంవత్సరాల క్రితం ఆంధ్ర పత్రిక వారపత్రికలో ఒరిపి పెట్టిన బంగారపు ఆనవాదన పాఠకలోకంలో వున్నది. వారి అభిప్రాయం తప్పుకాదు. ఆయన చెప్పదల్చుకున్నదంతా సున్నితంగా "ధ్వని" మర్యాదతో చెబుతాడు. ఆ ధ్వనికి ప్రతిస్పందించే "రసధ్వని" పాఠకుని హృదయాంతరాళంలో తరంగితం కావాలిగదా. రసయుత శబ్ద రూప గత సౌందర్యాన్ని స్వాయత్తం చేసుకునే సంస్కారం పాఠకునికి ఉండాలి, అదిలేని పాఠకునికి 'హితశ్రీ' కథ అర్థంగాదు.

హితశ్రీ అసలు పేరు మతుకుమల్లి వెంకట నరసింహప్రసాదరావు. ఈయన "సాహిత్య సౌరభం"లో గుభాళించే వంశంలో 1926 జనవరి అయిదున జన్మించాడు. ఈయన 8 వ తరగతిలో "రీప్రతిజ్ఞ" అనే మొదటి రచన చేశాడు. "అనిల్" అనే కలం పేరుతో "ధరణి" పత్రికకు కథలు పంపేవాడు. ఆ తర్వాత గుంటూరు "హిందూ కళాశాల"లో చదివే రోజులలో చిత్రాంగియాగా నిర్వహించిన "హితశ్రీ కలం పేరుతో "తెలుగు స్వతంత్ర, భారతులలో అనేక రచనలు చేశాడు.

తొన్నూటి నూరి వీరికివ్వగ ప్రోత్సాహము ప్రశంసనీయమైనది. నూరికి నచ్చిన కథలలో ఎత్తువల్లాలు పొద్దు తప్పైతే, వర్షించని మేఘాలు పొద్వేగికం, 1946 బి.రాం.పాసై 1951 వరకు తెనాలి అప్పన్‌బాంక్‌లో ఉద్యోగం చేసి వాల్తేరులో యం.కాం పాసైనాడు,తర్వాత స్థానిక డిగ్రీకళాశాలలో కామర్సు లెక్చరరుగా చేరి నేటివరకు అక్కడే పని చేస్తున్నాడు.

హితశ్రీ ఒక వైపు లెక్చరరుగా పని చేస్తూనే మరొక ప్రక్క అనేక కథలు నాటకాలు, నవలలు, స్కెచ్‌లు,కల్పికలు వ్రాశాడు. వీరు వ్రాసిన నాటకాలలో పేరొందినది "విచిత్రజీవులు" కాగా నాటికలలో ఆంధ్ర విశ్వ కళాపరిషత్ మరియు అనేక సంఘాలచే ప్రశంసలు పొందిన "విముక్తుడు" నవలలో అంతర్వాహిని" ముఖ్యమైనవి.

హితశ్రీ రచనలు ఒక మానవ అస్తిత్వపత్యాన్ని ఆవిష్కరిస్తాయి.

తెలుగు సాహితి జగద్రథలో గతనాలుగు దశాబ్దాలుగా పీఠిష్ట కృషి సలుపుతున్న హితశ్రీకి జనవరి 27న తెనాలిలో హితులంతా కలసి పెద్దఎత్తున సన్మానం చేస్తున్నారు.

—నిమ్మరాజు చలపతిరావు

గ్రామాల నీటి ఎద్దడిపై ప్రతిపక్షాల ఉపేక్ష

షాద్‌నగర్, జనవరి 28 :

రాష్ట్ర రాజధాని హైదరాబాదులో మంచి నీళ్ళకోసం అందోళనచేసే ప్రజలకు గ్రామాల నీటిఎద్దడి గురించి ఉపేక్షిస్తున్నాయని గ్రామీణ క్రాంతి పథం కింద వెలిజర్లలో చేపట్టిన పశు సైద్య శిబిరం వద్ద ప్రారంభించిన రాజ్యసభ సభ్యుడు శ్రీ పట్టాభి రాగాకృష్ణ విమర్శించాడు. క్రాంతి పథకాన్ని భ్రాంతి పథకంగా ఎద్దేవా చేసేవారిని స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి ఎం. ఇందిర దయ్యబట్టారు.

పార్టీ విభేదాలు విస్తరించి క్రాంతి పథం పనులు విజయవంతం కావడానికి కోర్పరాలని పరూక్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు శ్రీ బిందె శ్రీనివాసరెడ్డి అన్నారు. గ్రామదళాలు క్రాంతి పథం పనులు చేపట్టడానికి మండలం వేయాలని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు శ్రీ పులిమామిడి వీరాంజయ్య కోరాడు.

పరూఖ్‌నగర్ మండలం ఎనిమిది గ్రామాల్లో 15పనులకుగాను ఐదులక్షల ఐదువేలు, కొత్తూరు మండలం మూడు గ్రామాలలో అదుపనులకు లక్ష 85వేలు కేటాయించారు. శేరంపేట మండలం ఎనిమిది గ్రామాల్లో 21 పనులకుగాను తొమ్మిదిలక్షల 11వేలు కొందర్గు మండలం మూడుగ్రామాలలో మూడు పనులకు రెండులక్షల 50వేలు మంజూరయ్యాయి.

కొత్తూరు మండలం దిన్దూపూర్, కొత్త పేట, వెలిజర్ల ఇతర ప్రాంతాలలో గ్రామీణ పథం పనులు ప్రారంభమయ్యాయి. కొత్త పేట దేశం కార్యకర్తలకు ముందుగా తెలుపకుండా కార్యక్రమాలు ప్రారంభించిందనందుకు వారు గొడవ చేశారు. కిషన్ నగర్‌లో గ్రామాయాలికి కేటాయించిన స్థలంలో క్రాంతిపథం పనులు చేపట్టినందుకు తీవ్ర గలభా జరిగి చివరకు స్థలాన్ని మార్చారు. (కం)

కాల పరిమితిని అతిక్రమిస్తే క్రిమినల్ చర్య

లండన్, జనవరి 28 :

ప్రవాస నిబంధనలను మరింత కఠినం చేసే కృషిలో భాగంగా, నిర్ణీత వ్యవధి కంటే ఎక్కువకాలం ఉండిపోయే వారిపై క్రిమినల్ విచారణ జరపాలని బ్రిటన్ నిర్ణయించింది.

ఇప్పటివరకు ఈ విధంగా వ్యవధిని అతిక్రమించే వారిని దేశం నుండి పంపడానికి హోంశాఖ పాలనాధికారులను ఉపయోగిస్తున్నది.

1982లో హౌస్ ఆఫ్ లార్డ్స్ ఇచ్చిన తీర్పు ప్రకారం నిర్ణీతవ్యవధి ముగిసిన రోజున మాత్రమే క్రిమినల్ ఆరోపణలు మోపడానికి అవకాశముండేది.

కొత్తగా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల నిర్ణీత వ్యవధికి మించి ఉండే వారు, పాలనాధికారుల క్రింద తమ వ్యవధిని పొడిగించ వలసిందిగా కోరేహక్కు కోల్పోతారు న్యాయస్థానాలు ఇచ్చే దేశ బహిష్కరణ ఉత్తర్వులపై తిరిగి మోర పెట్టుకోవడానికి కూడా అవకాశం లేదు.

పార్లమెంటులోహోంశాఖ కార్యదర్శి డగ్లస్ హర్డ్ ఈ విషయం తెలియచేశారు.

గ్రామీణ పేదల కరువు ప్రదర్శన

అనంతపురం, జనవరి 28

అనంతపురం జిల్లా అత్మకూరు మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ పేదల సంఘం ఆధ్వర్యాన కరువు ప్రదర్శన నిర్వహించారు, అంతకుముందు సంఘానికి చెందిన జిల్లా కార్యకర్తల బృందం 22 గ్రామాలలో పర్యటించి కరువు పరిస్థితులను సమీక్షించింది. ఆత్మకూరు మండల రెవెన్యూ అధికారికి ప్రదర్శనానంతరం వినతి పత్రం అందజేసి వివిధ గ్రామాల సమస్యలను చర్చించారు.

వినతి పత్రంలో ఓటుచెడువుడు, కుండల మరమ్మతు పనులు చేపట్టాలని కోరారు. అన్ని గ్రామాలకు పశువులమేత ఉచితంగా సరఫరా చేయాలన్నారు. చెడిపోయిన బోరింగులను బాగుచేసి కొత్తవి తవ్వాలన్నారు. పన్నిడీ రియ్యం కోటాపెంచి కార్డులు లేని పేదలకు కొత్తరేషన్ కార్డులు యివ్వాలన్నారు. దీర్ఘ, స్వల్పకాలిక బాంకు అప్పులు, కరెంటు బాకీలు రద్దు చేయాలన్నారు. దేవదికుంట కాండా,పంపనూరు హరిజనవాడలకు కరెంటు సౌకర్యం కల్పించాలని. విత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని కోరారు.

కరువు ప్రాంత ప్రజల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్యవైఖరిని, ఆ తర్వాత జరిగిన బహిరంగ సభలో సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీ కామ్రేడు మల్లెప్ప, డి ఎస్ ఓ జిల్లా కార్యదర్శి శ్రీ అజయరెడ్డి యితరులు విమర్శించారు. కరువుపనులు యిప్పటివరకూ చేపట్టని ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరిని నిరసించారు. ప్రభుత్వ వొత్తిడి తీసుకురావడానికి ప్రజలు పోరాటానికి సిద్ధం కావాల్సిందని పిలుపునిచ్చారు

సూర్యాపేట, తుంగర్తితాలూకాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించాలి

సూర్యాపేట, జనవరి 28 :

నల్లగొండ జిల్లాలో సూర్యాపేట, తుంగర్తి కరువు ప్రాంతాలుగా ప్రకటించడం వలనకు కాంగ్రెస్‌వాదులు తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. అనావృష్టి పరిస్థితుల వల్ల ఈ ప్రాంతాలలో పంటలు పండక రైతులు సతమతవుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. మంచినీటి ఎద్దడి, పశువుల మేత కొరత ఏర్పడిన గ్రామాలను అధికారులు సందర్శించి ఈ ప్రాంతాలను కూడా కరువుపీడిత ప్రాంతాలుగా ప్రకటించాలని వారు కోరారు.

సూర్యాపేట తాలూకా చివ్వెంల, మోతె, అర్వకూడు, పెనుపహడు, సూర్యాపేట మండలాల ఇందిరా కాంగ్రెస్ వాదులు ప్రజలను సమీకరించి దీనిగింపుగా వెళ్ళి మండలాధికారులకు వినతి పత్రాలు అందజేశారు. తుంగర్తి తాలూకాలోని తుంగర్తి, సూర్యనకల్లు, తిర్మలగిరి, ఆర్వపల్లి మండలాలలోనూ కాంగ్రెస్ వాదులు మండలాధికారులకు వినతి పత్రాలను సమర్పించారు.

రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదలచేసి వెంటనే కరువు సహాయక పనులు ప్రారంభించాలని వినతి పత్రాలలో కోరారు. అప్పుల వసూళ్ళు ఆపివైతులకు కొత్తగా పంట్ళు దుబాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీ కార్మికుల ధర్నా

సూర్యాపేట ఆర్టీసీ డిపో ఉద్యోగుల సంఘం అనుబంధ కార్మికుల డిమాండ్ల సాధన కోసం మేనేజరు కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. గతంలో ఆర్టీసీ యాజమాన్యం కార్మిక నాయకులతో రుదుద్పరున్న వొప్పందాన్ని యథాతథంగా వెంటనే అమలు చేయాలని కోరారు. సంఘ కార్యదర్శి శ్రీ మోహినోద్దీన్ ధర్నాకు నాయకత్వం వహించారు. ఉప కార్యదర్శి శ్రీ బిక్షపతి కార్మికులను ఉద్దేశించి ప్రసంగించారు. (కం)

మళ్లీ ఇండియా చేరిన వాషింగ్టన్ తైలవర్ణ చిత్రం

న్యూఢిల్లీ, జనవరి 28 :

అమెరికా తొలి అధ్యక్షుడు జార్జి వాషింగ్టన్ చారిత్రాత్మక తైల వర్ణ చిత్రాన్ని విన్న న్యూఢిల్లీలో రూజ్‌వెల్ట్ హౌస్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో అమెరికా రాయభారి జాన్ గండర్ డీన్ పతి శ్రీమతి డీన్ ఆవిష్కరించారు.

ఒక ప్రముఖ అమెరికన్ చిత్రకారుడు వేసినవాషింగ్టన్ తైలవర్ణ చిత్రం 80లో కలకత్తా చేరింది. కొందరు అమెరికన్ వర్తకులు అప్పటో దానిని కలకత్తాకు చెందిన ప్రముఖ వ్యాపారి రామ్‌దులాల్ దేకి బహూకరించారు. అప్పట్లో కొత్తగా స్వాతంత్ర్యం పొందిన అమెరికాతో భారతీయ వాణిజ్యానికి ఈ వ్యాపారి అంకురార్పణ చేశారు.

ఆరు అడుగుల పెడల్పు, తొమ్మిది అడుగుల పొడవుగల వాషింగ్టన్ తైలవర్ణ చిత్రం 150 ఏళ్లపాటు కలకత్తాలో వుంది. ఆ తర్వాత అది ఒక అమెరికన్ చేతుల్లోకి వెళ్ళిపోయింది. కాగా ఇప్పుడు రాయబారి డీన్ ఈ తైలవర్ణ చిత్రాన్ని దాని ప్రస్తుత యజమానినుంచి ఇండియాకు తెప్పించారు.

కృష్ణసేన ఉచిత శిక్షణా కేంద్రం

హైదరాబాదు, జనవరి 28 :

అల్ ఇండియా కృష్ణసేన పదవ తరగతి విద్యార్థులకు ఉచిత శిక్షణను ఏర్పాటు చేసింది.

"పద్మాలయ శిక్షణా కేంద్రం" పేరుతో 4-4-678, గుజరాతిగల్లి, కోఠిలోగల సేన కార్యాలయంలో ఈనెల 31 లోగా అభ్యర్థులు తమ పేర్లను నమోదు చేసుకోవాలని కృష్ణసేన అధ్యక్షుడు మల్లేష్ పత్రికా ప్రకటనలో తెలిపాడు.

తెలుగుగంగకు అవరోధం కాంగ్రెస్‌వారే : బీమ్‌రెడ్డి

హైదరాబాద్, జనవరి 28 :

స్వర్గీయ ఇందిరాగాంధీచే ప్రారంభించబడిన తెలుగుగంగ పథకం, వివాదంగా మారడానికి కారణం కాంగ్రెస్ వారేనని లోక్‌సభసభ్యుడు శ్రీ బీమ్‌రెడ్డి నరసింహారెడ్డి విమర్శించాడు.

కాంగ్రెస్‌వారి పాదయాత్రలలో, ఉపన్యాసాలలో విజయాలేదని ఆయన అన్నాడు.

ఈ పథకాన్ని అవధానికి కర్నాటక, మహారాష్ట్ర కాంగ్రెస్‌వాదు లోక్‌సభలో దాడిచేస్తున్న సమయంలో, ఈపథకం తమదేనని, పనులుచేసిన వెంగళరావు, నాయకుడు రంగాతోసహాగారిఆంధ్రకాంగ్రెసులోక్‌సభ సభ్యులు వేదికనుండి కావాలని తప్పుకొన్నారు.

గంగ పథకానికే ఎవరుపెట్టిన పేరు, గంగకాలువపేరు ఎక్కువకావాలని,కేకలు వేసి, అర్భాటం చేయడంలో అర్థంలేదని కేవలం కరువు అవకాశంగా తీసుకొని రాజకీయ ప్రయోజనాలు సాధించే రెండు నాలుకల వైఖరితప్ప మరొకటి కాదని ఆయన విమర్శించాడు.

ప్రాంతీయ పార్టీల ఘోరం ఇం. కాం. కు ప్రత్యామ్నాయంకాదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, జనవరి 28

ప్రాంతీయ పార్టీలఘోరం జాతీయ స్థాయిలో కాంగ్రెస్‌పార్టీకి ప్రత్యామ్నాయం కాజాలదని జనతాపార్టీ కార్యదర్శి శ్రీ సురేంద్రమోహన్ ఇర్కడ అన్నాడు.

ప్రాంతీయ పార్టీల సమాఖ్య కేవలం నిధిర పార్టీల ఆలోచనను, అభిప్రాయాలను ఒకచోట చేర్చడానికి మాత్రమే పనికి వస్తుందని విలేకరుల సమావేశంలో శ్రీ సురేంద్రమోహన్ వ్యాఖ్యానించాడు. అయితే ఈ సమాఖ్య ప్రతిపాదన జాతీయస్థాయిలో ఒక దర్శకు అవకాశం కల్పించడం మంచిదేనని ఆయన అన్నాడు.

కేంద్ర, రాష్ట్ర సంబంధాలను వెంటనే సమీక్షించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెసేతర పక్షాలన్నీ ఈ కోరికను వ్యక్తం చేసాయని జనతా నాయకుడు అన్నాడు. కేంద్ర మంత్రి వర్గంలో తరచుమార్పులు చేయడంపట్ల అభ్యంతరం తెలిపాడు.

కేంద్ర నూతన ఆర్థిక విధానాన్ని ఆయన తీవ్రంగా విమర్శించాడు. ఎగుమతులపై ఆంక్షలను సడలించడంవల్ల లాభపడేది బహుళజాతి సంస్థలేనని ఆయన అన్నాడు. పైగా ఈ సడలింపువల్ల దేశ ఆర్థిక వ్యవస్థదాగా దెబ్బతినే ప్రమాదమున్నదని ఆయన హెచ్చరించాడు.

మూడు విద్యాసంస్థలకు ఇండియన్ ఆయిల్ కంపెనీ విరాళం

హైదరాబాదు, జనవరి 28:

వై. యం. సి. ఎ. బాలుర హోం, హైదరాబాద్ స్పెషల్ స్కూల్ ఫర్ బిలిండ్రన్స్ రాధా ఇన్‌స్టిట్యూట్‌ఫర్‌మెంటల్లీ రిటార్డెడ్ విద్యాసంస్థలకు ఒక్కొక్కదానికి రు. 5000/- విరాళం ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ దక్షిణ విభాగం జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఎస్. పక్సేనా అందచేశారు.

వై. యం. సి. ఎ. బాలుర హోం సెక్రటరీ శ్రీ డి. వినోద్‌కుమార్ హైదరాబాద్ బిలిండ్రన్స్ స్పెషల్‌స్కూల్ హానరరీ డైరెక్టర్ డా. పి. హనుమంతరావు తమ సంస్థల తరపున చెక్కులు స్వీకరించారు.

రాధా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెంటల్లీ రిటార్డెడ్ తరపున ఎ. సునందా దేవి చెక్కును అందుకొన్నారు.

ఈ విరాళాలపై వచ్చేవడ్డీని దుస్తులు, పుస్తకాలు సరఫరా చేయడానికి ఉపయోగిస్తారు.

టి. బి. ఆసుపత్రిలో "నిరంతర వైద్య విద్యా కార్యక్రమానికి మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డాక్టర్ పి. ఆర్. ఆర్. ఎం. రెడ్డి శనివారంనాడు ప్రారంభోత్సవం చేశారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు
తిరుపతి

టెండరు నోటీసు

1. 1985-86 సంవత్సరమునకు అటవీశాఖకు బార్బడ్ వైరు (Barbed wire) వరపరా నిమిత్తం వీటువేసిన టెండర్లను కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, టి. టి. డి. తిరుపతి వారిచే ప్రసిద్ధ పరమల నుండి కోరబడుచున్నవి. టెండర్లను కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ టి.టి.డి.దేవస్థానములు తిరుపతి వారికి పీలువేసిన కవర్లలో 6-2-1986న సాయంత్రం 3-00 (బ.ఎస్.టి.) లోగా అందునట్లు దాఖలు పర్చవలెను. వాటిని అదే రోజు సా. 3-15 లకు తెరువబడును.

2. టెండరు డాక్యుమెంట్లను కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, టి. టి. డి. తిరుపతి వారి ఆఫీసు నుండి ఆఫీసు పనివేళలలో, టెండరు డాక్యుమెంట్లు ఖరీదు చెలావణి రూపేణా చెల్లించి నదరు చెలావణి దాఖలు పర్చి పొందవలెను. నగదు, మనిఆర్డర్లు అంగీకరించబడవు.

3. టెండరు దాఖలుమెంట్లను టెండర్ల బాధ్యతపైన కోరిన వారికి పంపబడును. ఆ విధంగా పంపినపుడు ఎటువంటి డాక్యుమంటు ఈ కాని బాధ్యత వహించదు. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఎట్టి పరిస్థితిలో తిరిగి యివ్వబడదు.

4. బార్బడ్ వైరు నమూనాను టెండరులో తప్పనిసరిగా జత పర్చవలెను.

5. టెండర్లను ఈ డిపార్టుమెంటు పరపరాచేసిన నిర్ణీత ఫారములోనే దాఖలు పర్చవలెను. టెండర్లను సీలువేసిన కవర్లయందుంచి పైన "టెండరు" అని వ్రాసి, కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, టి. టి. డి. తిరుపతి వారికి దాఖలు పర్చవలెను. టెండరు కవరుపై టెండరరు పేరు, పని పేరు, తప్పని సరిగా వ్రాయవలెను.

6. టెండరుతోపాటు ధరావతును డిమాండు డ్రాఫ్టు/పే ఆర్డరు రూపంలో తప్పనిసరిగా జతపర్చవలెను.

7. టెండర్లు తమ రేట్లు మొదలయిన వానిని ఈ డిపార్టుమెంటు సరపరా చేసిన నిర్ణీత ఫారములోనే కోట్ చేయవలెను, షెడ్యూల్స్ జత చేయని టెండర్లు చెల్లవు.

8. ఇతరత్రా ఎట్టి పుత్తర ప్రత్యుత్తరములు అనుమతించబడవు.

వ. నెం.	పని పేరు	బానపేట పరిమాణం	టెండరుతోపాటు దాఖలు పరచిన ధరావతు	పని పూర్తి గడువు	అగ్రిమెంటు పర్యవసాన	టెండరు డాక్యుమెంట్ ధర
1.	ఫారెస్టు డిపార్టుమెంటు టి.టి.డి. తిరుపతి, వారికి 12 గేజిలో 7.5 సెం. మీ. మధ్య మధ్య వారితో 2 వైపు. 4 బార్బ్డు గం మూర్తిగ (బార్బుడ్ వైరు) పరపరా.	50 టన్నుల	రు. 11250	నెల రోజులు	ఎన్. ఎస్.	రు. 30/-

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

G.O. Rt. No. 720 Irrgn. (Irr-III-2) Dept dt. 30-7-85

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
భూ సేకరణ ప్రకటన
నమూనా 2-ఎ

ఈక్రింది షెడ్యూలులో నిర్దిష్టపరచిన కర్నూలుజిల్లా బనగానిపల్లె మండలం సందవరము గ్రామములో ఉన్న భూమి ప్రజాహితకార్యాలకు అంటే సందవరము గ్రామము దగ్గర రాళ్ళవాగుకు అడ్డంగా ఆనకట్టవు నిర్మాణమునకు ప్రత్యేక యోగ నిమిత్తము అవసరమైనట్లు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము భావించినందున 1923, భూ సేకరణ (సవరణతో కూడిన) చట్టము 1923 లో 38 వ చట్టం ద్వారా సవరించిన విధంగా ఉండే 1894, భూ సేకరణ చట్టంలోని 4 వ ఉప విభాగంలోని నిబంధనలోపరకు ఆ విషయం గురించి అందుకు సం

నూతన వైజ్ఞానిక కల్పనలకు బహుమతులు

న్యూఢిల్లీ, జనవరి 28 :

కొత్తపరికరాలు కనిపెట్టిన 48మంది కి జాతీయ పరిశోధనాభివృద్ధి సంస్థ(ఎన్. ఆర్. డి. సి.) రు. 1.85 లక్షల నగదు బహుమతులు ప్రకటించింది.

రెండు కొత్త పరికరాలు కనిపెట్టిన 5 గురికి ప్రతిభా పత్రా . పోటో టైప్‌లు రూపొందించడానికి ఉపయోగపడే రెండు కొత్త పరికరాలు కనిపెట్టిన వారికి ఆర్థికసహాయం కూడా ప్రకటించవలదని ఒక అధికారపత్రంలో తెలుపబడింది.

కేంద్ర గనుల పరిశోధనా సంస్థకు చెందిన శ్రీయుతులు డా॥ ఎస్.ఎం.రాజు డా॥ బి.సింగ్, ఎల్.ఎం. ప్రసాద్, ఎస్ సి. సింగా, బి.ఎస్. మిశ్రాలు గనులలో పేల్చుడుహాని ప్రమాదాలు సంభవించకుండా త్వరిత గతిని అధారాలు ఏర్పాటు చేసే విధానాన్ని కనిపెట్టినందుకు వారికి ఉమ్మడిగా రు.25000లు నగదు బహుమానం ప్రకటించబడింది.

రక్షణ, రోదసీ కార్యక్రమాలలో అవసరమైన ప్రత్యేక జిగురు (ఎడ్హెసివ్)లను తయారు చేసినందుకు త్రివేంద్రం లోని విక్రమ్ సారాభాయ్ రోదసీ కేంద్రానికి చెందిన శ్రీ ఆర్. రామస్వామి, శ్రీ పి.ఎస్.ఆచారి, శ్రీ కె. ఆదినారాయణలకు ఉమ్మడిగా రు. 25వేలు నగదు బహుకరించబడింది.

సెయిన్‌లెస్ స్టీల్ కమ్మీల తయారీలో ఆర్థికంగాను, ఇంధనం విషయంలోను పొదుపుకు ఉపయోగించే పద్ధతి కనిపెట్టినందుకు బొంబాయిలోని ఒక ప్రైవేటు సంస్థకు చెందిన డా. ఆర్. హెచ్. జి. రావుకు రు. 25000 నగదు బహుమతి ప్రకటించబడింది.

గట్టి చర్మం తయారీకి ఉపయోగించే టిటాన్‌గు ఉత్పత్తిచేసినందుకు మద్రాసులోని కేంద్ర చర్మ పరిశోధనా సంస్థకు చెందిన శ్రీయుతులు ఎం.పి. స్వామి, ఎస్ బంగారుస్వామి, కె.బి. రావులకు,పాట్నా విశ్వ విద్యాలయానికి చెందిన ప్రొ .జె. ఎన్. చటర్జీకినుయుక్తంగా రు.15000 నగదు బహుమతి ప్రకటించబడింది.

బోధన పరికరాలు రూపొందించినందుకు కర్నాటకకు చెందిన ప్రొ. కె. యం. గురప్పకు రు. 16వేలు నగదు: ఇదియన్ పుదుగు మందును రూందించిన ఎన్. సి. ఎల్ (పూనే) శాస్త్రజ్ఞులకు రు 10 వేలు నగదు బహుమతి. రోదసీ వాహనాల ప్రయోధనకు సముచిత వ్యవస్థ రూపొందించిన సారాభాయ్ రోదసీ కేంద్ర శాస్త్రజ్ఞులకు రు 15000 నగదు: మరి అనేక బహుమతులు ప్రతిభా పత్రాలు ప్రకటించబడ్డాయి.

దారి దోపిడీలు, వ్యభిచారం !

కరీంనగర్, జనవరి 28 : ఒంగోలు నెల్లూరు గుంటూరు, నర్సరావుపేట మొదలగు రహదారులపై రాత్రివేళలందు విచిత్రమైన పద్ధతులలో దొంగతనాలు జరుగుతున్నాయి. పంతెనదగ్గరసహజంగా వుండే స్పీడ్ బ్రేకర్లదగ్గర వాహనాలు నిదానంగా వెడుతుంటాయి. అక్కడవారు వాహనములమీద ఎక్కి పైనగల విలువైన సామానులు క్రింద పడేస్తుంటారు. వెనకనే వీరి అనుచరులు వెంబడిపడి ఆ వస్తువులు స్వాధీనం చేసుకొంటారు. పలాలా వాహనం నిదానంగా వెళ్ళేటప్పుడు దిగి తమ బృందంలో కలిసి వారి స్థావరాలకు చేరుకుంటారు.

అదేవిధంగా రాత్రి వేళలందు ఈ జాతీయ రాహదారిపెంట వ్యభిచార ముఠాలు పెచ్చుపెరిగాయి. వీరు వచ్చే పోయేవాహనాలను చేతులెత్తి అపుచుం టారు. ఆగిన వాహనాల సిబ్బంది. వీరి వ్యామోహంలో పడి ఉండగా. దొంగలు తమ కార్యక్రమాలు కానిమ్మని నెరవేర్చుకొంటారని ఈ సంఘటనను అనుభవించిన ఒక లారీడ్రయివరు తెలియచేశాడు, లారీలపైగల సామానులు ప్రధానంగా టర్పాల్ పట్టలు, ఇతర సరుకులు. అతి తక్కువ దూరం లోపలే వీరు దోపిడి చేయగలరని ఆయన తెలియచేసాడు.

ప్రయాణంలో కాఫీ హోటళ్ళ దగ్గర అసిన అక్కడ జాగ్రత్తగా ఉండకపోతే లారీ బ్యాటరీలు నిమిషాలమీద దొంగిలించుకొనారని కూడా ఆయన తెలియచేశాడు. కావున ప్రకాశం, గుంటూరు జిల్లాలకు సంబంధించిన పోలీసుశాఖ వారు ఈ రహదారిపై రాత్రివేళల గస్తీ కార్యక్రమాలు నిర్వహించాల్సిందిగా అనేక మంది మోటారు వాహనాల కార్మికులు కోరుచున్నారు. (వి)

మరో మంత్రి దారికి ఉంటే..

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
గుంటూరు, జనవరి 28 :

రాష్ట్రపతి, విద్యాసదస్సులో సహితం రాజకీయవాదులకు అనవసర ప్రాముఖ్యం ఇస్తున్నారనే అభిప్రాయాన్ని ప్రముఖ తత్వవేత్త ఆచార్య కె.సచ్చిదానందమూర్తి తమ్మనితమైన వ్యంగ్యపూరిత ప్రసంగంలో కల్గించారు.

నాగార్జున విశ్వవిద్యాలయంలో నామశాస్త్ర విజ్ఞాన జాతీయసదస్సు ప్రారంభోత్సవానికి విచ్చేసిన పందర్భంగా ప్రసంగిస్తూ"మరోమంత్రి దారికి ఉంటే నన్ను ఈ రోజు పిలిచి ఉండేవారుకాదు" అన్నారు. ఆ సభలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆరోగ్యమంత్రి పాల్గొనడం గమనీయం. ఆరోగ్యమంత్రి కారకై ఎదురుచూసా గంట అలస్యంగాకార్యక్రమాన్ని ప్రారంభించాడు. ఈ విషయాన్ని వర్ణిస్తూ "అందరూ నేమఅలస్యంగా వచ్చాననుకొంటున్నారు. 15 నిముషాలు ముందుగానే వచ్చాను" అంటూ అలస్యానికి కారకు లెవ్వరో ఆచార్యమూర్తిగుర్తు చేశారు.

సభ ప్రారంభించిన తర్వాత మధ్యలో ఆచార్యమూర్తి వర్ణిస్తూండగా మంత్రి డా॥ కోటేశ్వరరావు విచ్చేశాడు. అంతలో పలువురు తమ దృష్టిని మంత్రివైపు మళ్ళించడం, ఆయనకు పూలదండలు వేయటంలో పోటీలు పడటంలో ప్రసంగానికి ఆటంకం కలిగినప్పటికీ అవకుండా ఆచార్యమూర్తి ప్రసంగాన్ని కొనసాగించారు, పైగా ఆయన ముఖంలో ఈ తతంగంపట్లతీవ్రవిరక్తనను వ్యక్తంచేస్తున్నారా అన్నట్లు కోధం కనిపించింది.

మంత్రివచ్చిన రెండు నిముషాలకే ఆచార్యమూర్తి తమ ప్రసంగాన్ని మధ్యలో ఆపివేశారు.

లంచగొండి పంచాయతీ అధికారి అరెస్టు

హైదరాబాద్, జనవరి 28

చిత్తూరు జిల్లా పెద్దిగుంట గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.కిష్టమాచారి,ఒకవిరుద్యోగి యువకుని వద్ద రు. 500 లు లంచం తీసుకొంటూ వుండగా ఎసి. బి. అధికారులు అరెస్ట్ చేశారు. తరువాత స్వంతపూచీకత్తుపై విడుదలచేశారు.

మంచినీటి సమస్యకు ప్రాధాన్యత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 28 :

జంటనగరాలలో మురికి వాడల నిర్మూలన మంచినీటి వసతి, త్రిలుకు మరుగుదొడ్ల, వసతి మొదలయిన విషయాలకు తెలుగు దేశం ప్రభుత్వం ప్రాముఖ్యత నిస్తోందని బర్కత్ పూరాలో తెలుగు దేశం కార్యకర్తల సభలో ప్రసంగించిన రోడ్డు రవాణా సంస్థ అధ్యక్షుడు శ్రీ ఆరేటి కోటయ్య అన్నారు.

నగరంలో మంచినీటి సమస్య పరిష్కారానికి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకొంటున్నదని శ్రీ కోటయ్య వివరించాడు.

క్రాంతి పథం పాదయాత్ర పందర్భంగా శ్రీ కోటయ్య రత్ననగర్, సత్యనగర్, జగజీవన్‌రాం నగర్, పాతలిబ్రగంపల్లి, కాచిగూడ, బర్కతపూరాలలో పర్యటించాడు.

కాపన సత్యుడు శ్రీ ఎస్.సత్య నారాయణ ఇతర నాయకులు సర్వశ్రీ నరసింగరెడ్డి, రంగారావు, ప్రకాష్, భర్మారావు రామ చంద్రయ్య, నరసింగరావు,ఈశ్వర్ మహమ్మద్ అయూబ్, పాల్మన్ రాజు, అమర్‌నాథ్ ఆయన వెంట పర్యటనలో వున్నారు.

బలహీనవర్గాల స్త్రీలకు కుట్టుమిషన్లు పంపిణీ

హైదరాబాదు, జనవరి 28

రంగారెడ్డిజిల్లా పెరంచెరువు గ్రామానికి చెందిన బలహీనవర్గాల స్త్రీలకు కుట్టుమిషన్లను సెంట్రల్‌బాంక్ ఆఫ్ ఇండియా గోల్కొండశాఖ వారు రివల్లికిచే పందర్భంగా పంపిణీ చేశారు.

బాంక్ రీజియనల్ మేనేజర్ శ్రీ ఎ. వెంకటరామన్ ఈ దుణాలను అందచేసూ రాజేంద్రనగర్ బి.డి.వో వారు ఏర్పాటు చేసే శిక్షణా కార్యక్రమంలో పిరివిగా పాల్గొని ప్రయోజనం పొందవలసిందిగా వారిని కోరారు. పొదుపు అలవరచుకొని రుణాలను సరియైన సమయానికి చెల్లించి ఈ పథకాలకు తోడ్పడాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

మైనారిటీలకు ప్రత్యేకత హానికరం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
విజయవాడ, జనవరి 28

మైనారిటీలకు ప్రత్యేక హక్కులు, ప్రతిపత్తి ఇస్తూపోవడం దేశానికి అత్యంత ప్రమాదకరమని ఆర్.ఎస్.ఎస్. అధినేత శ్రీ బాలాసాహెబ్‌దేవరస్ హెచ్చరించారు.

కోస్తా జిల్లాల కార్యకర్తల రెండు రోజుల శిబిరంలో పాల్గొనడానికి వచ్చిన శ్రీ దేవరస్ అధివారం సాయంత్రం గాంధీజీ మున్సిపల్ హైస్కూలు ఆవరణలో జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తూ, అన్ని దేశాలలోను అధిక సంఖ్యాకులు అన్ని హక్కులు అనుభవిస్తూంటే, ఇక్కడ అన్ని హక్కులు మైనారిటీలకు వుండే విచిత్రమైన పరిస్థితి భారతదేశంలో కొనసాగుతున్నదని అన్నారు, మైనారిటీలకు కమిషన్ అవసరంలేదని, అవసరమైనప్పుడల్లా మానవ హక్కుల కమీషన్ అని ఆయన అభిప్రాయపడ్డాడు.

షాబానుకేసులో సుప్రీంకోర్టు తీర్పుపై కొందరు ముస్లిమ్‌లు చేస్తున్న హడావిడిని గూర్చి ప్రస్తావిస్తూ, ఏదేశంలోను ముస్లిమ్‌లకు ప్రత్యేకచట్టాలు లేవని, ఇక్కడ గోవాలో కూడా ఆ విధమైన చట్టంలేదని శ్రీ దేవరస్ అన్నారు. అందరికీ ఒకే రకమైన న్యాయ నిబంధనావళి వుండాలన్నవాదననుఆయన గట్టిగా సమర్థించారు.

కాశ్మీర్ భారతదేశంలోవిలీనమవడానికి ఆనాటి రాజు అంగీకరిస్తూ సంతకం చేసారు. కాని పండిట్‌నెహ్రూ షేక్ అబ్దుల్లా సూచనపై ఆ రాష్ట్రానికి ప్రత్యేక ప్రతిపత్తి ఇచ్చారు. కార్యక్రమంలో ఆ పరతుల ప్రభావం నన్న గిల్లిపోతుందని అప్పట్లో హామీ ఇచ్చారు. అలా జరగకపోగా ప్రక్కన ఉన్న పంజాబ్ తనకూ ప్రత్యేక ప్రతిపత్తి కావాలంటోంది. అందువల్లనే మైనారిటీలకు ప్రత్యేక హక్కులు ఇచ్చినంత కాలం ప్రమాదమే. అసలు మైనారిటీలను బుజ్జగిస్తూ పోవడమే జాతీయదాదని ఆయన స్పష్టం చేశారు.

హిందువు లందరూ సంఘటితంగా ఉన్నప్పుడే ప్రమాదాలను ఎదుర్కొనగల్గుతారని, ఇందులో సంకుచితత్వంకాని, సిక్కుల రిజర్వు వ్యతిరేకించడం కాని లేవని వాస్తవానికి జాతీయ అవగాహన అని ఆయన స్పష్టం చేశారు. హిందువులు ఈ జాతికి పెన్నిధి క, వారు బలంగా లేకపోతే దేశం బలపడ్డదరం కాలాదు అని శ్రీ దేవరస్ వివరించారు.

రాజకీయాల్లో ఉన్నవారు ప్రజాస్వామ్యం. సోషలిజం, సెక్యులరిజం లను గూర్చి వల్లిస్తుంటారు: హిందూ సంఘటితం జరిగినప్పుడే అవిసాధ్యం అవుతాయి. అసలు సెక్యులరిజం గూర్చి మాట్లాడే వారికి దాని అర్థం ఎంతవరకు తెలుసు. బహిక, భౌతిక అవసరాలను తీర్చే బాధ్యత ప్రభుత్వానిది, హిందువులకు సెక్యులరిజం గూర్చి బోధించాల్సిన పనిలేదు. మహమ్మదీయులు అధికంగా ఉన్నచోట్ల ఉపన్యాసాలు. గోష్టులు నిర్వహించమనండి అని ఆయన అన్నారు.

పోప్‌పాల్ భారత పర్యటనను గూర్చి ప్రస్తావిస్తూ, వర్ధమాన దేశాలపై పోప్ కన్ను పడుతున్నదని, క్రైస్తవులు అధిక సంఖ్యలో ఉన్న దేశాల్లోనే అన్ని సమస్యలుఉన్నాయని, వాటి సంగతి చూసుకొంటే మంచిదని ఆయన అన్నాడు, దేశ ప్రజలు ఇటువంటివాటి వల్ల అప్రమత్తులై వుండాలని ఆయన హెచ్చరించాడు.

ఏలూరు సి. ఆర్. రెడ్డి కాలేజి కరస్పాండెంటు శ్రీ వి. వి. యస్. ప్రసాద్ అధ్యక్షతవహిస్తూ, యువకుల్లో క్రమశిక్షణ దిగజారుతున్న ఈ రోజుల్లో ఆర్. యస్. యస్. చాలా అవసరమని, గ్రామాలకు సహితం సంఘం వ్యాపించాలని అన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు డా. చిలుకూరి సుబ్రహ్మణ్యశాస్త్రి, అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని లింగయ్యచౌదరి వేదికపై ఉన్నారు. శ్రీ దేవరస్ హిందీ ప్రసంగాన్ని డా.వి. జయసారది అనువదించారు. అంతకుముందు నగరంలోని మూడు ప్రాంతాల నుంచి పద పంచలవ జరిగింది. సుమారు 15 వందల మంది కార్యకర్తలు పాల్గొన్నారు.

12 జిల్లాల నుంచి వచ్చిన 400 మంది సమితి, ఆపై స్థాయి కార్యకర్తల రెండు రోజుల శిబిరం ఆదివారం ఉదయం సత్యనారాయణపురం శిశు విద్యా మందిరంలో ప్రారంభమైంది. శ్రీ దేవరస్ శిబిరాన్ని ప్రారంభించారు.

'ద్రవ్యోల్బణం పరిగణన'

న్యూఢిల్లీ, జనవరి 28 :

వ్యక్తులమీద వేసేపన్నుల రేట్లను లెక్కించడంలో ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోవాలనే ప్రధాన సూత్రాన్ని దీర్ఘకాలిక ఆర్థికవిధానం ఆమోదించిందని ఆర్థికమంత్రి శ్రీ వి.పి. సింగ్ తెలిపారు.

చిన్న మధ్యతరహా పరిశ్రమల భారత జాతీయమండలి ఆధ్వర్యంలో జరిగిన పదస్సులో శ్రీ సింగ్ నేడు ప్రసంగిస్తూ, ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకోవడమే గొప్ప విషయమన్నారు.

వ్యక్తులపై వేసే పన్నులలో రేట్లను తగ్గించాలని పలువురు కోరగా, మంత్రి పై సమాధానం చెప్పారు.

పెట్టుబడి లాభాలపన్నును రద్దుచేయవలసిందిగా పలువురు విజ్ఞప్తి చేయగా, వడ్డీపై పన్ను వున్నందున పెట్టుబడి లాభాలపై పన్ను తీసివేయడం సాధ్యం కాదన్నారు.

ఈ విషయంలో అనేక అవకాశాలు గురించి పరిశీలిస్తున్నామనీ, అయితే పెట్టుబడి లాభాలపై పన్ను రద్దు చేస్తామని హామీ యివ్వజాలమని మంత్రి పేర్కొన్నారు.

దీర్ఘకాలిక ఆర్థిక విధానానికి ప్రభుత్వం కట్టుబడి వుందని ఆయన చెప్పారు.

కార్యాలయం మార్పు

హైదరాబాదు, జనవరి 28

ఆం.ప్ర అటవీ అభివృద్ధి సంస్థ రిజిస్టర్డ కార్యాలయాన్ని నాంపల్లి శ్రీనగర్ కాలనీ రోడ్డునుండి మాసాబ్‌ట్యాంక్ వద్దగల ఖనిజ భవనం 6వ అంతస్తుకు 2వతేదీన మార్చారు.

వీడియో లైబ్రరీలపై దాడులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 28 :

జంటనగరాలలోని పలు వీడియో లైబ్రరీలపై దాడులు జరిపి కొన్ని తెలుగు సినిమాల కేవట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కాపీరైటు హక్కు చట్టాన్ని ఉల్లంఘించి కొందరు తమచిత్రాల వీడియో కేవట్లని ప్రదర్శించడం_అమ్మడం లాటివి చేస్తున్నట్లు ఆయా నిర్మాతలు చేసిన ఫిర్యాదును పురస్కరించుకుని పోలీసులు జరిపిన దాడులో 48 వీడియో కేవట్లు దొరికాయి.

వాటిల్లో షిర్డీ సాయిబాబా మహాత్మ్యం ప్రవంతి, శ్రావణసంధ్య, టార్జాన్‌ద్రైవర్ దాబుప్రతిపుటన ముగ్గురుమిత్రులు చిత్రాల కేవట్లు వున్నాయని పోలీసులు తెలిపారు.

వై. శ్రీరాములుకు భార్యా వియోగం

హైదరాబాద్, జనవరి 28 :

ఎ.పి.ఎ. లక్ష్మి సిటి లోడ్డు టెక్నికల్ విభాగం మాజీ సభ్యుడు శ్రీ యార్లగడ్డ శ్రీరాములు సతీమణి శ్రీమతి మహాలక్ష్మమ్మ (60), శనివారం ఉదయం మరణించారు.

ఆమె ప్రముఖ స్వాతంత్ర్య యోధుడు శ్రీ కాట్రగడ్డ మధుసూదనరావు కుమార్తె.

పోస్టు ద్వారా ఎంప్లాయిమెంట్ రిజిస్ట్రేషన్‌సౌకర్యం

బళ్ళారి, జనవరి 28 :

బళ్ళారి జిల్లాలో నివసిస్తున్నట్లుగా ధృవపత్రంతో పాటు ఇతర సర్టిఫికేట్లను జత పరచి పోస్టు ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయాన్ని బళ్ళారి ఎంప్లాయిమెంటు రిజిస్ట్రేషన్ కార్యాలయం వారు కల్పించారు.

ఇది యిష్టం లేనివారు నేరుగా కార్యాలయంలో నమోదు చేసుకోవచ్చును.

అక్రమ ఉపకార వేతనాలు

వికలాంగుల, వృద్ధుల, విధవల ఉపకార వేతనాలను అక్రమంగా పొందుతున్నారనేఅనుమానంతో అధికారులు నిస్పక్షపాతంగా పునః పరిశీలన ప్రారంభించారు. అనర్హులపై తగిన చర్య తీసుకొంటామని ప్రకటించారు.

బోరింగ్ నీటికి వినతి

స్థానిక ఉమాశంకరనగరులో పేరుకు బోరింగు వున్నా ఒక్కసీటి బొట్టయినా రావడంలేదని. అధికారులు దీనిని బాగు చేయించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.

హాస్టల్‌లో అవకతవకలు

కుడితిని ప్రభుత్వ బాలుర వసతి గృహంలో, వార్డెన్ వ్యభిచార కార్యకలాపాలు. ఆహార ధాన్యాల చౌర్యం లంచాల వసూళ్ళకు పాల్పడుతున్నారని, అధికారులు తగిన చర్య తీసుకోవాలని విద్యార్థులు ఫిర్యాదు చేశారు.

గోశాలలు ప్రారంభం

రాష్ట్ర ప్రభుత్వం 6 లక్షలవ్యయంతో బళ్ళారి జిల్లా హుడ్గిగ తాలూకా గుడికోటలో 8 గోశాలలను ప్రారంభించింది. 3000 పశువులకు వసతి కల్పించి. సంరక్షిస్తాడు.

వివేకానంద జయంతి

బళ్ళారి ప్రభుత్వ కళాశాల ఆవరణలో అఖిల భారత విద్యార్థిపరిషద్ వారు వివేకానంద జయంతి సందర్భంగా రాష్ట్ర యువజనదినోత్సవం జరిపారు

పలువురు వక్తలు వివేకానందుని సందేశాలను వివరించారు.

సంచార క్యాంటిన్‌లు

రాష్ట్రంలోని జీజీ సెనికులు సంచార క్యాంటిన్‌లను నడుపుకోవడానికి పథకం రూపొందించ బడింది. కావలసినవారు ఫిబ్రవరి 17 లోగా రెండు పాసుపోర్టు సైజు ఫొటోలు జతపరిచిన దరఖాస్తులను సెనిక సంక్షేమ, పునరావాసశాఖ. ధార వాడ వారికి పంపించి, తగినసౌకర్యాలను పొందవచ్చును.

కార్మికుల పునరావాసం

వ్యవసాయశాఖ, భూపంరక్షణవిభాగం వారు. కూడ్గిగి తాలూకాలో 2.85 లక్షల రూపాయల వ్యయంతో ప్రయోపయోగ కార్యక్రమాలను చేపట్టి. 1500 మంది వ్యవసాయ కార్మికులకు పునరావాసం కలుగచేసింది.

శాస్త్రీయ గ్రామీణ ఉద్యోగ పథకం కడపు నివారణ పథకాల క్రింద మంజూరయిన 9 లక్షల రూపాయలతో కాలువ నిర్మాణ కార్యక్రమాలను చేపట్టి ప్రతి రోజూ 500 మందికి పని కల్పించారు.

ఉపకార వేతనాలు

హోస్పేట తాలూకాలో డిసెంబరులో 15 మంది వృద్ధులు. 19 మంది వితంతువులు. 7 మంది వికలాంగులకు తలా 50 చొప్పున ఉపకార వేతనాలను మంజూరు చేశారు.

లారీ ఢీ: యువకుని మృతి

ఈ నెల 17న కాల్ బజారు చిన్న గేటుబవద్ద రాత్రి సమయంలో మోటారు సైకిల్‌ను లారీ ఢీ కొట్టగా ఒక యువకుడు మృతి చెందాడు. వెనుక కూర్చుని వున్న మరొక యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు.

చీరకాలి వృద్ధురాలి మృతి

హోస్పేటలో తన నివాసంలో స్టవ్ వెలిగించగా: చీరకు నిప్పంటుకుని దుర్గమ్మ అనే వృద్ధురాలు మరణించింది.

స్పీడు బ్రేకర్ల అవశ్యకత

జన సంచారం, వాహనాలరద్దీ విపరీతంగా పెరుగుతున్న బళ్ళారి పట్టణంలో ప్రమాదాలు ఎక్కువయ్యాయి. నగరంలో స్పీడు బ్రేకర్ల అవశ్యకత ఎక్కువయ్యిందని. ప్రమాదాలను అరికట్టడానికి స్పీడు బ్రేకర్లను ఏర్పాటు చేయాలనిసంఘ సేవకులు శ్రీ వి.యస్.మూర్తి ఒక ప్రకటనలో కోరాడు.

ప్రమాద కారకుడయిన లారీడ్రయివరుకుజరిమానా

చిసన హళ్ళివద్ద లారీ ప్రమాదంలో యువకుని మృతికి కారకుడయిన డ్రయివరు రహిమానుకు 2 వేల రూపాయల జరిమానా 14 రోజుల జైలు శిక్ష విధించారు.

మానభంగ యత్నం

22వ తేదీనక్కిదేవీ నగరులో ఒకయువతిపై అత్యాచారానికి ప్రయత్నించినచెంకటేష్ అనే యువకుని అరెస్టుచేసి. కేసు నమోదు చేశారు.

బస్సు ప్రమాదం

23 వ తేదీన సెకిల్‌పై ఆఫీసుకు వెళుతున్న నరసింహులును ఆర్.టి.సి. బస్సు ఢీ కొనగా. తీవ్రంగా గాయపడ్డాడు, బస్సు డ్రయివరును అరెస్టు చేశారు.

చౌక దుకాణ డీలర్ల అక్రమాలపై కన్నేసివుంచాలని ఉద్బోధ

నందికొట్కూరు, జనవరి 28 :

అక్రమాలను పాల్పడుటన్న చౌక దుకాణాల డీలర్లను ఒక కంట కనిపెడుతూ వుండాలని పగిడ్యాల మండల తెలుగు యువత అధ్యక్షుడు శ్రీ రాయపు సుధాకరరెడ్డి, యువత కార్యకర్తలను కోరాడు. డీలర్లు ప్రభుత్వం నిర్ణయించిన ధరకన్నా నిత్యావసర సరుకులను ఎక్కువ ధరకు అమ్ముతున్నారని ఆయన ఆరోపించారు. తూకాలు కూడా సరైనవి వాడటం లేదన్నారు. సంబంధిత అధికారులు వర్గాలను మోసం చేస్తున్న డీలర్లమీద చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు,

వ్యవసాయకూలీలు, వృద్ధులు, వితంతువుల కోసం ప్రభుత్వం కల్పించిన పింఛను సౌకర్యాన్ని అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని శ్రీ సుధాకరరెడ్డి విమర్శించాడు. అదునెలల క్రితం పింఛను కోసం దరఖాస్తు పెట్టుకున్నవారికి ఇంతవరకు మంజూరీ పత్రాలు రాలేదన్నాడు.

టీచర్ల కొరత

పగిడ్యాల మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులకొరత వుంది. లెక్కల టీచరు లేనందు వల్ల ఈ ఏడాది కూడా పదో తరగతిలో ఉత్తీర్ణత శాతం తక్కువగా వుంటుందని విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

మూడు సంవత్సరాల క్రితం హైస్కూలు ఏర్పాటయింది. లెక్కలు, హిందీ టీచర్లు, పిజికల్ ఇన్స్ట్రక్టరును యిప్పటి వరకు నియమించలేదు. జిల్లా అధికారులు వెంటనే ఆయా నష్టపోయిన టీచర్లను నియమించి నిర్యాస్తులు నష్టపోకుండా చూడాలని తెలుగు యువత అధ్యక్షుడు శ్రీ సుధాకర రెడ్డి విజ్ఞప్తి చేశారు.

రైల్వే ఉద్యోగి నిర్లక్ష్యం: ప్రయాణికునికి శిక్ష

విజయవాడ, జనవరి 28:

ఒక ప్రయాణీకుడు ఈ నెల 24న మధ్యాహ్నం 2-20 కి స్టేషన్‌లోని ఎంక్వయిరీలో నరసాపూర్ బండివెళ్లే సమయం అడిగాడట. ఎంక్వయిరీవారు ఎ. ఎస్. ఎం.ను అడిగి, ఉందని చెప్పారట. వెంటనే అతడు భీమవరం టిక్కెట్ (నెం. 29597)కొని లోనికి వెళ్లాడట. ప్లాట్‌ఫారం మైకివెళ్ళగానే, 2-10కే ఆ రైలు వెళ్ళిపోయినట్లు తెలిసిందట. నిరాశతో తిరిగివచ్చి టిక్కెట్ వాపసు చేయబోగా, ఈ 1నుంచి వాపసువద్దతి ఉపసంహరించుకున్నట్లు తెలియచేశారుట. తిరిగి వెళ్లడానికి సొమ్ములేని ఆ ప్రయాణీకుడు రైల్వే ఉద్యోగి నిర్లక్ష్యానికి శిక్ష అనుభవించవలసి వచ్చింది.

ఆదా చేయండి రు..11 లు!

భారతి

పోస్టుద్వారా భారతి తెప్పించుకోండి!

ఆఫ్‌సెట్ ముద్రణలో భారతి!

భారతి సంవత్సర చందా (పోస్టు ద్వారా) రు. 51/-లు ఒకసారి చెల్లించే వారికి రు. 11/-లు తగ్గుతుంది.

అంటే మీరు కేవలం రు. 40/-లు చెల్లిస్తే ప్రతినెలా భారతి పోస్టు ద్వారా మీ ఇంటికి అందుతుంది.

చందా పైకమును (ఆంధ్రపత్రిక, గాంధీనగరం, విజయవాడ-3 కు మనియార్డరు లేదా డిమాండు డ్రాఫ్టు ద్వారా పంపుతూ ఈ దిగువ కూపను జతపర్చుకోగలరు.

నేను భారతి మాసపత్రికకు చందాదారునిగా చేరదలుచుకున్నాను. చందా పైకము రు. 40/-లు మ.ఆ.ద్వారా పంపుతున్నాను.

తేదీ _____

సంతకం _____

చిరునామా _____

మీరు మీ ఆస్తిపన్ను చెల్లించారా?

ఈ పన్ను ఆరునెలలకొకసారి ముందుగా ఏప్రిల్ & అక్టోబరులలో నిర్దేశించబడిన జాతీయ బ్యాంకుల బ్రాంచీలలో గాని లేదా మీ ఇంటికి బిల్లు కలెక్టరు వచ్చి అడిగినపుడుగాని చెల్లించవలసివుంది.

పన్నులను ఆయా సర్కిల్ ఆఫీసులలోను మరియు నికిందరాబాద్ డివిజన్ ఆఫీసు, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫీసు హైదరాబాదునందునుకూడా అన్ని పనిరోజులలో (ఆనగా) ఉ. 10 గం. నుండి సా. 5-30గం. మధ్య కొట్యం జరుగకుండా చూసేందుకై సరాసరి చెల్లించవచ్చును. 1985-86 సం.రానికి మొదటి అర్థ సంవత్సరానికి మరియు రెండవ అర్థ సంవత్సరానికి కూడా బిల్లులు పోస్టు ద్వారా ఇదివరకే పంపబడినాయి.

అస్తిపన్నుగా మీరు చెల్లించే ప్రతి రూపాయి మెరుగైన సౌకర్యాలతో నగరాన్ని తీర్చిదిద్దడానికి తోడ్పడుతుందనే విషయం గుర్తించుకోండి

పన్ను చెల్లింపు ఆలస్యంచేసిన లేదా ఆస్తులు చెల్లించకపోయిన "ఆస్తి జప్తుకు వారంటు ఇప్పించడానికి" మరియు

దీర్ఘకాలంగా వుండిపోయిన బకాయిలు రాబట్టుకోవడానికి సివిల్ దావాలు దాఖలు చేయడానికి దారితీస్తుంది

పన్నులు సకాలంలో చెల్లిస్తూ మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్‌తో సహకరించండి

మరియు

సంతోషకరమైన & ఆరోగ్యకరమైన జీవనాభివృద్ధికి తోడ్పడండి

(సం) సి. అర్జునరావు,
స్పెషల్ ఆఫీసర్